అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
అనతి కాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పాఠకుల హృదయాలలో చెరగని ముద్రవేసుకుంటున్న మీ మా 'అక్షర విజేత' సమగ్ర తెలుగు దిన పత్రిక యందు రెండు తెలుగు రాష్ట్రాలో జిల్లాల వారీగా ఎడిషన్లను ప్రారంభిస్తున్న దిన పత్రిక అక్షర విజేత కి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలో ఈ క్రింది జిల్లాల నుంచి జిల్లా బ్యూరో ఇంచార్జీలు, స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గ వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేఖర్లు కావలెను.
హైదరాబాద్, అదిలాబాద్, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కామరెడ్డి, కరీంనగర్, కొమురంభీం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నాగర్ కర్నూల్, నారాయణ పేట్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, యాదాద్రి భువనగిరి, వనపర్తి, పెద్దపల్లి, వరంగల్ రూరల్ చిత్తూరు, కర్నూల్, విజయవాడ, గుంటూరు, శ్రీకాకుళం, నెల్లూరు, కడప, విజయనగరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, ప్రకాశం, అనంతపురం, విశాఖపట్నం
కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన తెలుగు భాషపై ప్రావీణ్యం జిల్లాలో టీంను నడిపిన అనుభవం కలిగిన అభ్యర్థులు ఈ క్రింది నెంబర్‌లకు సంప్రదించగలరు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి: 04 సంచిక: 212 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 11 బుధవారం సెప్టెంబరు 2024 పేజీలు: 19 వెల: రూ. 6/-



# వణికిస్తున్న జ్వరం?

> ఉమ్మడి అదిలాబాద్‌ను వైరల్ ఫీవర్ వణికిస్తోంది. జ్వరం వచ్చిన వారిలో కీళ్లు, ఒళ్ళు నొప్పుల లాంటి చికెన్ గున్యాలక్షణాలు, ప్లేట్లెట్స్ తగ్గిపోవడం, దురద, దద్దుర్లు, వాపులు లాంటివి డెంగ్యూ లక్షణాలు ఒకేసారి కనిపిస్తున్నాయి.బీపీ డౌన్ కావడం, కళ్ళు తిప్పడం వంటి లక్షణాలు కూడా ఉంటున్నాయి. ఈ జ్వరం సోకినవారు కీళ్లు, ఒళ్ళు నొప్పులతో ఆసుపత్రులకు వస్తున్నారు. వీరిలో చాలామంది సొంతంగా నడవలే కపోవడంతో కుటుంబ సభ్యులు ఎత్తుకొని తీసుకొస్తున్నారు.రోగులను పరిశీలిస్తే డెంగ్యూ, చికెన్ గున్యా లక్షణాలు కనిపిస్తుండగా.. రక్త పరీక్షల్లో మాత్రం వైరల్ ఫీవర్ లక్షణాలు మాత్రమే వెల్లడవుతున్నాయి.

### చికెన్ గున్యాతో పాటు డెంగ్యూ లక్షణాలు
### రక్త పరీక్షల్లో మాత్రం వైరల్ ఫీవర్ లక్షణాలు
### వారం రోజులైన కోలుకోలేని పరిస్థితి
### అంతు పట్టక తలలు పట్టుకుంటున్న సీనియర్ డాక్టర్లు
### ఇదే అదునుగా ప్రైవేటు ఆసుపత్రుల్లో దోపిడీ
### నిబంధనలకు విరుద్ధంగా డెంగ్యూ పరీక్షలు

**అదిలాబాద్, సెప్టెంబర్ 10,** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అంతటా వైరల్ ఫీవర్స్ జనాన్ని వణికిస్తున్నాయి. అసలు ఇవి ఏ తరహా జ్వరాలో అంతుబట్టక సీనియర్ డాక్టర్లు కూడా ఆందోళన చెందుతున్నారు.జ్వరం వచ్చిన వారికి చికెన్ గున్యా, డెంగ్యూ లక్షణాలు కూడా ఉంటున్నాయి.పరీక్షల్లో నెగెటివ్ వస్తుండ దంతో అయోమయానికి గురవతున్నారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అంతటా వైరల్ ఫీవర్స్ జనాన్ని వణికిస్తున్నాయి. అసలు ఇవి ఏ తరహా జ్వరాలో అంతుబట్టక సీనియర్ డాక్టర్లు కూడా

మిగతా 2లో

## నిప్పు కనిక చాకలి ఐలమ్మ

వర్ధంతి సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి ఘన నివాళి



2

తొలి తరం భూ పోరాట ఉద్యమ నాయకురాలు చాకలి ఐలమ్మ కు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నివాళులు అర్పించారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు.

## ఆర్టీసీపై రుణభారాన్ని తగ్గించాలి

### నూతన బస్సుల కొనుగోలుకు ఏర్పాటు చేయాలి
### టీజీఎస్ఆర్టీసీ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

2



టీజీఎస్ఆర్టీసీపై క్రమంగా రుణభారా న్ని తగ్గించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించా రు. నూతన బస్సుల కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సచివాలయంలో మంగళవారం ఆర్టీసీ అధికారులతో సీఎం స మీక్ష సమావేశం నిర్వహించారు.

## హైడ్రా'కు ప్రత్యేక పోలీస్ సిబ్బంది

### 15 మంది సీఐ స్థాయి, 8 మంది ఎస్ఐ స్థాయి అధికారులు కేటాయింపు
### డీజీపీ కార్యాలయం కీలక ఉత్తర్వులు

2




అక్రమ కట్టడాలు నిరోధించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన హైడ్రాకు ప్రత్యేకంగా పోలీసు సిబ్బందిని కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. హైడ్రాకు 15 మంది సీఐ స్థాయి, 8 మంది ఎస్ఐ స్థాయి పోలీసు అధికారులను కేటాయించింది. చెరువుల పరిరక్షణే లక్ష్యంగా ఏర్పాటైన హైడ్రాకు ప్రత్యేకంగా పోలీసు సిబ్బందిని కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## మహిళాశక్తికి ప్రతీక ఐలమ్మ

### మాజీ సీఎం కేసీఆర్



తెలంగాణ మహిళా శక్తికి, బహుజనుల ధీరత్వానికి ప్రతీక చిట్యాల ఐలమ్మ అని మాజీ సీఎం కేసీఆర్ అభివర్ణించారు.

## ఎన్నికలు కాకముందే ...
# సర్పంచ్ ఏకగ్రీవం..

### సొంత పైసలతో బొడ్రాయి పండగ.. ఇంటింటికి రూ. 1000.



**అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్** తెలంగాణలో ఇంకా పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ రాకముందే వరంగల్? జిల్లా చెరువుకొమ్ము తండా సర్పంచ్ ఏకగ్రీవమయ్యాడు. సొంత పైసలతో ఊరిలో బొడ్రాయి పండగ, పోచమ్మతల్లి, ఆంజనేయుడికి మూడు గుళ్లు కట్టిస్తానని, విగ్రహాలు పెట్టిస్తానని, బొడ్రాయి ఖర్చు కోసం ఇంటింటికి రూ. 1000 చొప్పున పంచుతానని దరావత్? బాలాజీ అనే వ్యక్తి ముందుకొచ్చాడు. అందుకుగానూ సర్పంచ్? ఎన్నికల్లో ఎవరూ పోటీచేయకుండా, తనను ఏకగ్రీవం చేయాలని కండిషన్?పెట్టాడు. అయితే మాట తప్పితే ఎలా అని గ్రామస్థులు బాలాజీని ప్రశ్నించడంతో ఎన్నికలు రాకముందే ఈ పనులన్నీ పూర్తిచేస్తానని మాట ఇచ్చాడు బాలాజీ. దీంతో సోమవారం ఊరోళ్లంతా గ్రామంలో మీటింగ్? పెట్టుకుని అగ్రిమెంట్?పేపర్? రాసుకున్నారు. ఒప్పందం ప్రకారం.. గడువులోగా పనులు పూర్తయితే బాలాజీ ఇంటి నుంచి మాత్రమే నామినేషన్ వేయాలి. దీనిని ఒకవేళ ఎవరైనా అతిక్రమించి నామినేషన్

మిగతా 2లో

## మూడు నెలల్లో బీసీ కులగణన చేపట్టండి

### ప్రభుత్వానికి హైకోర్టు కీలక ఆదేశం




బిసి కులగణన 3 నెలల్లో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. కులగణన పూర్తి చేసి నివేదిక సమర్పించాలని సూచించింది. బిసి కులగణన చేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌ను ఎర్ర సత్యనారాయణ అనే వ్యక్తి 2019లో ఫైల్ చేశారు.

2

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## ఎన్నికలు కాకముందే...సర్పంచ్? ఏకగ్రీవం..

వేస్తే.. బాలాజీకి రూ.50 లక్షలు జరిమానా చెల్లించాలని అగ్రిమెంట్ లో రాసుకున్నారు. అగ్రిమెంట్ పై ఇరుపక్షాలవారు సంతకాలు చేయగానే సర్పంచ్?అభ్యర్థితోపాటు గ్రామస్తులంతా రంగులు చల్లుకుని, వేడుకలు చేసుకున్నారు. కాగా చెరువుకొమ్ము తండాలో దాదాపు 883 మంది జనాభా ఉన్నారని ప్రకటనలో తెలిపారు.

## ఆర్టీసీపై రుణభారాన్ని తగ్గించాలి

హైదరాబాద్, సెప్టెంబర్ 10 టీజీఎస్ఆర్టీసీపై క్రమంగా రుణభారా న్ని తగ్గించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించా రు. నూతన బస్సుల కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సచివాలయంలో మంగళవారం ఆర్టీసీ అధికారులతో సీఎం స మీక్ష సమావేశం నిర్వహించారు. మహాలక్ష్మి పథకం ద్వారా 83.42 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారని, మహిళా ప్రయాణికులకు రూ.2,840.71 కోట్లు ఆదా అయ్యాయని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. అనంతరం వివిధ బ్యాంకులు, ఉద్యోగుల భవిష్య నిధి ఖాతా నుంచి వాడుకున్న నిధులు, విశ్రాంత ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు కలిపి రూ.6,322 కోట్ల రుణాలు ఉన్నట్టు అధికారులు సీఎంకు వివరించారు. సమీక్షలో సీఎస్ శాంతికుమారి, సీఎం కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి, షానవాజ్ ఖాసీం, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ పాల్గొన్నారు.

## మూడు నెలల్లో బీసీ కులగణన చేపట్టండి

హైదరాబాద్: బిసి కులగణన 3 నెలల్లో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. కులగణన పూర్తి చేసి నివేదిక సమర్పించాలని సూచించింది. బిసి కులగణన చేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌ను ఎర్ర సత్యనారాయణ అనే వ్యక్తి 2019లో ఫైల్ చేశారు.కాగా ఈ పిటిషన్‌పై సిజె ధర్మాసనం మంగళవారం మరోసారి విచారించింది. బిసి కులగణనపై సుప్రీంకోర్టు ఉత్తర్వులున్నా యని పిటిషనర్ హైకోర్టు దృష్టికి తీసుకు రాగా అమలు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అడ్వకేట్ జనరల్ తెలిపారు. దీనిపై స్పందించిన ధర్మాసనం మూడు నెలల్లో కులగణన చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ పిటిషన్‌పై విచారణ ముగించింది. బిసి కులగణన ప్రక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాల పట్ల తెలంగాణ బిసి కమిషన్ ఛైర్మన్ నిరంజన్ హర్షం వ్యక్తం చేశారు. కుల గణనను బిసి కమిషన్ సమర్థంగా నిర్వహిస్తుందని వెల్లడించారు. కమిషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం నాంపల్లిలోని యూసఫియన్ బాబా దర్గాలో నిరంజన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బిసి కమిషన్‌కు మంచి పేరు వచ్చేలా పని చేసేందుకు యూసఫియన్ బాబా స్థైర్యం ఇవ్వాలని ప్రార్థించినట్లు వెల్లడించారు.

## గోదావరికి రెండో ప్రమాద హెచ్చరిక జారీ

భద్రాచలం: ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద కారణంగా భద్రాచలం వద్ద నీటి మట్టం బాగా పెరిగింది. మంగళవారం మధ్యాహ్నం 47 అడుగులు దాటి ప్రవహిస్తోంది. ఇది సోమవారం 26 అడుగుల మేరకే ఉండింది. నీటి మట్టం పెరుగుతుండడంతో అధికారులు రెండో హెచ్చరిక జారీ చేశారు.గోదావరి నీటి మట్టం మరింత పెరిగే అవకాశం ఉందని కేంద్ర జల వనరుల శాఖ అధికారులు తెలిపారు. ఇక శబరి, సీలేరు ఉద్ధృతంగా ప్రవహిస్తుండడంతో చింతూరు మండలంలోని అనేక గ్రామాలకు రాకపోకలు స్తంభించిపోయాయి. భద్రాచలం వద్ద నీటీ వేగం పెరుగుతోంది.

## హైడ్రా'కు ప్రత్యేక పోలీస్ సిబ్బంది -

హైదరాబాద్:అక్రమ కట్టడాలు నిరోధించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన హైడ్రాకు ప్రత్యేకంగా పోలీసు సిబ్బందిని కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. హైడ్రాకు 15 మంది సీఐ స్థాయి, 8 మంది ఎస్ఐ స్థాయి పోలీసు అధికారులను కేటాయించింది. చెరువుల పరిరక్షణే లక్ష్యంగా ఏర్పాటైన హైడ్రాకు ప్రత్యేకంగా పోలీసు సిబ్బందిని కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 15 సీఐ స్థాయి, 8 మంది ఎస్ఐ స్థాయి పోలీసు అధికారులను కేటాయించింది. ఈ మేరకు డిప్యుటేషన్‌పై ఆదేశాలు ఇస్తూ డీజీపీ కార్యాలయం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం చెరువులను కబ్జా చేసిన ప్రాంతాలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్వయంగా పరిశీలిస్తూ కూల్చివేయిస్తున్నారు. ఈ సిబ్బంది కేటాయింపుతో ఆక్రమణల తొలగింపు చర్యలు వేగవంతం కానున్నాయి. హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేతలో హైడ్రా తన వ్యూహాన్ని మార్చుకుంది. చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లపై రీసర్వే చేసి కొత్తగా మార్క్ చేశాకే కూల్చివేతలకు దిగబోతుంది.

## వణికిస్తున్న జ్వరం ?

ఆందోళన చెందుతున్నారు. జ్వరం వచ్చిన వారికి చికెన్ గున్యా తో పాటు డెంగ్యూ లక్షణాలు కూడా ఉంటున్నాయి.అయితే బ్లడ్ టెస్టుల్లో నెగెటివ్ వస్తుండ డంతో జ్వరాలొచ్చినవారు అయోమయానికి గురవు తున్నారు.ఆసుపత్రుల్లో వైరల్ ఫివర్ కు వాడే మందులే ఇస్తున్నారు. ఈ మందులకు జ్వరాలు తగ్గకపోవడం, తగ్గినా కీళ్ల నొప్పుల వంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండడంతో రోగులు అవస్థలు పడుతున్నారు. జ్వరం వచ్చిన వారిలో కీళ్లు, ఒళ్ళు నొప్పుల లాంటి చికెన్ గున్యాలక్షణాలు, ప్లేట్లెట్స్ తగ్గిపోవడం, దురద, దద్దుర్లు, వాపులు లాంటివి డెంగ్యూ లక్షణాలు ఒకేసారి కనిపిస్తున్నాయి.బీపీ డౌన్ కావడం, కళ్ళు తిప్పడం వంటి లక్షణాలు కూడా ఉంటున్నాయి. ఈ జ్వరం సోకినవారు కీళ్లు, ఒళ్ళు నొప్పులతో ఆసుపత్రులకు వస్తున్నారు. వీరిలో చాలామంది సొంతంగా నడవలే కపోవడంతో కుటుంబ సభ్యులు ఎత్తుకొని తీసుకొస్తు న్నారు.రోగులను పరిశీలిస్తే డెంగ్యూ, చికెన్ గున్యా లక్షణాలు కనిపిస్తుండగా.. రక్త పరీక్షల్లో మాత్రం వైరల్ ఫీవర్ లక్షణాలు మాత్రమే వెల్లడవుతున్నాయి. ఉమ్మడి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వేల మందికి రక్త పరీక్షలు చేస్తే కేవలం వందల మందికి మాత్రమే డెంగ్యూ నిర్ధారణ అయ్యింది.వైరల్ ఫీవర్స్‌తో ప్రభుత్వ, ప్రైవేటు, ఆసుపత్రు ల్లో ట్రీట్మెంట్ తీసుకుంటున్న వారు వారం రోజులైనా పూర్తిగా కోలుకోవడం లేదు. కోలుకు న్న తర్వాత కూడా 20 రోజుల నుంచి నెల వరకు కీళ్లు, ఒళ్ళు నొప్పులు, నీరసం, బీపీ, కళ్ళు తిప్పడం వంటి సమస్యలతో బాధపడుతున్నారు.నొప్పులు తగ్గడానికి డాక్టర్లు పెయిన్ కిల్లర్స్‌తో పాటు తక్కువ లక్షణాలున్న వారికి అందుబాటులో ఉన్న వైద్యం చేస్తున్నారు. నెగెటివ్ రిపోర్టులతో తీవ్రమైన జ్వరాలతో బాధపడుతున్న వారిలో చికెన్ గున్యా, డెంగ్యూ లక్ష ణాలు భౌతికంగా కనిపిస్తున్నా.. ఎలీసా టెస్ట్ లో నెగెటివ్వస్తోంది.ప్రస్తుతం తీవ్రమైన జ్వరాలకు కారణం చికెన్ గున్యా వైరస్ లాంటి మరో వైరస్ కారణం కావచ్చు. తీవ్ర జ్వరంతో బాధపడే వారికి తక్కువ మోతాదులో స్టెరాయిడ్స్ ఇవ్వాల్సివస్తోంది. జ్వరాలు తగ్గినా నొప్పులు మరో 20 రోజుల వరకు ఉంటున్నాయి. ఈ జ్వరాలొచ్చిన వారు యాంటీబయోటిక్స్ ఎక్కువగా వాడకుండా పారాసిటమాల్ వాడాలి. ఫ్రూట్ జ్యూస్, ఓ ఆర్ ఎస్ తో పాటు లిక్విడఫుడ్ తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.తీవ్ర జ్వరంతో ఉన్నవారికి తగిన మోతాదులో స్టెరాయిడ్స్ ఇవ్వాల్సివస్తోందని అంటు న్నారు. ఉమ్మడి జిల్లా లోని ఆయా మండలంలో, ముఖ్యం గా ఏజెన్సీ ఉట్నూర్ లో వారం రోజులుగా జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఒక్కో ఇంట్లో ఇద్దరు ముగ్గురు జ్వరం, కీళ్లు, ఒళ్ళు నొప్పులతో బాధపడు తున్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఇటీవల మెడికల్ క్యాంపులు పెట్టారు. మూడు రోజులుగా డాక్టర్లు చికిత్స చేస్తుంటే ఇప్పుడిప్పుడే కొంతమంది కోలుకుంటున్నారు.ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా జ్వరాల బాధితులు పెరిగిపోతున్నారు. ప్రభుత్వ హాస్పిటళ్లలో డెంగ్యూ, విష జ్వరాల కేసుల వివరాలు నమోదు చేస్తుండగా, ప్రైవేట్ హాస్పిటళ్లలో మాత్రం వీటి లెక్కలు చూపడం లేదు. జిల్లాలో రిమ్స్ మినహా డెంగ్యూ నిర్ధారణ పరీక్ష కేంద్రాలు ఎక్కడా లేవు. ప్రభుత్వ హాస్పిటల్స్కు వచ్చే రోగుల శాంపుల్స్ను రిమ్స్ లో నిర్ధారణ చేసి రిపోర్టు లు ఇస్తున్నారు.ఇవి అధికారికంగా వైద్యారోగ్యశాఖ రికార్డుల్లో నమోదవుతున్నాయి. కానీ ప్రైవేట్లో నమోదవుతున్న డెంగ్యూ కేసుల వివరాలు మాత్రం చెప్పడం లేదు. ఇప్పటివరకు జిల్లాలో నమోదైన మొత్తం డెంగ్యూ కేసులు ప్రభుత్వ దవాఖానాల్లోనివే. ప్రైవేట్ లో నిర్ధారణ అవుతున్న కేసులను మాత్రం బయటపెట్టకపోవడంతో వైద్యారోగ్య శాఖ ఆందోళన వ్యక్తం చేస్తోంది.ఆదిలాబాద్ జిల్లా, నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో వందకు పైగా ప్రైవేట్ హాస్పిటల్స్ ఉన్నాయి. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో చాలా మంది జ్వరాలతో హాస్పిటల్స్‌కు పరుగులు తీస్తున్నారు. ఇదే అదునుగా భావించి టెస్టుల పేరుతో భారీగా దండుకుంటున్నారు. జ్వరం ఉంటే చాలు రెండు, మూడు రోజులు అడ్మిట్ చేసుకొని మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ టెస్టులు చేసేస్తు న్నారు. ప్లేట్లెట్స్ పడిపోయాయని, డెంగ్యూ ఉందంటూ భయపెట్టేస్తున్నారు. అడ్మిట్ చేసుకొని డిశ్చార్జ్ అయ్యే వరకు భారీగా బిల్లులు వేస్తున్నరని రోగులు ఆరోపిస్తున్నారు.ఎలిసా టెస్టు ద్వారా డెంగ్యూను నిర్ధారించాలి. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ హాస్పిటల్స్ డెంగ్యూ పరీక్షలు చేస్తే చర్యలు తీసుకుంటాం. త్వరలో అన్ని హాస్పిటల్స్ తనిఖీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. అనవసరంగా రోగులకు వైద్య పరీక్షలు చేస్తూ అధిక బిల్లులు వేయడం మానుకోవాలి. డెంగ్యూ కేసుల వివరాలు ప్రైవేట్ హాస్పిటల్స్ ఎప్పటికప్పుడుపంపించాలని డిఎంహెచ్ఓ సూచిస్తున్నారు.

# మహిళాశక్తికి ప్రతీక ఐలమ్మ: కేసీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 10 తెలంగాణ మహిళా శక్తికి, బహుజనుల ధీరత్వానికి ప్రతీక చిట్యాల ఐలమ్మ అని మాజీ సీఎం కేసీఆర్ అభివర్ణించారు. మంగళవారం ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కేసీఆర్ ఒక ప్రకటనలో ఆమెను స్మరించుకున్నారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తితోనే ఉద్యమిం చి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని పేర్కొన్నారు. ప్రజావ్యతిరేక పాలనపై ధిక్కారాన్ని ప్రకటించిన ఐలమ్మ జీవితం ఆదర్శనీయమన్నారు. ఆమె జయంతి, వర్ధంతిని బీఆర్ఎస్ హయాంలో అధికారికంగా నిర్వహించి గౌరవించిందని గుర్తుచేశారు.

## ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తి ఐలమ్మ: కేటీఆర్

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం ఎన్నో ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకమని కేటీఆర్ అన్నారు. ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాలనే ఉద్దేశంతో తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రత్యేక చొరవతో ఆమె జీవిత చరిత్రను పాఠశాల విద్యలో పాఠ్యాంశంగా చేర్చారన్నారు. పాలకుర్తి మారెట్ యార్డుకు ఐలమ్మ పేరు పెట్టారని పేర్కొన్నారు.

## రాష్ట్రంలో కొనసాగుతున్న అల్పపీడన ప్రభావం

### మరో 2 రోజులు మోస్తరు వర్షాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 10 : వాయువ్య బంగాళాఖాతంలో పూరి వద్ద తీరం దాటిన వాయుగుండం మంగళవారం ఉత్తర ఛత్తీస్‌గఢ్ వద్ద కేంద్రీకృతమైంది. దీని ప్రభావంతో రాష్ట్రంలో మరో రెండు రోజులు మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. గడిచిన 24 గంటల్లో ములుగు, కుమ్రంభీం-ఆసిఫాబాద్, జయశంకర్-భూపాలపల్లి, భద్రాద్రి-కొత్తగూడెం, పెద్దపల్లి జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసినట్టు వెల్లడించింది. ములుగు జిల్లా ఏటూరు నాగారంలో అత్యధికంగా 5.12 సెం.మీ, కన్నాయిగూడెంలో 2.81 సెం.మీ, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాలలో 4.98 సెం.మీ, చింతలమానెపల్లిలో 4.91 సెం.మీ, బెజ్జూర్‌లో 4.29 సెం.మీ, పెంచికల్‌పేటలో 3.20 సెం.మీ, జయశంకర్‌భూపాలపల్లి జిల్లా మలిమెలలో 4.35 సెం.మీ, పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్‌లో 2.84 సెం.మి చొప్పున వర్షపాతం నమోదైనట్టు పేర్కొంది.

# మరో నాలుగు మెడికల్ కాలేజీలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్..!

ఢిల్లీ: యాదాద్రి, మెదక్, మహేశ్వరం, కుత్బుల్లాపూర్ మెడికల్ కాలేజీలకు కేంద్ర ఆరోగ్యశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణ దరఖాస్తు చేసిన నాలుగు కాలేజీలకు పర్మిషన్ ఇవ్వాలని నేషనల్ మెడికల్ కమిషన్‌ను ఆదేశించింది. ఇదే విషయాన్ని తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ఆరోగ్య శాఖ మంగళవారం లేఖ పంపింది. ఒక్కో కాలేజీలో 50 ఎంబీబీఎస్ సీట్ల చొప్పున, మొత్తం 200 సీట్లు ఈ కాలేజీల్లో అందుబాటులోకి రానున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే ములుగు, నర్సంపేట్, గద్వాల్, నారాయణపేట్ మెడికల్ కాలేజీలకు నేషనల్ మెడికల్ కమిషన్ అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. మొత్తం ఎనిమిది కాలేజీల్లో కలిపి 400 సీట్లు అందుబాటులోకి వచ్చాయి. దాంతో ప్రభుత్వ కాలేజీల్లో మొత్తం సీట్ల సంఖ్య 4090కి చేరింది. ఈ ఏడాది ప్రభుత్వం ఎనిమిది కాలేజీలకు దరఖాస్తు చేసింది. జూన్‌లో ఈ కాలేజీల పరిశీలనకు వచ్చిన ఎన్ఎంసీ అధికారులు, ఇక్కడ కాలేజీల ఏర్పాటుకు అవసరమైన సౌకర్యాలు లేవని అసంతృప్తి వ్యక్తం చేశారు. టీచింగ్ స్టాఫ్, సౌకర్యాలు లేకుండా అనుమతులు ఇవ్వలేమన్నారు. అధికారులు ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకురావడంతో, అవసరమైన నిధులను కొత్త సర్కార్ కేటాయించింది. ఎన్ఎంసీ లేవనెత్తిన లోపాలను సవరించి ఫస్ట్ అప్పీల్‌కు వెళ్లింది. ఈ అప్పీల్ తర్వాత ములుగు, నర్సంపేట, గద్వాల, నారాయణపేట కాలేజీలకు పర్మిషన్ ఇచ్చిన ఎన్ఎంసీ, మిగిలిన నాలుగు కాలేజీలకు అనుమతి ఇవ్వలేదు. ఈ కాలేజీల అనుమతులపై ఆరోగ్యశాఖ మానిటర్ చేసి, యాదాద్రి, మెదక్, మహేశ్వరం, కుత్బుల్లాపూర్ కాలేజీలకు స్టాఫ్‌ను నియమించారు. ఇటీవల జరిగిన జనరల్ ట్రాన్స్‌ఫర్స్‌లో మొదట ఆ నాలుగు కాలేజీల్లోని ఖాళీలను భర్తీ చేసి.. మిగతా కాలేజీల్లో స్టాఫ్‌ను బదిలీ చేశారు. ప్రొఫెసర్ల కొరతను అధిగమించేందుకు ఎలిజిబిలిటీ ఉన్న వారికి ప్రమోషన్లు ఇచ్చారు. కాలేజీ, హాస్పిటల్‌లో ఉండాల్సిన లాబోరేటరీ, డయాగ్నస్టిక్స్ ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేసేందుకు నిధులు కేటాయించారు. ఇలా ఎన్ఎంసీ లేవనెత్తిన అన్ని లోపాలను సవరించి కేంద్ర ఆరోగ్యశాఖకు సెకండ్ అప్పీల్ చేశారు. సీఎం రేవంత్, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర ఆదేశాలతో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తూ, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ వాణి, ఇతర అధికారుల బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర ఆరోగ్యశాఖ, ఎన్ఎంసీ అధికారులను కలిశారు. కాలేజీల ఏర్పాటుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని, ఇంకేమైనా అవసరం ఉంటే సమకూర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వివరించారు. ఈ నేపథ్యంలోనే మొత్తం అన్ని కాలేజీలకు అనుమతులు ఇవ్వాలని కేంద్ర ఆరోగ్య శాఖ నిర్ణయించింది. లెటర్ ఆఫ్ పర్మిషన్ జారీచేయాలని ఎన్ఎంసీని ఆదేశించింది.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# ఖద్దరు బట్టల వెనుక కన్నీటి బాధలు

- రాజకీయం మోజులో జీవితాలు అతలాకుతలం
- ధర్పం కోసం ఖరీదైన కార్లు కొనుగోలు
- ఆపై స్థాయికి మించి ఖర్చులు
- అప్పుల్లో కూరుకు పోతున్న చోటా,మోటా లీడర్లు
- హారతి కర్పూరంలా కరిగిపోతున్న ఆస్తులు



**అక్షర విజేత,మానకొండూరు:** రాజకీయ నాయకులు ఎంతో ఆర్భాటంగా తొడిగి ఖద్దరు బట్టల వెనుక ఎవరికి తెలియని కన్నీటి బాధలు ఎన్నో ఉన్నాయి. రాజకీయమని రంగుల సముద్రంలో ఈదలేక అలసిపోతున్న రాజకీయ ఉద్దండులెందరో ఒడ్డున కూర్చుని వెనకా ముందుకు రాలేక నిరీక్షిస్తున్న సందర్భాలను మనం సమాజంలో ఎన్నో చూస్తూనే ఉన్నాం. రాజకీయం అంటే అదేదో అద్భుత లోకమని భావించి యాధృచ్ఛికంగా ఆ రంగంలోకి ప్రవేశించి తీరా పీకల్లోతు కూరుకుపోయిన తర్వాత కానీ వెనక్కి రాలేమని తెలుసుకొని, మునుపటి జీవితం కోసం నిరీక్షిస్తున్న రాజకీయ బాధితులు ఎందరో మనకు తారసపడుతుంటారు. అటువంటి జీవితాల్లోకి తొంగి చూస్తే వారి పంటి బిగువన భరిస్తున్న బాధలెన్నో మనకు తెలుస్తాయి.

**జీవితాలు అతలాకుతలం...**

రాజకీయ మోజు ఎందరో జీవితాలను అతలాకుతలం చేసిన సందర్భాలు ఉన్నాయి. ఉన్నత స్థానంలో ఉన్న రాజకీయ నాయకుడి పరిస్థితి ఏమో కానీ, గ్రామ మండల, జిల్లా స్థాయిలో రాజకీయం చేసే నాయకుల ఖర్చులు తడిసి మోపడవుతున్నాయి. సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పిటిసి, సింగిల్ విండో చైర్మన్ నామినేటడ్ పదవులు అనుభవించే వారు సైతం సంపాదించేది దేవుడెరుగు కానీ, కొందరు చేస్తున్న అడ్డగోలు ఖర్చులు మాత్రం వారికి గుదిబండలా మారుతున్నాయి. అధికార హోదా, ధర్పం కోసం చేస్తున్న ఖర్చులు పేరిగి అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారు. పధవుల మీద వ్యామోహంతో ఎన్నికల్లో పోటీపడి లక్షల్లో ఖర్చు పెడుతున్నారు. ఈ సందర్భంగా సంసార జీవితంలో అతలాకుతలమైన పట్టించుకోకుండా రాజకీయంలో ముందుకే వెళ్లాల్సిన పరిస్థితిలు కొందరికి ఏర్పడుతున్నాయి. ఎన్నికల్లో ఓడిన వారి ఖర్చు వెనక్కి రాక నష్టపోతే, గెలిచినవారు హోదా తగ్గకుండా చేసే ఖర్చులతో ఆర్థికంగా నష్టపోతున్నారు.

**కారు ఉంటేనే హోదా అనుకుంటున్నారు !**

ఒకప్పటి రాజకీయాల్లో ఓ స్థాయిలో వెలుగు వెలిగిన నాయకులే కార్లను మైంటైన్ చేసేవారు. కానీ నేటి రాజకీయాల్లో ఆ పరిస్థితి లేదు. గ్రామస్థాయిలో సర్పంచ్, ఎంపీటీసీ ఇతర పదవుల్లో గెలిచిన తక్షణమే ధర్పం కోసం కార్లు కొంటున్నారు. ఇప్పుడున్న సమాజంలో లక్షో, రెండు లక్షలో చెల్లిస్తే కంపెనీలు వాయిదాల రూపంలో కార్లను ఇస్తున్నారు. ఈ రకమైన వాయిదాలతో కొనుగోలు చేసిన కార్లతో రోజు మందిని కార్లలో ఎక్కించుకొని వారి రోజువారి ఖర్చులను నాయకుడే భరించటం నేటి రాజకీయాల్లో పరిపాటిగా మారింది. ఏమీ లేదన్నా రోజుకు రూ, 3 నుంచి 4 వేల వరకు గ్రామస్థాయి నాయకుడికి ఖర్చవుతుంది. ఎంత లేకున్నా రాజకీయాల కోసం నెలకు లక్ష రూపాయల వరకు మించకుండా ఖర్చు చేసే నాయకులు ఎందరో ఉన్నారు. ఈ విధంగా ఏడాది మైంటైన్ చేసే లోపు అనుచర వర్గం ఖర్చులు కారుకు ఇవన్నీ తడిసి మోపెడై చెల్లించేందుకు చేతులో చిల్లి గవ్వ లేక హోదా కోసం పెద్దలు సంపాదించిన ఆస్తిని అమ్మో, తాకట్టు పెట్టో డబ్బులు సమకూర్చి ఖద్దరు ధరించి నిన్నటి లాగే ముఖంపై చిరునవ్వు చిందించుకుంటూ ప్రజల్లో మమేకం అవుతున్న నాయకులు మన కళ్ళముందే ఉన్నారు. మరి కొందదరైతే రాజకీయ హోదా తగ్గించుకోలేక, సంపాదన లేక పిల్లల చదువులు, పెళ్లిళ్లు అప్పులు చేసే గొప్పగా చేస్తున్నారు.

**రాజకీయాల్లో ఆదాయం ఉంటుందా ?**

వాస్తవంగా రాజకీయం అంటే సేవా దుక్ర్పదం. క్రమంగా రాజకీయం అంటేనే ఫ్యాషన్ గా మారి కోట్ల సంపాదనకు పదవి కేంద్రబిందువుగా ఉందనే భ్రమలో గ్రామీణ నాయకులు, యువకులు మరికొందరు రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారు. వాస్తవంగా గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలిస్తే కొంత ఆర్థిక అధికారం ఉంటున్నప్పటికీ, లక్షలు, కోట్లు మిగిలించుకునే పరిస్థితులు ఇక్కడేమి ఉండవు, ఎంపీటీసీ పదవి అంటావా మండల స్థాయిలో ఎంపీపీని ఎన్నుకునేందుకు అవసరమైన సంఖ్యకు మాత్రమే ఉపయోగపడి ప్రత్యేకాధికారాలంటూ ఏమీ ఉండని పదవి ఎంపీటీసీ. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గ్రామపంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం గ్రాంట్ జనాభా ప్రకారం ఒక్కో మనిషికి సగటున ఏడాదికి రూ, 1610 చెల్లిస్తుంది. పంచాయితీకి పన్నుల ద్వారా, రాష్ట్ర గ్రాంట్ ల ద్వారా ఏడాదికి వచ్చే నిధులు రూ, 2 లక్షల నుండి రూ, 5 లక్షలకు మించవు. ఈ నిధులన్నీ కూడా ప్రత్యేక నిబంధన ద్వారానే ఖర్చు చేయాల్సి ఉంటుంది తప్ప, ఎన్నికైన సర్పంచ్ ఇష్టప్రకారమేమి ఖర్చు చేసే అధికారం, అవకాశం ఉండదు. పదవి కాంక్ష కోసం ఒక పంచాయతీకి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్ల ద్వారా వచ్చే రూ, 20, 30 లక్షల నిధుల కంటే ఎన్నికల కోసం అభ్యర్థి చేసే ఖర్చు మాత్రం రూ, 50 లక్షల వరకు ఉంటుందంటే రాజకీయాలు మనిషిని ఆర్థికంగా ఏ స్థాయికి దిగజారుస్తుందో అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది.

**ఆలోచన విధానం మారాలి..**

రాజకీయాల్లో పోటీ చేసే నాయకులతో పాటు వారికి ఓటు వేసే ఓటర్ ఆలోచన విధానం కూడా మారినప్పుడే ప్రజాస్వామ్యానికి విలువ ఉంటుంది. తాజాగా గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు వస్తాయనే ప్రచారం జోరందుదుకుంది. ఏ ఒక్కరి నోట్లో చూసిన సర్పంచ్ ఎన్నికలు వస్తాయి, ఎవరు ఇంత ఖర్చు పెడతారో అనే చర్చ గ్రామాల్లో విస్తృతంగా జరుగుతుంది. ఓటుకు నోటు ఆశించకుండా అభివృద్ధి కోసం ఓటు వేస్తామని ఓటరు, తాను గెలిచేందుకు ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయనని నాయకుడు ప్రతిజ్ఞతో ఎన్నికల కార్య క్షేత్రంలోకి అడుగు పెట్టినప్పుడే అభివృద్ధి పరుగులు తీస్తుంది. ఖద్దరు బట్టల కన్నీటి వ్యధ పటాపంచలవుతుంది.

## జాతీయ 'నంది' పురస్కారానికి ఎంపికైన ధర్మపురి వాసి డా.ఓర్సు రాయలింగు

తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణానికి చెందిన కవి,రచయిత,సాహిత్య సృజనకారుడు,తెలుగు అధ్యాపకుడు డా.ఓర్సు రాయలింగు ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాలలో విద్యార్థులకు విద్య బోధనను అందిస్తూ అనేక సాహితీ సేవా రంగాలలో కృషి చేస్తున్నందుకుగాను 'కాళోజీ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్' నేషనల్ సోషల్ సర్వీసెస్ ఆర్గనైజేషన్ ఆఫ్ న్యూ ఢిల్లీ వారి 'తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థల' సంయుక్త ఆధ్వర్యంలో 'జాతీయ నంది అవార్డు'కు ఎంపికైనట్లు ఆ సంస్థ జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ సోమవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు.కాళోజీ నారాయణరావు మరియు గిడుగు వెంకట రామమూర్తి పంతులు గార్ల జయంతి సందర్భముగా 'తెలుగు భాషా దినోత్సవాన్ని' పురస్కరించుకొని సెప్టెంబర్ 15 తారీఖున విజయవాడలో బాలోత్సవ్ భవన్లో ఈ నంది పురస్కారాన్ని అందించనున్నట్లు పేర్కొన్నారు. కవిరాజు,కవిమిత్ర డా.ఓర్సు రాయలింగుకు తెలుగు భాషా మరియు సాహిత్య సేవా రంగంలో విశిష్టమైన కృషి చేసినందుకు జాతీయ స్థాయిలో 'నంది' పురస్కారానికి ఎంపికయ్యారు.ఈ కార్యక్రమంలో కాళోజీ నారాయణరావు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ మరియు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సంస్థ సేవా సంస్థల ప్రతినిధులు,ఇతర సాహిత్యాకారులకు అభినందనలు తెలిపారు.ఇంకా సాహిత్య పరిశోధనలోనూ,సృజనాత్మక రచనలోను మరింత సేవలు చేసి సమాజాన్ని చైతన్యపర్చవల్సిందిగా ఆ సంస్థ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్,కమిటీ సభ్యులు తెలిపారు.దానితోను సన్మాన పత్రంతో పాటు సాలువతో సత్కరించబోతున్నట్లు అవార్డు గ్రహీత డా.ఓర్సు రాయలింగుకు తెలిపారు.ఈ అవార్డు రావడంపట్ల కవి,రచయిత ఆనందాన్ని వ్యక్తం చేశారు.అలాగే కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు అభినందించారు.




## చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి.



**అక్షర విజేత బచ్చన్నపేట :** కొడవటూరు రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించిన రజకులు.బచ్చన్నపేట మండలం కొడవటూర్ గ్రామం లో తెలంగాణ వీరనారి, ఉద్యమమే ఊపిరిగా పేదల అభివృద్ధే ద్యేయంగా వెట్టిచాకిరి ను విముక్తిని పారద్రోలి, భూమి కోసం ,భుక్తి కోసం పోరాడిన ధీశాలి రజక జాతి ఆణిముత్యం తల్లి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన కొడవటూరు రజక సంఘం,కొడవటూరు రజక సంఘం అధ్యక్షులు మిన్నలాపురం జలంధర్ మాట్లాడుతూ విసునూరు దొర అరాచకాలకు ఎదురించి దున్నే వారిదే భూమి అని, నిజాం పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి, భూస్వామ్య పెత్తందారులను ఎదురించి, పేదల అభ్యున్నతి కోసం పాటుపడిన దీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మిన్నలాపురం ఎల్లయ్య ,శ్రీనివాస్, అశోక్ ,కుమార్, శశి కుమార్, శివకుమార్ ,భాస్కర్ ,రాజు ,రఘు, శ్రీధర్ ,రాజు, అజయ్, కార్తీక్ మరియు ప్రభాకర్ పాల్గొన్నారు.

## పూజలందుకుంటున్న బొజ్జగణపయ్యులు

**అక్షరవిజేత,కంగ్టి :** కంగ్టి మండల కేంద్రాలతో పాటు, మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మంగళవారం



నాలుగో రోజు గణనాథులు పూజలందుకుంటున్నారు. మండపాల్లో గణనాథులకు అర్చకులు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. ప్రజలు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకుంటున్నారు. మంగళవారం కంగ్టి లోని యోగి గణేష్ వద్ద దిశ రిపోర్ట్ సంతోష్ రెడ్డి దంపతులు అభిషేకం చేశారు. సాయంత్రం వేళ్లలో మండపాల వద్ద యువకులు ఆటపాటలతో సందడి చేస్తున్నారు. కంగ్టిలోని యోగి గణేష్ , సిద్ధివినాయలోని మండప నిర్వాహకులు మంగళవారం అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు.

## చాకలి ఐలమ్మకు ఘన నివాళులు

**అక్షరవిజేత,గాంధారి:** కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాల లేసి ఘనంగా నివాళి అర్పించారు.దేశ చరిత్రలోనే మహోన్నత స్థానానికి ప్రతీక వీర వనిత ఐలమ్మ అన్నారు.39 వ వర్ధంతిని నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మామ్మాయి సంజీవ్,మాజీ ఎంపీటీసీ తూర్పు రాజులు,మాజీ ఎంపీటీసీ జమ్మిగడ్డ శ్రీనివాస్,మాజీ ఉపసర్పంచ్ బెజగం సంతోష్,కామెల్లి బాలరాజు రెడ్డి రాజులు,ఈశ్వరు గౌడ్.తదితరులు రజక సంఘ సభ్యులు అందరూ పాల్గొన్నారు.



అక్షర విజేత

# సీఎం సోదరుని కలిసిన మండల నాయకులు



### గ్రామాల అభివృద్ధికి సహకారం

**అక్షరవిజేత,చారకొండ:**జూపల్లి,గోకారం గ్రామ పంచాయతీల అభివృద్ధి కొరకు సహకరించాలని ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి ని మంగళవారం హైదరాబాదులోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించిన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలరాజ్,కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ బాలేమియా,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి కొండల్,మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి.అనంతరం జూపల్లి,గోకారం గ్రామాల నాయకులు గ్రామంలోని సమస్యలను,గ్రామ అభివృద్ధికి సహకరించాలని కొండల్ రెడ్డిని కోరారు.వారు స్పందించి గ్రామాల అభివృద్ధికి సహకరిస్తానని సానుకూలంగా స్పందించారు.

# అక్షర విజేత ఎఫెక్ట్

### ఎంజీఎం ఘటన పట్ల దోషులను శిక్షించాలని ఆదేశించిన ఎమ్మెల్యే నాయిని..



**అక్షవిజేత హన్మకొండ బ్యూరోచీఫ్** హనుమకొండ జిల్లా ఎంజీఎం దవాఖానలో సుమలత అనే ఉద్యోగిని పై సోమవారం జరిగిన ఘటనకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పందించారు. ఇలాంటి ఘనటన పునరావృతం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సుమలత పై దాడి చేసిన రాజమ్మ అనే మహిళ గతంలో ఎంజీఎంలో విధులు నిర్వహించినప్పటికి తనపై ఉన్న అభియోగల పట్ల విధుల నుంచి తొలగించడం జరిగిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఇలాటి ఘటనలను ఉపేక్షించేది లేదు అని నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.భవిష్యత్లో మళ్ళీ వైద్యుల పట్ల కానీ, వైద్య సిబ్బంది పట్ల కానీ ఎవరైనా ఇలాంటి ఘటనలకు పాల్పపడితే రౌడీ షీట్ కేసు నమోదు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

# వాలీబాల్ పోల్స్ ఇప్పిచ్చిన రసులాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి గౌడ్

**అక్షర విజేత, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం అయినాపూర్ గ్రామంలోని హై స్కూల్ కి మంగళవారం రోజు వాలీబాల్ పోల్స్ ఇప్పిచ్చిన రసులాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి గౌడ్ విద్యార్థులు క్రీడలలో మంచిగా రాణించాలని కోరుతూ గ్రామంలో జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి క్రీడాకారులు అందరికీ తిరిగి గ్రామం పేరు నిలబెట్టాలని ఇట్టి కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం శ్రీనివాస్ పిటి నరసింహులు వాలీబాల్ క్రీడాకారులు రజనీకాంత్ మణిదీప్ రెడ్డి ప్రవీణ్ సందీప్ ప్రశాంత్ శ్రీకాంత్ రజిని స్కూల్ టీచర్స్ గ్రామ పెద్దలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# చిట్యాల ఐలమ్మ చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత

తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత

సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైట్కర్యశాలి

ఆంధ్ర మహాసభ సభ్యురాలు

సెప్టెంబర్ 10చాకలి ఐలమ్మ వర్ధంతి



**అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్** వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం క్రిష్టాపురం గ్రామంలో 1895, సెప్టెంబరు 26న ఓరుగంటి మల్లమ్మ, సాయిలుకు నాలుగవ సంతానంగా చాకలి ఐలమ్మ జన్మించింది. వీరిది వెనుకబడిన కుటుంబం, చాకలి కులవృత్తే వారికి జీవనాధారం. పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో ఐలమ్మ బాల్య వివాహం జరిగింది. వీరికి ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె. 1940-44 మధ్య కాలంలో విస్నూర్ లో దేశ్ముఖ్, రజాకర్ల అరాచకాల పై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టింది ఐలమ్మ.అగ్రకులాల స్త్రీలు, దొరసానులు తమను కూడా 'దొరా' అని ఉత్పత్తికులాల (బీసీ కులాల) చేత పిలుపించుకొనే సంస్కృతికి చరమగీతం పాడినవారిలో ఐలమ్మ ముందంజలో ఉన్నారు. దొరా అని పిలువకపోతే ఉన్నతకులాలతో పాటు వారి అనుంగు ఉంపుడుకత్తెలలో కూడా ఉన్న రాక్షస ప్రవృత్తి అనేక పీడన రూపాలలో బయటకు వచ్చేది. వెనుకబడిన కులాల మీద ఆ పీడన రూపాలు విరుచుకుపడేవి. తమను దొరా అని పిలువని ఉత్పత్తి కులాల స్త్రీల మీద తమ భర్తలను ఉసిగొల్పి, దగ్గరుండి అఘాయిత్యం చేయించేవారు. ఈ భూమినాది... పండించిన పంటనాది... తీసుకెళ్లడానికి దొరెవ్వడు... నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు.. అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రెట్కతాంగ విప్లవాగ్ని చాకలి అయిలమ్మ.ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ సెప్టెంబర్ 10, 1985 న అనారోగ్యంతో మరణించింది. పాలకుర్తిలో ఐలమ్మ స్మారక స్థూపం, స్మారక భవనాన్ని సిపిఎం పార్టీ వారు ప్రజల విరాళాలతో నిర్మాణం చేశారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో 2015 సెప్టెంబరు 10న పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందకారత్ ఆవిష్కరించారు.తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనితగా గుర్తింపు పొందిన ఐలమ్మ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించి 2022 సెప్టెంబరు 22న ఉత్తర్వులు జారీ చేసింది.

# 45 వ వార్డులో ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్న కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్

### అభినందనలు తెలిపిన వార్డు ప్రజలు

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :**సూర్యాపేట పట్టణ మున్సిపల్ పరిధిలోని విద్యానగర్ 45వ వార్డులో ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ నిత్యం ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్న వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ వార్డు ప్రజలు అభినందనలు తెలిపారు. వార్డులో కుక్కల బెడద ఉన్నదని వార్డు ప్రజలు చెప్పగా వెంటనే స్పందించి వార్డులో పలు చోట్ల ఉన్న కుక్కలను మున్సిపల్ సిబ్బందితో పట్టించిన 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ వార్డు ప్రజలు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వ్యక్తిగతంగా కలిసి మరియు సోషల్ మీడియా ద్వారా అభినందనలు తెలిపారు. వార్డులో నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షణ చేస్తూ, వీధి ధీపాల సమస్య వున్న చోట కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ మున్సిపల్ కమీషనర్ కు ఫోన్ చేసి మరమ్మతులు చేపిస్తున్నారని అన్నారు. వార్డులో నీటి సమస్య వున్న వారికి స్వంత ఖర్చుతో వాటర్ ట్యాంక్ లు తెప్పించి నీటి సరఫరా చేస్తున్న కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ కు ప్రజలు ధన్యవాదములు తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో వుంటూ రోడ్ల పక్కన వుండే మట్టి, రాళ్లు కంకర వంటి మెటీరియల్ ను మున్సిపల్ సిబ్బంది ద్వారా ట్రాక్టర్ ద్వారా తరలిస్తూ వార్డులో పరిశుభ్రత కు ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా దోమల మందు ఫాగింగ్ చేపిస్తూ కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ ఇతరులకు ఆదర్శంగా నిలిచిరాని అన్నారు. ఈ కార్యక్రమంలో జవాను వెంకన్న, ఇస్మాయిల్, మహేష్, భిక్షం , వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత చిట్యాల ఐలమ్మ

### చారకొండ లో రజక సంఘం ఆధ్వర్యంలో 39వ వర్ధంతి



**అక్షరవిజేత,చారకొండ:**తెలంగాణలో తొలి భూపోరాటానికి నాంది పలికిన వీరమాత చిట్యాల ఐలమ్మ అని రజక సంఘం నాయకులు అన్నారు.మంగళవారం చారకొండ మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా చారకొండ రజక సంఘం ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసినివాళు లర్పించారు.ఈసందర్భంగారజకసంఘం నాయకులు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత అని, భూమికోసం,భుక్తి కోసం,వేట్టి చాకిరి విముక్తి కోసం అలుపెరుగని పోరాటం చేసిన వీరమాత అని అన్నారు.ప్రత్యేకంగా తన భూమికోసం ఆధిపత్య వర్గాలు భూ అక్రమాలు చేస్తుంటే, వ్యతిరేకంగా పోరాడి అణగారి వర్గాల కోసం అండగా నిలచిన వ్యక్తి చిట్యాల చాకలి ఐలమ్మని ఆమె సేవలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో రజకసంఘం అధ్యక్షులుపగడాలనందం,పగడాల యాదయ్య,పగడాల జగదీష్, పగడాలపాపయ్య, శంకర్, పగడాలలెనిన్, వెంకటయ్య,అజయ్,వివిధ పార్టీల నాయకులు మాజీ ఎంపిటిసి ఇదమయ్య, వెంకటయ్య గౌడ్,అశోక్, పాండు ,కేశమౌనిశ్రీను,శ్రీను,చింతపల్లి సత్యం,తంగేళ్ల శీను తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివి.

### మడేలేయ దేవాలయ కమిటీ చైర్మన్ భూతరాజు దశరథ.

**అక్షర విజేత, చండూరు :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివని మడేలేయ దేవాలయ కమిటీ చైర్మన్ భూతరాజు దశరథ అన్నారు. మంగళవారం ఆమె 39 వ వర్ధంతి సందర్భంగా చండూరు చాకలి ఐలమ్మ సంఘం ఆధ్వర్యంలో చండూరు మున్సిపల్ పట్టణం లోని స్థానిక సాయి దుర్గ కాంప్లెక్స్ లో చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన తెగువ తరతరాలకు స్ఫూర్తి దాయకమని కొనియాడారు. ఆ రోజుల్లోనే దొరల పెత్తనాన్ని ధిక్కరించిన బహుజన ధీర వనితగా ఐలమ్మ అనేక ప్రజా పోరాటాలకు స్ఫూర్తినిచ్చారని గుర్తుచేశారు. చాకలి ఐలమ్మ ఆదర్శాలను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో భూతరాజు దేవయ్య, సంగెపు మల్లేష్, భూతరాజు వెంకన్న, అయితరాజు మల్లేష్, శంకర్, భూతరాజు సత్తయ్య, నాగిళ్ల బిక్షం, సంగెపు వెంకటేష్, భూతరాజు నరేష్, భూతరాజు అంజయ్య పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# అవినీతి అడ్డాగా మారిన ఝరాసంగం తహసీల్దార్ కార్యాలయం




**అక్షరవిజేత,జహీరాబాద్/ఝరాసంగం** :సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల తహసీల్దార్ కార్యాలయం అవినీతి అడ్డాగా మారిందని సమస్యలతో వచ్చి అసమస్యల్ని పరిష్కారం చేయాలని స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి వస్తే అధికారులు మాత్రం రైతులను నాన ఇబ్బందులకు గురిచేసి ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేసి తమ జేబులు ఉప తాసిల్దార్ గా ఉన్న యాసిన్ భాష అన్ని తానై డబ్బులు ఇస్తే అవినీతి పనైనా చేసి పెడతారని బాధితులు అంటున్నారు. మండలంలో భూ తగాదాలతో వ్యవసాయ భూములను పరిష్కరిస్తానని చెప్పి కలెక్టర్ తో నాకు మంచి సంబంధాలు ఉన్నాయని సమస్యను పరిష్కరించాలంటే అధికారులకు డబ్బులు ఇస్తేనే పని జరుగుతుందని చెప్పి బాధితుల దగ్గర లక్షల్లో వసూలు చేస్తున్నారు పసుపు తాసిల్దార్ కు తోడుగా ఆర్ఐ రామారావు మండల పరిధిలో ఉన్నటువంటి అక్రమ మైనింగ్ పనులను డబ్బులు వసూలు చేసి జిల్లా నుంచి పర్యవేక్షణకు అధికారులు వచ్చినప్పుడు అక్రమంగా మైనింగ్ చేపడుతున్నటువంటి కాంట్రాక్టర్కు సమాచారం ఇచ్చి తాత్కాలికంగా నిలిపివేసి అక్కడ ఏం జరగనట్టుగా చేపిస్తున్నాడు డబ్బులు తీసుకుని ఒక కుటుంబానికి ప్రభుత్వము పంపిణీ చేస్తున్నటువంటి అసైన్మెంట్ ల్యాండ్ ఒక కుటుంబానికి ఐదు ఎకరాల కంటే ఎక్కువ ఉండొద్దని నిబంధనను ఉల్లంగించి వ్యవసాయ పోలానికి సర్వే చేసే క్రమంలో చల్లన్ కట్టకుండాప్పటికిని అనుమతి పోయినప్పటికీని సర్వే చేయించి అమాయకులైనటువంటి వ్యవసాయ రైతులతో పంచానామాలో సంతకాలు చేసుకొని అడ్డగోలుగా భూమికి అద్దులు చూయించి లక్షల్లో అవినీతి డబ్బు తీసుకొని రైతులకు మాత్రం ఝరాసంగం తాసిల్దార్ మాత్రం ముందు వరుసలో ఉంటారు. కుప్పానగర్ గ్రామంలో 10 ఎకరాల అసైన్మెంట్ ల్యాండ్ కేటాయించడం జరిగింది.ఇదే కాకుండా ఇంకా చాలా అవినీతి పనులు బాధితులు అంటున్నారు. తాము నిర్వర్తించాల్సిన బాధ్యతలు మరచి ఇలా అవినీతి పనులు చేయడానికి తహసీల్దార్ అండగా ఉండటం గమర్హం. వ్యవసాయ భూమి ఒకరి పేరు ఉండంగా డబ్బులు తీసుకుని వేరే వారి పేరు మీద సర్వసాధారణమని బాధితులు అంటున్నారు లేనిపోని భూతాలల్లో కలుగజేసుకొని సమస్యలను సృష్టించి బాధితులు పరిష్కారం చేయాలని కోరగా అ ఫైల్ ను పై అధికారులకు సమస్యను పరిష్కరించినట్లుగా కనిపించడానికి ఫైల్ డిస్పోజని ఆన్లైన్లో పరుస్తున్నారు పై అధికారులు చూస్తే బాధితుల సమస్యలు పరిష్కారం అయ్యాయని పై అధికారులు అనుకోవడానికి ఇలా చేస్తున్నారు ఆర్డీవో చెప్పిన వినిపించుకొని ఝరాసంగం రెవెన్యూ అధికారులు పై అధికారులను సంబంధం లేనట్టు వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారి ఆర్ఐ ఉప తాసిల్దార్ అవినీతిగా అడ్డంగా మారిన రెవెన్యూ వ్యవస్థ కంప్యూటర్ ఆపరేటర్ రికార్డ్ అసిస్టెంట్ తన ఇష్ట ప్రకారం గా ఎవరికి నచ్చిన వారితో డబ్బులు వసూలు చేసి పట్టాలు మారుస్తున్నారు కళ్యాణ లక్ష్మి రెండో పెళ్లి అయినవారికి పంచనామా చెయ్యక డబ్బులు వసూలు చేసి వర్తించేటట్టు చేస్తున్నారు మరికొందరు డిప్యూటీ తాసిల్దార్ ముందు అక్కడే కూర్చుని కొన్ని ఆధారాలు తమ దగ్గర పెట్టుకుని భయం పెడుతూ కానీ పనులు చేయించుకుంటున్నారు భార్య ప్రభుత్వ ఉద్యోగి అయిన పలుకుబడిన రాజకీయ తోడు ఉన్నాయని పంచనామా చేసి ప్రభుత్వంతో వచ్చిన ఇల్లు స్థలాలు కేటాయించడం జరిగింది దళారుల అడ్డగా మారిన ఝరాసంగం మండల రెవెన్యూ సంస్థ

ఫైలు కదలాలంటే ఆమ్యామ్యా తప్పదు

తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతోంది. సమస్యలతో రెవెన్యూ కార్యాలయానికి వచ్చే ప్రతి రైతు వద్ద సిబ్బంది డబ్బులు వసూలు చేస్తున్నారు లేదంటే ఫైళ్లు పెండింగ్లో ఉంటున్నాయి కుల ధ్రువీకరణ పత్రాలు మొదలుకుని భూ రికార్డుల మార్పిడి,ఆన్లైన్లో నమోదు వర కు ప్రతి పనికీ వెలకట్టి మరీ డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.సిబ్బంది ఎవరైనా డబ్బులు అడితే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయలని సూచనలు చేస్తూ లోపల మాత్రం ఇలాంటి అవినీతి కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు.

# చిలుకూరు అభయాంజనేయ స్వామి దేవాలయంలో మహా అన్నదానం.

**అన్నదానం పుణ్య కార్యం.**

**ఆలయ అధ్యక్షులు కొడారి వెంకటేశ్వర్లు.**

**అక్షరవిజేత కోదాడ.** కోదాడ నియోజకవర్గం లోని చిలుకూరు గ్రామంలోని 167 నేషనల్ హైవే రహదారి పై కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం రోజున మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తుల సహకారంతో ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా గుడి అధ్యక్షులు కోడారు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రతి మంగళవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని భక్తులు దాతలు అన్నదానానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని వారన్నారు. అదేవిధంగా ఆలయ ధర్మకర్త రజనీకాంత్ శర్మ ఆంజనేయ స్వామికి తెల్లవారుజామున అభిషేకాలు, ఆకు పూజ ఆంజనేయ స్వామి అష్టోత్తరాలు ,స్వామివారి కి ఘనంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ విగ్రహ ప్రతిష్ట చేసి ప్రతిరోజు పూజలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కొడారు వెంకటేశ్వర రావు, వైస్ చైర్మన్ మాధవరపు లక్ష్మయ్య , కొడారు శ్రీను,డైరెక్టర్ కటికోళ చంద్రయ్య, సెమి రెడ్డి,భద్రయ్య, ఎంకే దంపతులు, మాదారపు రమేష్ దంపతులు, లక్ష్మి,రోజా భవాని భక్తులు పాల్గొన్నారు.




# తీగల్ లో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

**అక్షర విజేత గజ్వేల్** :భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్. పిఎసిఎస్ డైరెక్టర్ కామల్ల భూమయ్య. మండల రైతు బంధు మాజీ అధ్యక్షులు బట్టు సుధాకర్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ మాజీ కార్యవర్గ సభ్యులు బట్టు దయానంద రెడ్డిలి అన్నారు. వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని తీగుల్ గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు, చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తిరుగుబాటు సమయంలో భారతీయ విప్లవ నాయకురాలు తెలంగాణ ప్రాంతంలోని భూస్వామ్య ప్రభువులకు వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటు సమయంలో విస్నూర్ దేశ్ముఖ్ అని పిలువబడే జమీందార్ రామచంద్రారెడ్డికి వ్యతిరేకంగా ఆమె చేసిన ధిక్కార చర్య చాలా మందికి స్ఫూర్తిగా నిలిచింది అని అన్నారు తెలంగాణ గడ్డపై భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం ఓ మగువా మీరు చూపించిన తెగువ ప్రతి ఆడబిడ్డకు స్ఫూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,నాయకులు వెంకట్ గౌడ్, వెంకట్ రెడ్డి, బిక్షపతి గౌడ్, గ్రామ రాజక సంఘం నాయకులు సీతయ్య, స్వామి, నాగరాజు, శ్రీకాంత్ శేఖర్,సత్తయ్య,తిరుపతి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# చిట్యాల చాకలి ఐలమ్మకు నివాళులర్పించిన జిల్లా అధ్యక్షులు జువ్వాడి శ్రీకాంత్



**అక్షరవిజేత,గాంధారి:**కామారెడ్డి జిల్లా గాంధారి మండలం జువ్వాడి గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మచ్చర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఊరిలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేసి మన కులస్తుల ఐకత్యను చాటేవిధంగా మన హక్కుల సాధన దిశగా అడుగులు వేయాలని కోరారు. దేశ చరిత్రలోనే మహోన్నత స్థానం సంపాదించిన వీర వనిత మన తల్లి ఐలమ్మ 39వ వర్ధంతిని ఘనంగా నిర్వహిస్తున్న రాష్ట్ర రజక కులస్తులకు వందనాలు అభివందనాలు .నేడు ప్రతిఒక్కరు చైతన్యం చెంది మన హక్కులకై వివిధ రకాలుగా ఉద్యమాలు చేయడం వాటి సాధన దిశగా ముందుకు సాగడం మన ముందున్న లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో బాలయ్య మాజీ సర్పంచ్ సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# శాంతి నగర్ 7వ వార్డు సమస్య ఇకా మారదా..?

- ఇంటి ముందు ఆగిన డ్రైనేజీ నీరు
- విష జ్వరాలతో లక్షల్లో ఖర్చు
- ఖమ్మంలో సీరియస్ అన్ని చెప్పిన వైద్యులు
- హైదరాబాద్ లోని యశోద కు తరలింపు
- పట్టించుకోని కార్యదర్శి స్పెషల్ అధికారి
- ఇంటి వైపు కన్నెత్తి చూడని గ్రామ సిబ్బంది
- వరద నీరు ఆగి కుంగిపోయిన బోరు



**అక్షరవిజేత కోదాడ.** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం అనంతగిరి మండల పరిధిలోని శాంతినగర్ ఏడవ వార్డులో డ్రైనేజీ నీళ్లు ఆగి వార్డు ప్రజలు విష జ్వరాలతో బాధపడుతున్నారు. మొన్న కురిసిన భారీ వర్షానికి పై నుండి వచ్చే డ్రైనేజీ నీళ్లు ఎటు వెళ్లలేక ఇంట్లో నీరు చేరి విష జ్వరాల బారిన పడ్డామని సునీత ఆరోపించారు. మా ఇంట్లో జ్వరంతో బాధపడుతున్న ఇద్దరికీ ఖమ్మం ఆస్పత్రిలో చేర్పించగా వైద్యులు సీరియస్ అని చెప్పడంతో హైదరాబాదులో ఉన్న యశోద హాస్పిటల్ కు తరలించడం జరిగిందని సునీత తెలిపారు. అక్కడ సుమారు రెండు లక్షల పైగా ఖర్చు అయిందని చెప్పుకొచ్చారు. ఇంతటికి కారణం పై నుండి వచ్చే డ్రైనేజీ నీళ్లు కిందకు వెళ్లలేక ఆగి ఉన్న బురద పై దోమలు ఇంట్లోకి చేరి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలను తెలపిస్తుందని తెలిపారు. ఇకనైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి డ్రైనేజీ సమస్య లేకుండా చేయాలని కోరారు.



# వీరనారి చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివి.

### మడేలేయ దేవాలయ కమిటీ చైర్మన్ భూతరాజు దశరథ.

**అక్షర విజేత, చండూరు :** తెలంగాణ సాయుధ పోరాట



యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివని మడేలేయ దేవాలయ కమిటీ చైర్మన్ భూతరాజు దశరథ అన్నారు. మంగళవారం ఆమె 39 వ వర్ధంతి సందర్భంగా చండూరు చాకలి ఐలమ్మ సంఘం ఆధ్వర్యంలో చండూరు మున్సిపల్ పట్టణం లోని స్థానిక సాయి దుర్గ కాంప్లెక్స్ లో చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన తెగువ తరతరాలకు స్ఫూర్తి దాయకమని కొనియాడారు. ఆ రోజుల్లోనే దొరల పెత్తనాన్ని ధిక్కరించిన బహుజన ధీర వనితగా ఐలమ్మ అనేక ప్రజా పోరాటాలకు స్ఫూర్తినిచ్చారని గుర్తుచేశారు. చాకలి ఐలమ్మ ఆదర్శాలను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో భూతరాజు దేవయ్య, సంగెపు మల్లేష్, భూతరాజు వెంకన్న, అయితరాజు మల్లేష్, శంకర్, భూతరాజు సత్తయ్య, నాగిళ్ల బిక్షం, సంగెపు వెంకటేష్, భూతరాజు నరేష్, భూతరాజు అంజయ్య పాల్గొన్నారు.

# ఎంపీ డీకే అరుణని కలిసిన పీసరి కృష్ణారెడ్డి



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** బీజేపీ జిల్లా ఇంచార్జి బీజేపీ అధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బీజేపీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి కమ్యూనిటీ హాల్లో సభ్యత్వం కార్యక్రమ ప్రారంభోత్సవనికి ముఖ్య అతిధిగా విచ్చేసిన బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ని మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ జిల్లా కోశాధికారి పీసరి కృష్ణారెడ్డి, డీ ప్రభాకర్ రెడ్డి, గోనె మల్లారెడ్డి, కొమ్ము ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# అస్తవ్యస్తంగా రోడ్డు



**అక్షర విజేత నందిపేట్ :** మండలంలో గల కాలనీ రోడ్లు నరకపాయంగా మారింది. నందిపేట్ మండలంలో గల రాజ్ నగర్ దుబ్బాలోని రోడ్డు పరిస్థితి ఇది రావడానికి పోవడానికి చాలా ఇబందులు పడుతున్న పట్టించుకునే నాథుడే లేడు అని ప్రజలు వాపోతున్నారు. ఇంతకు ముందు వున్నా ప్రజా ప్రతినిధులు దృష్టికి ఎన్నో సార్లు తీసుకెళ్లిన పట్టించుకునే నాథుడే లేడు అని చెప్పారు. వర్షాల కారణంగా స్కూల్ వెళ్లే పిల్లలకు ఎంతో ఇబ్బందిగా వుంది, రోగాల బారిన కూడా పడుతున్నారు. ఇంకా ఇదే రోడ్డులో స్మశాన వాటికను కూడ ఎక్కడికైనా దూరంగా మారుస్తే బాగుంటుందని, దహనం చేసేటపుడు వాటి దుర్వసన వాళ్ళ చాలా మంది ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి




**అక్షర విజేత, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లా కొమరవెల్లి మండలం రామ్ సాగర్ గ్రామంలో మంగళవారం రోజు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతి సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రామ్ సాగర్ సర్పంచ్ తాడూరి రవీందర్ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది చాకలి ఐలమ్మ వీర తెలంగాణ సాయుధ పోరాటంలో 1946 51 వరకు తెలంగాణ ప్రాంతంలో ఖమ్మం నల్లగొండ నల్లగొండ వరంగల్ కరీంనగర్ ప్రాంతాల్లో నైజాం రజాకార్లను ముష్కర్లకు వ్యతిరేకంగా జాగిరిదారులు జమీందారులు దుర్మార్గులకు వ్యతిరేకంగా సాగిన ప్రజా వెల్లువ పోరాటం లో చాకలి ఐలమ్మ కీలక పాత్ర పోషించిందని వారు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఎందరో అమరవీరులు రజాకారుల తుపాకీ తూటాలకు బలయ్యారు భాంచంద్ దొర నీ కాళ్లు మొక్కుతా అన్న ప్రజలు ఆయుధాలు పట్టి పోరాటం నిర్వహించారు ఆ పోరాటంలో కడవెల్లి గ్రామంలో చాకలి ఐలమ్మ భూమి నుండి ప్రారంభమైంది ఐలమ్మ భూమికి మద్దతుగా దొడ్డి కొమరయ్య తో మొదటి వ్యక్తిగా ప్రాణత్యాగం చేశారు వీరి పోరాటాల ఫలితంగా తెలంగాణలో లక్షల ఎకరాల భూమిని కమ్యూనిస్టులు పంచారు అని వారు అన్నారు. తాడూరి మహేందర్, రాజలింగం, నరేష్, ప్రశాంత్, భరత్, కిరణ్, లావణ్య, కవిత, సుగుణమ్మ, మల్లమ్మ, చంద్రకళ, లక్ష్మి, కిష్టమ్మ, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మట్టి గణపతిని ప్రతిష్టించిన నెంటూర్ హనుమాన్ భక్త బృందాన్ని సన్మానించిన రామకోటి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు

**అక్షర విజేత గజ్వేల్ :**మట్టి గణపతులనే వాడాలని గత 20సంవత్సరాల నుండి ప్రచారాన్ని నిర్వహించి మట్టి గణపతులను అందిస్తూ భారీ మట్టి వినాయకులను ప్రతిష్టించిన వారిని కూడ ప్రోత్సాహిస్తుంది శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వారు. అందులో భాగంగా మంగళవారం నాడు వర్గల్ మండల్ నెంటూర్ గ్రామానికి చెందిన హనుమాన్ భక్త బృందం వారు భారీ మట్టి గణపతిని ప్రతిష్టించిన సందర్భంగా వారిని ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 4సంవత్సరాల నుండి కూడ మట్టి విగ్రహాన్నే ప్రతిష్టించి ఎంతో మందికి వీరు స్ఫూర్తి దాయకంగా నిలిచారన్నారు. పర్యావరణ పరిరక్షణలో అందరు బాగాస్వాములు కావాలని కోరారు. ప్లాస్టరప్ ప్యారీస్ వల్ల అనేక నష్టాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్త బృందం ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఐలమ్మ స్ఫూర్తితో పోరాటాన్ని కొనసాగిద్దాం

### సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి

**అక్షర విజేత, కొమురవెల్లి:** వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా మంగళవారం రోజు సిపిఎం పార్టీ కొమురవెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సత్తిరెడ్డి మాట్లాడుతూ విసునూరు దేశముఖ రామచంద్రారెడ్డి ఆయన గుండాలకు భయపడకుండా కమ్యూనిస్టు పార్టీ అండతో మల్లు స్వరాజ్యం రెడ్డి కృష్ణమూర్తి నాయకత్వంలో ఐలమ్మ తను పండించిన పంటను దక్కించుకోవడం కోసం అమోఘమైనది అని గుర్తు చేశారు కానీ నాడు జరిగిన పోరాటాన్ని వక్రీకరించి హిందూ ముస్లిం మధ్య జరిగిన పోరాటంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తుంది నాడు భూమి కోసం భుక్తి కోసం జరిగిన పోరాటంలో అనేకమంది వీరమరణం పొందారు వారి పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని నేడు పాలకులు అవలంబిస్తున్న ప్రజా రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాలకు



వ్యతిరేకంగా పోరాటా లు కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రామ్ సాగర్ మాజీ సర్పంచ్ తాడూరు రవీందర్, అత్తిని శారద, మండల నాయకులు తాడూరు మల్లేశం, పుల్లంపల్లి సాయిలు, బక్కిలి బాలకిషన్, నాయకులు ఆరుట్ల రవీందర్, సార్ల యాదయ్య, సున్నం యాదగిరి, నర్సింలు, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్న ప్రసాద వితరణ చేసే వారు అదృష్టవంతులు:

### లయన్ కన్న

**అక్షరవిజేత,జనగామ :**సమాజంలో ఆకలి కొన్న వారి ఆకలి బాదను తీర్చే అన్నప్రసాద వితరణ చేసేవారు అదృష్టవంతులని లయన్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ కన్నా పరశురాములు అన్నారు మంగళవారం మధ్యాహ్నం జనగామ పట్టణంలోని హర్ష నగర్ కాలనీలో లయన్స్ క్లబ్ జనగామ సూర్య, సీనియర్ సిటిజన్స్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. క్లబ్ చార్టర్ అధ్యక్షుడు, రీజియన్ చైర్మన్ లయన్ చందుపట్ల రవీందర్ రెడ్డి మార్గ దర్శనంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం లో హర్షనగర్ ప్రముఖులు, పలువురు సీనియర్ సిటిజన్స్, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ మూడవరోజు దాత కేశోజు నిఖిల్, అఖిల దంపతులు పాల్గొని వడ్డన చేశారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ అవసారార్తులకు సేవ చేయడం ద్వారా లభించే సంతృప్తి వెలకట్టలేమని అన్నారు. గణేశ్ ఉత్సవాల నిర్వహణ వల్ల ఆధ్యాత్మిక ప్రవృత్తి మనలో పెంపొందగలదని అంటూ హర్షనగర్ కాలని వాసులు, లయన్స్ క్లబ్ సూర్య



సభ్యులను మాజీ గవర్నర్ అభినందించారు. ఈ కార్ర్యమంలో క్లబ్ సభ్యులు రవి నాయక్, లక్ష్మీనారాయణ, కిషోర్ కుమార్, చల్ల శ్రీనివాస్ రెడ్డి, రామ్ దయాకర్, కాలని వాసులు బుక్క రమేష్, కొల్లూరి ఆనందం, రాజేందర్, శెట్టిపల్లి వెంకన్న, నర్సిరెడ్డి, కృష్ణ, శ్రీనివాస్ లింగం, తదితరులు పాల్గొన్నారు. రీజియన్ చైర్మన్ చందుపట్ల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ హర్ష నగర్ కాలనీ వాసుల సౌజన్య సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా గత తొమ్మిది సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారని,ఈ రోజు 500 మంది కి అన్న ప్రసాద వితరణ చేసామని మరో ఆరు రోజులు ఈ కార్యక్రమం వరుసగా కొనసాగుతుందని తెలిపారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# ఆర్బిఐ క్విజ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించిన సిఎఫ్ఎల్ కౌన్సలర్స్



అక్షర విజేత అశ్వారావుపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వారావుపేట రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 90 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అండర్ గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్ కి క్విజ్ కండక్ట్ చేసి బహుమతులు ప్రకటించిన విషయం తెలిసింది, ఈ సందర్భంగా డిస్ట్రిక్ లీడ్ బ్యాంకు మేనేజర్ ఆదేశాలు మేరకు సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిట్రేసీ కౌన్సలర్స్ వి అంజిబాబు, డి చంటిలు అశ్వరావుపేట అగ్రికల్చర్ కాలేజీలో విద్యార్థులకు ఆర్బిఐ క్విజ్ పై అవగాహన కల్పించి స్టూడెంట్స్ ని రిజిస్ట్రేషన్ చేయించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆర్బిఐ 90వ వార్షికోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా డిగ్రీ స్థాయి విద్యార్థులకు ఆర్బిఐ 90 పేరుతో క్విజ్ పోటీలు నిర్వహిస్తుందని, విద్యార్థుల్లో రిజర్వు బ్యాంకు ఆర్థిక వ్యవస్థ గురించి అవగాహన పెంపొందించడంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ పోటీలు నాలుగు దశలో ఉంటాయని మొదటగా ఆన్లైన్ ప్రారంభమై స్టేట్, జోనల్, ఫైనల్ దశల్లో పోటీలు జరుగుతాయని అన్నారు. ఆసక్తి ఉత్సాహం ఉన్న విద్యార్థులు %ట్ట్రజూం://షషష.తీఎఱ90నబఱఓ..ఱఅ% వెబ్ సైట్లో పేర్లు నమోదు చేసుకోవాలని, 2024 సెప్టెంబర్ 1 నాటికి 25 ఏళ్లు వయసులోపు ఉండి ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఈ పోటీలకి అర్హులని వారు తెలియజేశారు. ఈ క్విజ్ లో పాల్గొనేందుకు ఒక కళాశాల నుంచి ఎంతమంది అయినా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, ఆంగ్లం హిందీ భాషల్లో పోటీ ఉంటుందని, దేశ, అంతర్జాతీయ ఆర్థిక వ్యవహారాలు, ఆర్బిఐ డిజిటల్ కరెన్సీ, ఆర్థిక వ్యవస్థ, చరిత్ర, క్రీడలు, సాహిత్యం, శాస్త్ర సాంకేతిక, సమకాలిని అంశాలకు సంబంధించిన ప్రశ్నలు మల్టిపుల్ ఛాయిస్ గా ఇస్తారని, దీనిలో ప్రైజ్ మనీ వివరాలు స్టేట్ లెవెల్ లో మొదటి బహుమతి రెండు లక్షలు, ద్వితీయ బహుమతి లక్షన్నర, తృతీయ బహుమతి లక్ష ఉంటుందని అదేవిధంగా జోనల్ లెవెల్ లో ఐదు లక్షలు, నాలుగు లక్షలు, మూడు లక్షలు, నేషనల్ లెవెల్ లో పది లక్షలు, ఎనిమిది లక్షలు, ఆరు లక్షలు అందజేస్తారని, రిజిస్ట్రేషన్ చివరి తేదీ ఈనెల 17 వరకు ఉంటుందని, ఆన్లైన్ క్విజ్ ఈనెల 19వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఆన్లైన్ క్విజ్ కాంపిటేషన్ జరుగుతుందని అర్హులైన ప్రతి విద్యార్థి క్విజ్ లో పాల్గొని సర్టిఫికెట్ పొందవచ్చునని ప్రతిభ కనబరిచి బహుమతి కూడా పొందవచ్చునని అవకాశం వినియోగించుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి

## విధినిర్వహణలో సెల్ ఫోన్ వాడకం నిషేధం తీర్మానం చేపించిన ఎమ్మెల్యే జారె జారే ఆదినారాయణ



అక్షర విజేత దమ్మపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ స్వగ్రామం గండుగులపల్లిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి.ఉపాధ్యాయులతో సమీక్షాసమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ,తను చిన్నతనంలో ఈపాఠశాలలోనే చదువుకున్నానని.తను ఈ స్థాయిలో ఉన్నానంటే ఆ రోజుల్లో చదువుచెప్పిన గురువుల ప్రోత్సహం చాలా విలువైనదని తన బాల్యాన్ని గుర్తుచేసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు పాటలు భోదించే సమయంలో పాఠశాల విధినిర్వహణలో ఉన్నప్పుడు ఎట్టిపరిస్థితులలో కూడా సెల్ ఫోన్ ఉపయోగించవద్దని అందువల్ల విద్యార్థులకు తీరని నష్టం జరుగుతుందని.అశ్వారావుపేట.నియోజకవర్గంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలకు, కళాశాలలకు ఈ రోజు నుంచి ఇది వర్తిస్తుందని అత్యవసరం అయితే తప్ప మిగిలిన సమయంలో సెల్ ఫోన్ ఉపయోగించవద్దని ముందుగా గండుగులపల్లి అన్ని ప్రభుత్వ పాఠశాలలనుంచే ఈ కార్యక్రమం మొదలు పెట్టానని. తెలిపి ఉపాధ్యాయులతో సెల్ ఫోన్ వాడాభోమని తీర్మానం చేపించారు.నియోజకవర్గంలో ప్రతి ఉపాధ్యాయుడు అంకిత భావంతో పని చేసి ఉత్తమ ఫలితాలు సాధించి నియోజకవర్గాన్ని విధ్యారంగంలో ముందుంచాలని.విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే క్షమించేది లేదని తెలియజేసారు.ఆ తర్వాత విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు, ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# రైతులుచేనులో వేరు వ్యవస్థ దెబ్బ తినకుండా నీరు పోయేటట్లు చేయాలి

## అధిక వర్షాలకు వేరు వ్యవస్థ లో తేమ

అక్షరవిజేత,చారకొండ:మండలంలోఇటీవల కురిసిన అధిక వర్షాలకు వేరు వ్యవస్థ చుట్టూరా అధికంగా నీరు,తేమ చేరి,మొక్కల వెర్లకు ఏ మాత్రం ఆక్సిజన్ అందక మొక్కలు ఉక్కిరి బిక్కిరికీ అయ్యాయని ఏఈఓ వంశీ అన్నారు.శిరసనగండ్లగ్రామపంచాయతీలో రైతు మల్లేష్ పత్తి చేనును మంగళవారం ఏఈఓ పరిశీలించారు.ఈ సందర్భంగా ఏఈఓ వంశీ రైతుకు సూచనలు,రైతువీలు చూసుకొని అంతర కృషి చేస్తే మంచిదని,చేను లో నీరు పోయేటట్టు చేసుకోవాలి,వెర్లకు గాలి వెలుతురు వచ్చే విధంగా చూసుకోవాలని సూచించారు.చేనులో కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు ఒక లీటర్ కి,ప్లాంటోమైసిన్ 2గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి మొక్కలమొదలు తాడిచే లా పిచికారి చేయాలని,తరువాత బూస్టర్ డోస్ గా మొక్కలు కోల్లుకున్నాక ఎకరాకు యూరియా 25 కిలోలు,పొటాష్ 10 కిలోలల చొప్పున వేయాలని,మండల రైతులు రైతు పొలాలలో నీరు చేరి తేమగా ఉండటం వలన మొక్కలో వేరు వ్యవస్థ దెబ్బతింటుందని రైతులు గమనించి పై విధంగా పిచికారి చేసి పంట పొలాలను రక్షించుకోవాలని సూచించారు.



# ఉచిత విద్యుత్ సరఫరాను పరిశీలించిన అధికారులు...

అక్షరవిజేత, దేవరకొండ టౌన్దేవరకొండ గణేష్ మండపాలకు పంపిణీ చేస్తున్న ఉచిత విద్యుత్ సరఫరాను ఏడి సైదులు, ఏఈ జమీర్ కలిసి పర్యవేక్షించారు. మండప నిర్వహకుల వివరాలు సేకరించి, ఆన్లైన్లో నమోదు చేసి ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. మండప నిర్వాహకులు విద్యుత్ వైర్లనుంచి డైరెక్ట్ గా తీసుకోకూడదని, అనుమతితో తీసుకుంటే సమస్యలు రావు అన్నారు. కార్యక్రమంలో లైన్మెన్ ధనుసింగ్, జేఎల్ఎం వినోద్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

అక్షరవిజేత, దేవరకొండ టౌన్ దేవరకొండ మండల పరిధిలోని కొండభీమన పల్లి గ్రామానికి చెందిన పంబాల ఆదిత్య రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకొని వారి స్వగృహంలో మృతుడి భౌతిక కాయానికి నివాళులర్పించి,బాధిత కుటుంబాన్ని



పరామర్శించి,భరోసా కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. వారితో పాటు మండల పార్టీ అధ్యక్షులు లోకాసాని శ్రీధర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య,యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మాంస దుకాణాలకు నోటీసులు జారీ



అక్షర విజేత, నందిపేట్ : నందిపేట్ మండలంలో పిచ్చి కుక్క ఒకే రోజు 10 మందిని తీవ్రంగా గాయపరచడంతో మండల కేంద్ర ప్రజలంతా ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. దీంతో గ్రామపంచాయతీ మేల్కొని కుక్కల బెడద నుండి ప్రజలను రక్షించేందుకు ఉన్నత అధికారులతో చర్చించి తగు చర్యలు చేపడుతున్నారు. ముందుగా కుక్కల సంతతి మరీ ఎక్కువ కావడానికి మండల కేంద్రంలోని మాంసం దుకాణాలు తమ వ్యర్థాలను గ్రామపంచాయతీ సిబ్బంది చూయించిన స్థలంలో కాకుండా గ్రామ శివారులలో ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా పారేయడంతో, ఆ మాంస వ్యర్థాలను తిని పెద్ద ఎత్తున గ్రామంలో కుక్కల సంఖ్య పెరిగిపోయిందన్న ఫిర్యాదుల మేరకు నివారణ, శానిటేషన్ లో భాగంగా మంగళవారం గ్రామ కార్యదర్శి నవీన్ ప్రతి షాపుకు వెళ్లి నోటీసులు జారీ చేసి మాంస వ్యర్థాలను గ్రామపంచాయతీ చూయించిన స్థలంలో మాత్రమే వేసేందుకు సహకరించాలని, లేదంటే జరిమానాలతో షాపులను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

# సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే..

అక్షరవిజేత, దేవరకొండ టౌన్దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ క్యాంపు కార్యాలయంలో అర్హులైన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. వారితోపాటు పది మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లా డుతూ.. ఆపద కాలంలో పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పున్న వెంకటేష్, హరికృష్ణ, జాన్ యాదవ్, రామ్ సింగ్, శ్రీధర్ రెడ్డి, హనుమంతు వెంకటేష్ పాల్గొన్నారు.



## పిసిసి అధ్యక్షుడిని కలిసిప అమీన్ పూర్ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం

అక్షర విజేత పటాన్చెరువుతెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమింపబడిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారిని పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ రథసారథి గౌరవనీయులు శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ గారి



సారథ్యంలో అమీన్ పూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు హైదరాబాదులోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా మరియు బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మున్నా, కొల్లూరు మల్లేష్ ముదిరాజ్, సదువు మల్లేష్ ముదిరాజ్, యూసుఫ్ అలీ, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం అధ్యక్షులు ప్రవీణ్ నేత, భ్రమరాంబిక మల్లికార్జున దేవస్థానం ఆలయ చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్ మరియు మాజీ వార్డు సభ్యులు రవీందర్ ముదిరాజ్, పెద్ద బానొల్ల ప్రకాష్, గోపాల్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మన్నె రవీందర్, ప్రధాన కార్యదర్శులు దండు రమేష్ యాదవ్, కుమ్మరి మహేష్, సీనియర్ నాయకులు పెద్ద మల్లేష్ యాదవ్, భిక్షపతి, చుక్కారెడ్డి, సురేష్ నాయక్, బైసా కృష్ణ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, మహేష్ గౌడ్, చరణ్ గౌడ్, ఆశగారి లక్ష్మణ్, మహేష్ ముదిరాజ్, సత్యన్న, అమీన్పూర్ శ్రీనివాస్, మస్తాన్ నాయుడు, సుదర్శన్ సిద్ధు, ఎల్లయ్య, తిరుమల్ రెడ్డి, దీపక్ గౌడ్, అనిల్ గౌడ్, వెంకట్, బాబు, కృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

అక్షర విజేత, నందిపేట్ : నందిపేట్ మండలంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రజక సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హెూలీ ట్రిలిటీ విద్యార్థులు పాల్గొని చాకలి ఐలమ్మ గొప్పతనం గురించి స్పీచ్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కుంటాల గవస్కర్ మాట్లాడుతూ చాకలి చిట్యాల ఐలమ్మ భూమి కోసం భుక్తి కోసం పోరాటం చేసిన వీర వనిత అని, అప్పుడున్న సమయంలో సామాజిక స్పృహ లేక సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ఎదిరించలేక, ఎన్నో ఇబ్బందులకు గురవుతూ ప్రజలంతా బానిస బతుకు బతుకుతున్న సమయంలో మధ్యతరగతి మహిళ అయి ఉండి తనకు జరిగిన అన్యాయాన్ని ఖండిస్తూ జమీందారులకు ఎదురు తిరిగి ఆ ప్రాంత వాసులందరికీ పోరాట స్ఫూర్తిని నింపుతూ సాయుధ పోరాట యోధురాలిగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో గంగాసాగర్, చిన్న సాగర్, దేవన్న, పెద్ద సాయిలు, ఆనంద్, నూతపల్లి గంగాధర్, చిన్న సాయిలు, సోర్పేట్ సాయిలు, యూత్ ఉపాధ్యక్షులు మహేష్ నడుకుడ సంతోష్, హెూలీ ట్రిలిటి విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లామత్స్యకారులు,మత్స్య కార్మిక సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా వెంకటేష్, శేఖర్

అక్షరవిజేత,చొప్పదండి:తెలంగాణ రాష్ట్ర మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులుగా చొప్పదండి మండల కేంద్రానికి చెందిన పిట్టల వెంకటేష్, నూనె శేఖర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర మత్స్య కారులు, మత్స్య కార్మిక సంగం( టి ఎం కె ఎం కె ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేల్లెల బాలకృష్ణ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని ముకుంద లాల్ మిశ్రా భవన్లో జరిగిన జిల్లా జనరల్ బాడీ ఎలక్షన్ లో ఎన్నికైనట్లు గా తెలంగాణ రాష్ట్ర మత్స్యకారులు, మత్స్య కార్మికుల సంగం జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు పిట్టల వెంకటేష్, నూనె శేఖర్ లు తెలిపారు. ఈ సందర్భంగా చొప్పదండి ముదిరాజ్ సంఘం మత్స్యకారులు, తమ చెరువులు, కుంటలు కబ్జాలకు గురవుతున్నాయని ఆరోపించారు. హైదరాబాద్ లో ఏర్పాటుచేసిన హైడ్రా ను, రాష్ట్రవ్యాప్తంగా విస్తరింప చేసేలా, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లేలా చూడాలని తెలంగాణ రాష్ట్ర మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేల్లెల బాలకృష్ణను కోరారు. ఎన్నికైన జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు



వెంకటేష్, శేఖర్ లు మాట్లాడుతూ జిల్లాలో తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘాన్ని మరింత బలోపేతం చేసి, మత్స్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్రస్థాయికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని, తమ నియామకానికి సహకరించిన, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలకృష్ణకు, జిల్లాలోని మత్స్యకారులు, కార్మికులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పిట్టల సంపత్, ఘన వేణి లచ్చయ్య, తామర మల్లేశం, నరసయ్య, బినవే ని మల్లేశం అధిక సంఖ్యలో మత్స్యకారులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మహిళాశక్తికి, బహుజన ధీరత్వానికి ప్రతీక చాకలి ఐలమ్మ...

అక్షరవిజేత, దేవరకొండ టౌన్ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చాకలి ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు.భూస్వాములపై గర్జించిన చాకలి ఐలమ్మనల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం దేవరకొండ పట్టణంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలలో పాల్గొని ఆమె విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.భూస్వాములపై గర్జించిన %-%సివంగి%-%చాకలి ఐలమ్మ అని ఆయన అన్నారు.తెలంగాణ వీరవనిత,ఆధునిక సమాజ స్థాపనకు నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి,దేశ్ ముఖ్,రజాకార్ల అరాచకాలపై ఎదురుతిరిగిన ధీశాలి, తెలంగాణ రైతాంగ విప్లవ స్ఫూర్తి ప్రదాత స్వర్గీయ చాకలి ఐలమ్మ అని అన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చాకలి ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు అని గుర్తు చేశారు.ఆధిపత్య వాదం ఎక్కు పెట్టిన ఆయుధం, అన్యాయాన్ని నిలదీసిన వీరవనిత, వివక్షత పై చైతన్య పోరాడిన యోధురాలు అని ఆయన తెలిపారు.దొరతనము ఎదిరించి వీరత్వం, భూస్వాములపై గర్జించిన సివంగి అని కొనియాడారు.ఆకలికి అతి చేరువైన చాకలి కులంలో పుట్టి చీమల శతక చేతి వృత్తి దారులు అరిగొస పడుతున్న కాలంలో భూస్వాములు పటేళ్లు పట్వారీల కాళ్ల కింద నలిగిపోతున్న వర్గాల కు పోరాట మార్గం చూపిన ఆశాదీపం అని,ప్రతి ఒక్కరు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో దేశంలో,



రాష్ట్రంలో జరుగుతున్నటువంటి ఆడ పిల్లల మీద అత్యాచారాలను ప్రతిఘటించాలని అన్నారు.ప్రతి ఆడబిడ్డ చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు.చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర ను గ్రంథాలయాల్లో పాఠ్యపుస్తకాలు ప్రవేశపెట్టి ప్రచారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ,బిఆర్ఎస్ నాయకులు బాబా,చంద్రమౌళి, యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు పొట్ట మధు,మండల అధ్యక్షుడు జెల్ల రేణు గౌడ్,ఇలియస్ పటేల్,ఆఫ్రోజ్,మేడం రాములు,వాడిత్య బాలు,గండూరి లక్ష్మణ్,%ాఖ%. జమిర్ బాబా,పగిడిమర్రి సతీష్,లెండల లక్ష్మీకాంత్,లోకేష్,శివ,తదితరులు ఉన్నారు.

## తీగుల్ ప్రాథమిక కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన . డాక్టర్ ఆనంద్

అక్షర విజేత గజ్వేల్: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈరోజు డాక్టర్ ఆనంద్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎమ్ హెచ్ ఎన్ తీగుల్ ప్రాథమిక కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు . వారు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది అందిస్తున్న సేవల పైన సమీక్షిస్తూ, సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసీస్టోర్ ను సందర్శించి అన్ని రకాల మందులను అందుబాటులో



ఉంచుకోవాలని తెలిపారు. ల్యాబ్ ను పరిశీలించి అన్ని రకాల టెస్టులు టీ హబ్ ద్వారా ప్రజలకు అందేటట్లు బ్లడ్ శాంపిల్స్ ను టీ హబ్ కు పంపించాలని, రిపోర్ట్స్ వెంటనే ప్రజలకు అందజేయాలని ఆదేశించారు .సీజనల్ వ్యాధులకు సంబంధించి రాపిడ్ టెస్ట్ కిట్లను అందుబాటులో ఉంచుకొని టెస్టులు నిర్వహించాలని ఆదేశించారు.వర్షాకాలంలో సంక్రమించే కీటక జనిత వ్యాధులైన డెంగ్యూ ,మలేరియా, చికెన్ గున్యా, బోదకాలు, మెదడు వాపు నివారణకు చర్యలు చేపట్టాలని, దోమలు వృద్ధి చెందకుండా గ్రామ గ్రామాన డ్రైడే పాటించాలని, నీటి నిలువ పాత్రలను నిర్మూలించాలని ప్రతిరోజు ఫీవర్ సర్వే నిర్వహించాలని ఒకవేళ ఎవరైనా జ్వరపీడుతులు ఉన్నట్లయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స అందించాలని ప్రజలకు అవగాహన కలిగించాలని. దోమల నివారణకై లార్వాల నిర్మూలనకు, దోమల నిర్మూలనకు, మందులను పిచికారి చేయాలని అన్ని గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా పంచాయతీరాజ్ శాఖ వారి సహకారంతో నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా నీరు కలుషితము కావడం వల్ల ప్రబలే టైఫాయిడ్, నీళ్ల విరేచనాలు వంటి వ్యాధులను నివారించేందుకు పరిశుభ్రమైన నీటిని తీసుకోనేట్లు ప్రజలకు అవగాహన కలిగించాలని ఆదేశించారు.ప్రజలందరూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అవసరమైన చికిత్సలు పొందాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని, వెంటనే సేవలకి సంబంధించిన వివరాలను జిల్లాకు అందజేయాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నివారణతో పాటు రోజు అందించే గర్భిణీ సంరక్షణ సేవలు, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం ,అసంక్రమిక వ్యాధుల నివారణ కార్యక్రమాలు తో పాటు అన్ని ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అఖిల, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అక్షర విజేత

## పర్వతారోహకుడిని అభినందించిన ఎమ్మెల్యే, కలెక్టర్, సీపీ

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : పర్వతారోహణ పట్ల అభిరుచిని పెంపొందించుకుని ప్రపంచ ప్రఖ్యాత




పర్వతాలను అధిరోహిస్తున్న నిజామాబాద్ జిల్లా నవీపేట మండలం నాళేశ్వర్ గ్రామానికి చెందిన ఏ.మారుతిని మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్ అభినందించి శాలువాలతో సత్కరించారు. ఎవరెస్టు పర్వతాన్ని అధిరోహించేందుకు సమాయత్తమైంది మారుతి, ఇప్పటికే కిలిమంజారో పర్వతాన్ని, రష్యాలోని అత్యంత ఎత్తైన ఎల్బ్రోస్ పర్వతాలను అధిరోహించడం ఎంతో గొప్ప విషయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. జిల్లాకు, రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తెస్తున్న మారుతి ఎవరెస్టు అధిరోహణ లక్ష్యాన్ని సైతం సాధించాలని ఆకాంక్షించారు. పర్వతారోహకుడు మారుతికి అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని అన్నారు.

## అభయ యాప్ పై ఆటో డ్రైవర్లకు అవగాహన

గజ్వేల్ సీఐ సైదా

అక్షర విజేత గజ్వేల్ :గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఉన్న ఆటో డ్రైవర్లకు ఓనర్లకు అభయ యాప్ గురించి పోలీస్ స్టేషన్ ఆవరణలో కల్పించడం జరిగింది. ప్రతి ఆటో డ్రైవర్లు స్టిక్కర్స్ వేసుకోవాలని స్థానిక ట్రాఫిక్



పోలీస్ స్టేషన్ లో సిఐ సైదా సంప్రదించి. ఆర్ సి. ఫొటోస్ డ్రైవింగ్ లైసెన్స్ . ఆధార్ కార్డు.సమర్పిస్తే క్యూఆర్ కోడ్ సంబంధించి మేమే రూపొందిస్తామని ప్రతి ఒక్క ఆటో డ్రైవర్. ఓనర్ ఈ విధానాన్ని తప్పక పాటించాలని మై సేఫ్ ఆటో అంటే మీతో పాటు ఆటోలో ప్రయాణం చేస్తున్నవారు కూడా క్షేమంగా ఉండేటట్టు ఈ యొక్క యాప్ నిర్మించబడుతుంది కాబట్టి డ్రైవర్లు అందరూ దీనిని పాటించాలని గజ్వేల్ సిఐ సైదా కోరారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండలంలోని ఆటో డ్రైవర్లు ఓనర్లు పాల్గొన్నారు.

## ముక్త్యాల బ్రాంచ్ కాలువకు నీరు విడుదల చేయాలి

కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నెం పాపిరెడ్డి

అక్షరవిజేత కోదాడ. ముక్త్యాల బ్రాంచ్ పరిధిలోని హుజూర్నగర్ కోదాడ నియోజకవర్గాలలో వరి నాట్లు పూర్తికాలేదు కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా లేక




వరినాట్లు ఆగుతున్నవి తక్షణమే విద్యుత్తు కూడా పునరుద్ధరణ చేసేందుకు విధిగా కృషి చేయాలని కోరుతూ నార్లు ముదిరిపోతున్నవి కావున తక్షణమే నీటి విడుదల చేసేందుకు చొరవ తీసుకొని రెండు నియోజకవర్గ పరిధిలో వరి నాట్లు పూర్తయ్యేందుకు కృషి చేయాలని అట్లాగే రామచంద్రపురం వద్ద సాగర్ కెనాల్కు పడిన గండిని వెంటనే మరమ్మతులు పూర్తి చేసి ఎడమ కాలువకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేయాలని దాదాపుగా 30% పరినట్లు పూర్తికాలేదు నార్లు ముదిరిపోయి దిగుబడి తగ్గే అవకాశం ఉన్నందున కాలువ పనులను తక్షణమే పూర్తి చేసే విధంగా నీటి శాఖ మాత్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ తీసుకొని నీటి విడుదల చేయాలని కౌలు రైతు సంఘం పక్షాన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము

## ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలి

-ఏర్పాట్లపై అధికారులతో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమీక్ష

-శోభాయాత్ర మార్గాన్ని పరిశీలించిన కలెక్టర్, సీపీ

-అపశృతులకు తావులేకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశం

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ గణేష్ నిమజ్జనోత్సవం జరుపుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపునిచ్చారు. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ మంగళవారం వినాయక శోభాయాత్ర కొనసాగే మార్గాన్ని పరిశీలించారు. అంతకుముందు పోలీస్ కమిషనరేట్ లో ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి కలెక్టర్, సీ.పీ, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ లతో కలిసి సంబంధిత అధికారులతో వినాయనక నిమజ్జనోత్సవ ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, అధికారులకు పలు సూచనలు చేశారు. ఎలాంటి అపశ్రుతులు తావులేకుండా ఆనందోత్సాహాల నడుమ భక్తి శ్రద్ధలతో నిమజ్జనోత్సవం జరుపుకోవాలని ప్రజలను కోరారు. ఎలాంటి వదంతులను నమ్మవద్దని, పరస్పర సహకారంతో గణేష్ ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబీ వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని అన్నారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. నిజామాబాద్ తో పాటు బోధన్, ఆర్మూర్ పట్టణాలలో సైతం నిమజ్జన ఉత్సవం సాఫీగా జరిగేలా తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ వేడుకల సందర్భంగా ఎవరైనా అల్లర్లు సృష్టించేందుకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేందుకు ప్రయత్నించే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పోలీసు అధికారులకు సూచించారు. ఈ మేరకు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, శోభాయాత్ర కొనసాగే మార్గాలలో సీ.సీ కెమెరా నిఘా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని సీ.పీ కల్మేశ్వర్ తెలిపారు. గతేడాదితో పోలిస్తే ఈసారి అదనంగా మరో 20 శాతం వరకు వినాయక ప్రతిమలు ప్రతిష్టించడం జరిగిందని, ఇందుకు అనుగుణంగా బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తామన్నారు. కాగా జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతం నుండి శోభాయాత్ర ప్రారంభం కానుండగా, భారీ విగ్రహాలను నిమజ్జనం చేసే యంచ శివారులోని బాసర బ్రిడ్జి వరకు గల మార్గాన్నికలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, సీ.పీ కల్మేశ్వర్ పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా అక్కడక్కడా చెడిపోయి ఉన్న రోడ్డును యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శోభాయాత్రకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రోడ్లకు ఇరువైపులా అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను పైకి భిగించాలని సూచించారు. జానకంపేట్ రైల్వే క్రాసింగ్




మీదుగా ఎనిమిది అడుగులకు పైబడి ఎత్తు కలిగిన విగ్రహాలను తరలించే వీలు లేకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గంగా నందిపేట మండలంలోని ఉమ్మెడ గోదావరి పరీవాహక ప్రాంతాన్ని పరిశీలించారు. భారీ విగ్రహాల నిమజ్జనం కోసం క్రేన్లను అందుబాటులో ఉంచాలని, తగిన లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిమజ్జనోత్సవంలో ఏ చిన్న ప్రమాదానికి కూడా ఆస్కారం లేకుండా ముందు జాగ్రత్త చర్యలన్నీ చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా బాసర బ్రిడ్జి వద్ద కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ, వినాయక నిమజ్జన శోభాయాత్రకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ శోభాయాత్ర నిర్వహించుకోవాలని హితవు పలికారు. ప్రధానంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా, నీటిలో మునిగి గల్లంతు కావడం, రోడ్డు ప్రమాదాలకు గురి కావడం వంటి ఘటనలు ఎక్కువగా జరిగేందుకు ఆస్కారం ఉన్నందున అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పోలీస్, ఫైర్, ఆర్ అండ్ బీ, ట్రాన్స్కో, పంచాయతీరాజ్, ఫిషరీస్ తదితర శాఖలన్నీ సమన్వయంతో పని చేస్తున్నాయని తెలిపారు. జానకంపేట్ రైల్వే క్రాసింగ్ వద్ద హై వోల్టేజ్ విద్యుత్ లైన్ ఉన్నందున ఎనిమిది అడుగుల కంటే ఎక్కువ ఎత్తు కలిగిన భారీ విగ్రహాలను ప్రత్యామ్నాయ మార్గం ద్వారా నిమజ్జనానికి తరలించాలని సూచించారు. ఈ మేరకు నందిపేట మండలం ఉమ్మెడ వద్ద కూడా నిమజ్జనానికి ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. బాసర బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వన్ వే విధానాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. పోలీసులతో సమన్వయం చేసుకుని, వారి సూచనలు పాటిస్తూ, నిర్దేశించిన మార్గం మీదుగా శోభాయాత్ర జరపాలని గణేష్ మండపాల నిర్వాహకులను కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, అదనపు డీసీపీ కోటేశ్వర్ రావు, మున్సిపల్, ఆర్ అండ్ బీ, అగ్నిమాపక, ఫిషరీస్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు ఉన్నారు.

## దేవరకొండ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం ...

అక్షరవిజేత, దేవరకొండ టౌన్దేవరకొండ నియోజకవర్గం లో ఉన్నటువంటి కొండమల్లేపల్లి,దేవరకొండ మండలంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులగా ఎన్నికైన ఉపాధ్యాయులకు దేవరకొండ పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శాల్వాతో సత్కరించి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాతృ నాయక్ , పంగనూరి లింగయ్య,రమణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... ఉపాధ్యాయ వృత్తి అనేది సమాజంలో బాధ్యత గౌరవంతో కూడిందని ప్రపంచానికి వెలుగు చూపే ఆశాజ్యోతి అని కొని ఆడారు. ఈ సందర్భంగా మేకల శ్రీనివాసులు, కర్నాటి శ్రీనివాసులు, రంగ నాయక్ , ఎస్. రవి, పగిడిమర్రి కవిత, జగదీశ్వర్ లను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చోల్లేటి భాస్కరాచారి,చేరుపల్లి జయలక్ష్మి,ఇరగ దిండ్ల కృష్ణ, గౌరోజు బ్రహ్మచారి,కోటేశ్వరరావు, మేదర్ సంఘం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి వేడుకలు..

అక్షరవిజేత, దేవరకొండ టౌన్దేవరకొండ పట్టణంలోని ఎంఆర్సి సెంటర్లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలుఘనంగా జరిగినాయి.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... చాకలి ఐలమ్మ తెలంగాణ వీరనారి చిట్యాల ఐలమ్మ గా పిలుస్తారు. నిజాం నిరంకుశత్వానికి బానిసత్వానికి ఎదిరించి భూ సమస్యలపై ఉద్యమించిన మహిళ నేటి యువత ఆమని ఆదర్శంగా తీసుకొని




సమాజం కోసం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మాతృ నాయక్ , చోల్లేటి భాస్కరాచారి,పంగనూరి లింగయ్య, అంకం చంద్రమౌళి,చేరుపల్లి జయలక్ష్మి,ఇరగ దిండ్ల కృష్ణ, గౌరోజు బ్రహ్మచారి,కోటేశ్వరరావు, మేదర్ సంఘం వెంకటయ్య , సంతోష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత

# చాకలి ఐలమ్మకి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ధన్ పాల్



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వినాయక నగర్ విగ్రహాల పార్క్ వద్ద ఐలమ్మ విగ్రహానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు నిజాం నిరంకుశ పాలనలో దొరలు, భూస్వాములు, పెత్తందారులు బడుగు, బలహీన వర్గాల ప్రజలను వెట్టిచాకిరీ చేపిస్తు బానిసలుగా చూస్తున్న రోజుల్లో భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం దున్నేవాడిదే భూమి అంటు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా విస్నూర్ దేశ్ ముఖ్ ను ఎదిరించిన తెలంగాణ వీర వనిత సాకాలి ఐలమ్మ అని అన్నారు. రాణి రుద్రమ్మ పౌరుషన్నిపాలు పంచుకున్న ఓరుగల్లు ముద్దు బిడ్డ సాకాలి ఐలమ్మ ఆనాడు ఆమె పండించిన పంటను దొర గుండాలు అక్రమంగా తీసుకెళ్తుంటే ఎదురు తిరిగి గుండాలను తరిమి కొట్టిన ఆమె విజయం తెలంగాణలో భూ పోరాటానికి నాంది పలికెల చేసిందని అన్నారు. సాకాలి ఐలమ్మ స్ఫూర్తి నేటి మహిళా లోకానికి ఆదర్శమని ఆడది అంటే అభల కాదు, ఆది పరశక్తి అని రుజువు చేసిన దీర మహిళా సాకాలి ఐలమ్మ అని ఆడవాళ్లు అంటే వంటింటి కుందేళ్లు అనుకునే సమాజంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ మహిళా రిజర్వేషన్ బిల్ తెచ్చి యావత్ మహిళా లోకాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోయే లక్ష్యంతో బిజెపి పనిచేస్తుందని అన్నారు. నేటి మహిళలు సాకాలి ఐలమ్మ, రాణి రుద్రమ్మ, ఝాన్సీ రాణి లాంటి వీర వనితల పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అవరోదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిసి డెవలప్మెంట్ అధికారిణి స్రవంతి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్నాటి కార్తీక్, ఆనంద్, పవన్, కిరణ్, భూమేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై వుండాలి

**45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్**

**గండూరి జానకమ్మ వాటర్ ప్లాంట్ వద్ద గండూరి యువసేన గణేష్ ఉత్సవ కమిటి పదవ వార్షికోత్సవం**

**కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ ఆధ్వర్యంలో 3000 మందికి అన్నదాన కార్యక్రమం**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి గణేష్ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై వుండాలని 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ అన్నారు. విద్యానగర్ 45 వ వార్డులో లో గండూరి జానకమ్మ వాటర్ ప్లాంట్ వద్ద గండూరి యువసేన గణేష్ ఉత్సవ కమిటీ పదవ వార్షికోత్సవం సందర్భంగా కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి క్రపాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలలో భాగంగా నాలుగు చోట్ల తాము విగ్రహాలు నెలకొల్పి అన్నదానం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వార్డులో ఏడు చోట్ల జరుగుతున్న గణేష్ ఉత్సవాలలో ప్రతి రోజు ఉదయం పూజలు, హోమం, అభిషేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గణేష్ ఉత్సవాలలో అందరూ కలిసి మెలిసి ఎంతో సంతోషంగా వార్డు ప్రజలు పాల్గొనడం హర్షణీయమని అన్నారు. వాటర్ ప్లాంట్ వద్ద 3000మంది భక్తులకు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రముఖులు నూకల వెంకటరెడ్డి, పిశిక వీరయ్య, రాచకొండ శ్రీనివాస్, చెన్ను సుధాకర్ రెడ్డి, వాంకుడోతు వెంకన్న, కలకోట లక్ష్మయ్య, మీలా వంశి, వెంపటి శభరినాథ్, ముప్పారపు విద్యాసాగర్, తల్లాడ శేషగిరిరావు, తల్లాడ రామచంద్రయ్య, కొత్త శివ, బెజగం ఫణి, జూలకంటి నాగరాజు, యాదా కిరణ్, మంచాల శ్రీనివాస్, మిట్టపల్లి రమేష్, వంగవేటి రమేష్, మురారి శెట్టి జోగయ్య, సందీప్, భిక్షం, ఇస్మాయిల్, మహేష్, ఉపేందర్, పోకల శ్రీను, అనంతుల నవనీత, మేడిగ ఉమ, నల్లపాటి సునీత, తదితరులు పాల్గొన్నారు.



# రాజేంద్రనగర్ లో కాల్పుల కలకలం గంజాయి ముఠా అరెస్ట్

అక్షర విజేత రాజేంద్రనగర్రాజేంద్రనగర్ లో కాల్పులు కలకలం రేపింది గంజాయి తరలిస్తున్న ముఠాను పోలీసులు అడ్డుకున్నారు ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఓ గ్యాంగ్ ను వెంబడించి పట్టుకున్నారు ఎస్వోటీ పోలీసులు. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్లో వాహనాలు తనిఖీ చేస్తుండగానే పోలీసులని గన్తో బెదిరించడమే కాకుండా గాల్లోకి కాల్పులు జరిపి పారిపోవడానికి సిద్ధమైన గంజాయి గ్యాంగ్ కానీ వాళ్ల బెదిరింపులకు భయపడకుండా తూటాలకు దడవకుండా వెంటాడి వేటాడిన పోలీసులు మొత్తం గ్యాంగ్ ని అదుపులోకి తీసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి అక్రమ రవాణా చేస్తున్నారనే పక్కా సమాచారంతో మంగళవారం తెల్లవారుజామున రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్లో రాజేంద్రనగర్ ఎస్వోటీ పోలీసులు మాటు వేశారు. ఈ క్రమంలోనే గంజాయి తరలిస్తున్న రెండు కార్లను అడ్డగించారు. అయితే గంజాయి గ్యాంగ్ కారు దిగి గన్తో బెదిరించి గాల్లో కాల్పులు జరిపి పరారయ్యే ప్రయత్నం చేస్తుండగా ఎస్వోటీ పోలీసులు వెంబడించి ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. నిందితులు ఉత్తరప్రదేశ్, ఒడిస్సా రాష్ట్రాలకు చెందిన వారిగా పోలీసులు చెబుతున్నారు. అలాగే వారి వద్ద నుండి 200 కిలోల గంజాయి స్వాధీనం చేసుకోవడమే కాకుండా నిందితులు ఉపయోగించిన రెండు కార్లను సీజ్ చేసినట్లు ఎస్వోటీ పోలీసులు తెలిపారు.



# అంగన్వాడీ కేంద్రం లో పోషణ మహోత్సవం.

అక్షర విజేత బచ్చన్నపేట :బచ్చన్నపేట మండలంలోని కొడవటూర్ గ్రామం లోనీ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో డి డేబ్లు ఓ జయంతి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో లబ్ది దారులు అయినటువంటి గర్భిణీలు, బాలింతలకు పోషణ లోపం పై అవగాహన కల్పించడం జరిగింది. లబ్ది దారుల కోసం అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం పౌష్టికాహారం అందిస్తుంది అన్నారు.గర్భిణీలు పౌష్టికాహారం లాంటి ఆకుకూరలు,పాలు,గుడ్లు,కూరగాయలు,మాంసం వంటి సమతులిన ఆహారం తీసుకోవాలి అని తెలియజేశారు, అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ కార్యక్రమాలు చాలా బాగా జరుగుతున్నాయి అని కొనియాడారు మరియు పిల్లలతో కలిసి ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో డి డెబ్లు ఓ జయంతి, ఐ సి డి ఎస్ సీ డి పీ ఓ రమాదేవి, సూపర్ వైసర్ మనోహర, ఏం పీ పి ఎస్ హెచ్ ఎం రాజశ్రీ ,పంచాయతీ సెక్రటరీ రూప ,అంగన్వాడీ టీచర్స్ ప్రేమలక్ష్మి, శ్యామల,ఆశ వర్కర్ అనూష తదితరులు పాల్గొన్నారు.



# గణపతి మండపాలను దర్శించుకున్న ఎమ్మెల్యే



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : నగరంలోని హమాల్ వాడి గాంధీ గణేష్ మండలి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన హోమం అండ్ అన్నదానం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మ రక్షణకై యావత్ హిందూ సమాజం యువతి, యువకులు చిన్నారులంతా కలిసి భక్తి శ్రద్ధలతో గణపతి నవరాత్రులు నిర్వహించడం హిందువుగా గర్వించదగ్గ విషయమన్నారు. హిందువుల ఐక్యత ఈ తొమ్మిది రోజులే కాకుండా భవిష్యత్ లో హిందూ సమాజానికి, హిందూ ధర్మానికి ఎటువంటి ఆపద వచ్చిన హిందువులంత ఐక్యతతో జాయించాలన్నారు. హిందువులపై జరుగుతున్నా దాడులను దృష్టిలో పెట్టుకొని హిందువులంత ఏకం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, 35వ డివిజన్ కార్పొరేటర్ ఎర్రం సుదీర్, విక్కీ యాదవ్, ఎర్రం గంగాధర్, రంజిత్, బీజేపీ నాయకులు ఆనంద్, పవన్ ముందడ, హరీష్, బాబీసింగ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆకస్మిక తనిఖీ

అక్షర విజేత మల్యాల కొండగట్టుమల్యాల మండల




కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం రోజున ఆర్డీవో తో కలిసి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేసారు.పాఠశాలను మొత్తం సందర్శించి విద్యార్థుల స్థితిగతులను,వారికి కల్పిస్తున్న సదుపాయాలు వసతులను అడిగి తెలుసుకున్నారు.విద్యా ప్రమాణాలు,మౌళిక సదుపాయాల గురించి విద్యార్థులతో మాట్లాడారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారా లేదా అని విద్యార్థులతొ పాటు క్లాస్ రూమ్ లో కూర్చుని టీచర్ బోధనను అలాగే విద్యార్థులను కలెక్టర్ పరిశీలించారు.విద్యలో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం రానున్న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పాఠశాల ఆవరణ,చుట్టూ ప్రసారాలను పరిశీలించి ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పోలింగ్ సెంటర్ గా ఏర్పాటు చేయుటకు తగు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంటఆర్డీవో మధు సుధన్,జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్,తహసీల్దార్ మునీందర్,ఎంపిడిఓ స్వాతి,ఎంపీఓ ప్రవీణ్, పంచాయితీ కార్యదర్శి శ్రీకాంత్,విద్యాధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి పరీక్షలు

అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధికాగజ్ నగర్ పట్టణంలోని కిమ్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో మంగళవారం కొత్తపల్లి వెంకటలక్ష్మీ చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 40 మందికి కంటి పరీక్షలు నిర్వహించి వారిలో 19 మందికి శస్త్ర చికిత్స అవసరమని గుర్తించారు. వారికి లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి సహకారంతో ఉచితంగా ఆపరేషన్ లు చేయించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

అక్షర విజేత

## రోడ్డు మరమ్మతుల కొరకు అధికారులకు ఆదేశాలు ఇవ్వాలి

ఎమ్మెల్యేకు వినతిపత్రం

అక్షరవిజేత,చారకొండ:చారకొండ నుండి మర్రిపల్లి వరకు



రోడ్డు వరకు రోడ్డు గుంతల మయంగా, మరమ్మత్తుల కొరకు ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశాలు జారీచేయాలని మంగళవారం చారకొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అధ్యక్షులు జమ్మికింది బలరాం గౌడ్ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కు నీతి పత్రం ఇవ్వడం జరిగింది. చారకొండ రోడ్డు గుంతల మయంగా,వర్షం వస్తే వాహనాలకు ఇబ్బందిగా మారిందని,రవాణా అస్తవ్యస్థంగా మారిందని మండల ప్రజల రవాణా సౌకర్యం కొరకు రోడ్ అండ్ బిల్డింగ్ అధికారులకు రోడ్డు మరమ్మతులకు ఆదేశాలు జారీ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండె వెంకట్ గౌడ్, పాల్గొన్నారు.

## దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం

అందచేసిన మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్

ప్రార్థించే పెదవులకన్నా సహాయం చేసే చేతులు మిన్న సద్దాం..



అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్ హన్మకొండ జిల్లా వేలేరు గ్రామానికి చెందిన ఏదునూరి రాజయ్య"(రజక) మరణించగా సద్దాంహుస్సేన్ విషయం తెలుసుకొని వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి కుల సంఘ పెద్దల సమక్షంలో మృతుడి కుటుంబ సభ్యులకు దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది "భవిషత్తులో ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలను కుటుంబ సభ్యులకు అందచేస్తామని రాజయ్య కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారివెంట వేలేరు మండల యూత్ కాంగెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జెట్టి అరవింద్,దండబోయిన అనిల్, యువజన నాయకులు కూరపాటి శ్రీకాంత్, ముఖేష్ పూర్ణచందర్ శ్రీను,రంజిత్,చందు, సాంబరాజు, నరేందర్, సుమన్, నవీన్, రాజుకుమార్, శ్రీకాంత్, రమేష్,రాకేష్,రాజశేఖర్, సంపత్,రమేష్ కుల సంఘ పెద్దలు తదితరులు ఈ పరామర్శలో పాల్గొన్నారు.

## 40 మందికి ఉచితంగా కంటి పరీక్షలు

అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధికాగజ్ నగర్ పట్టణంలోని కిమ్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో మంగళవారం కొత్తపల్లి వెంకటలక్ష్మీ చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 40 మందికి కంటి పరీక్షలు నిర్వహించి వారిలో 19 మందికి శస్త్ర చికిత్స అవసరమని గుర్తించారు. వారికి లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి సహకారంతో ఉచితంగా ఆపరేషన్ లు చేయించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## మహిళలు చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలి

బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు



అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్ హన్మకొండజిల్లాలో అంబేద్కర్ జంక్షన్ వద్ద బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 39వ, వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ నిజాం సర్కారు అండతో రెచ్చిపోయిన భూస్వాములను, దోరల దేశ్ ముఖ్ లను, రాజకర్ల, పటేల్, పట్వారీల పెత్తనాన్ని, దౌర్జన్యాలను, అరాచకాలను ఎదిరించిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు.కాల్మోక్త బాంచన్ దొర అన్న చెతులే బందూకూలు చెతా బట్టి, భూస్వాముల, దోరల, దేశ్ ముఖ్ ల రాజకర్ల, పటేల్ పట్వారీల గుండెల్లో రైలు పరుగెత్తించింది చాకలి ఐలమ్మ.భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి, తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పి, మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన దీరవనిత, వీరనారి, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఇప్పటి మహిళలు స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల సంపత్ కుమార్, బీసీ మహిళ సంఘం అధ్యక్షురాలు మాడిశెట్టి అరుంధతి, బీసీ మహిళ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పద్మజదేవి, వనజ, బీసీ విద్యార్థి సంఘం కేయు ఇంచార్జి అరేగంటి నాగరాజు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు హరిప్రసాద్, డా.ఒడితల రాము, దాడి రమేష్ యాదవ్, పెరుమాండ్ల అనిల్, పంజాల మధు, గంధసిరి శ్రీనివాస్, విక్రమ్, కొడారి అనిల్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర గ్రంధాలయంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తాం.

జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



అక్షరవిజేత, నల్గొండ బ్యూరో:జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పాఠకులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం అయన జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులతో ముఖాముఖి మాట్లాడారు. గ్రంథాలయంలో సౌకర్యాలు ఎలా ఉన్నాయి.. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కాగా తాగునీటి సమస్య ఉందని, అలాగే టాయిలెట్స్ ను సరిగా శుభ్రం చేయటం లేదని, వర్షం వచ్చినప్పుడు వర్షపు నీరు లైబ్రరీ ఆవరణలోకి వస్తున్నదని, మట్టి పోయించాలని, అలాగే లైబ్రరీ సమయాన్ని రాత్రి 10 గంటల వరకు పొడిగించాలని, ర్యాక్ లు కావాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు.ఇందుకు స్పందించిన జిల్లా కలెక్టర్ రెండు రోజుల్లో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని , అలాగే టాయిలెట్స్ ను ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా పారిశుధ్య సిబ్బందిని తక్షణమే నియమించాలని లైబ్రేరియన్ నాగయ్య ను ఆదేశించారు. పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు చదువుకునేందుకు వీలుగా లైబ్రరీని మహిళా అభ్యర్థులకు రాత్రి 9 వరకు, పురుష అభ్యర్థులకు 10 గంటల వరకు పొడిగించాలని ఆదేశించారు. అంతే కాకుండా లైబ్రరీకి తక్షణమే 20 ర్యాక్ లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వర్షపు నీరు రాకుండా మట్టి పోయించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మహిళ, పురుష అభ్యర్థుల విభాగాలలో మాట్లాడుతూ పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులందరూ రాష్ట్రస్థాయి పోటీని ఎదుర్కొనే విధంగా తయారు కావాలని, పరీక్షలో ఒక్క మార్కు తగ్గినా ర్యాంకు తగ్గిపోతుందని చెప్పారు. చదవడం తో పాటు చదివిందంతా ప్రాక్టీస్ చేయాలని, అంతేకాక పూర్తి శక్తి మేరకు చదవాలని, ఎలాగైనా ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో చదివితే తప్పనిసరిగా విజయం సాధిస్తారని అన్నారు. ఈ సందర్భంగా పోటీ పరీక్షలను విజయవంతంగా రాసి ఉద్యోగం సాధించేందుకు అవసరమయ్యే మెలకువలను ఆయన అభ్యర్థులకు తెలియజేశారు. పోటీ పరీక్షల్లో షార్ట్ కట్స్ ఉండవని, కష్టపడి చదవడం ఒక్కటే చేయాలని అన్నారు. ఇతర విషయాలపై దృష్టి పెట్టకుండా, చదువు పైన మాత్రమే ఏకాగ్రత పెడితే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చు అని అన్నారు. కాగా కొంతమంది అభ్యర్థులు లైబ్రరీ సెక్రటరీ, సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, సిబ్బంది దురుసు ప్రవర్తనను మానుకోవాలని, మరోసారి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైటింగ్ ప్యాడ్స్ కావాలన్న అభ్యర్థుల కోరిక మేరకు మహిళలకు 50, పురుషులకు 50 మొత్తం 100 రైటింగ్ ప్యాడ్స్ ను వెంటనే ఏర్పాటు చేయాలని సీసీ ని ఆదేశించారు. లైబ్రరీకి వచ్చే పాఠకులతో పాటు పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు లైబ్రరీని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు.

## నేరాల నియంత్రణ, వేగవంత దర్యాప్తులో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయి

ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :- కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 – చింతల్ డివిజన్ శ్రీనివాస్ నగర్ లో నూతనంగా ఏర్పాటుచేసిన 32 కెమెరాలను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నేరాల నియంత్రణ, నేరాల వేగవంత దర్యాప్తులో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో శ్రీనివాస్ నగర్ సేఫ్ కాలనీగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల ఎస్సై ఆంజనేయులు, సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీ, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, నాయకులు, మక్సూద్ అలీ, కెపి.వెంకటేష్ గౌడ్, బస్వరాజ్, ప్రకాష్, శేఖర్ రావ్, వహీద్, ప్రభాకర్ గుప్త, షౌకత్, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సంఘం అధ్యక్షులు నర్సింగ్ రావ్, సభ్యులు శంకర్, నాగబాబు, శ్రీహరి, రమణయ్య, గోపాల్, ప్రదీప్, గోపి, పండరి బాబు, ఎం.రఘు, కుమార్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు స్వప్న, విజయలక్ష్మి, స్వర్ణలత రెడ్డి, జ్యోతి ప్రభ, జ్యోతి, శాంత, శోభ, నిర్మలమ్మ, మౌనిక, కుమారి, యాదమ్మ, కవిత పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ కు గురై వ్యక్తి మృతి

అక్షరవిజేత,పాపన్నపేటపొలం వద్ద విద్యుత్ షాక్ గురై చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పాపన్నపేట మండల పరిధిలోని పొడిచన్ పల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు... పొడిచన్ పల్లి గ్రామానికి చెందిన నార్లపల్లి ప్రభు (27) మిషన్ భగీరథ పంపు ఆపరేటర్ గా పనిచేస్తున్నాడు. గత నెల 25న సాయంత్రం పొలం వద్దకు వెళ్లాడు. పొలంలో ఉన్న మోటారును రిపేర్ చేస్తుండగా కరెంట్ షాక్ కు గురయ్యాడు. అక్కడే ఉన్న స్థానికులు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించడంతో వారు అక్కడికి చేరుకొని చికిత్స నిమిత్తం మెదక్ లోని ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు.అక్కడి నుండి గాంధీకి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత మృతి చెందాడు. మృతుని తండ్రి ముత్తయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

అక్షర విజేత

# సెంట్రలైజడ్ కిచెన్ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి

**ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్**



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:**-మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుచు మంగళవారం జిల్లా కలెక్టర్ కు జిల్లా విద్యాశాఖ అధికారి పీ. అశోక్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు.కనీస వేతనం రూ.26,000/- ఇవ్వాలని,గత 25 సంవత్సరాల నుండి సుమారుగా 54,000 మంది మధ్యాహ్నం భోజనం కార్మికులు చాలీచాలని వేతనాలు తీసుకుంటూ స్కూల్ పిల్లలకు పౌష్టిక ఆహారం అందించడంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని,కానీ ప్రభుత్వం వీరందరినీ శ్రమ దోపిడీకి గురిచేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వంట కార్మికులకు ఉద్యోగ భద్రత కోసం జీవోను విడుదల చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఈఎస్ఐ,పీఎఫ్,బోనస్,ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన రూ.10000/- వేతనం చెల్లించే విధంగా జీవో విడుదల చేయాలని అన్నారు,మెనూ చార్జీలు రూ.25/- ఇవ్వాలని,కోడిగుడ్డు,గ్యాస్,వంట సరుకులు ప్రభుత్వమే ఇవ్వాలని,పెండింగులో ఉన్న బిల్లులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టి.దివాకర్ మధ్యాహ్నం భోజన పథకం వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు కాంతమ్మ,ప్రధాన కార్యదర్శి బుజ్జమ్మ,ఉపాధ్యక్షురాలు విజయ లక్ష్మి, కోశాధికారి ఆశక్కతో పాటు మధ్యాహ్న భోజనం కార్మికులు పాల్గొన్నారు

# గణేష్ నవరాత్రులను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**మండప నిర్వహకులకు పలు సూచనలు**

**చొప్పదండి సీఐ ప్రకాష్ గౌడ్**



**అక్షరవిజేత,చొప్పదండి:**చొప్పదండి పట్టణ మండల గ్రామాల లో ఏర్పాటు చేసిన వినాయక చవితి సందర్భంగా వినాయక మండపాల వద్ద తగు జాగ్రత్తలు పాటించవలసిందిగా నిర్వాహకులకు కొన్ని సూచనలు పాటించాలి అని చొప్పదండి సిఐ ప్రకాష్ గౌడ్ నిర్వాహకులకు సూచించారు అవి వినాయక మండపానికి దగ్గరలో విద్యుత్తు సరఫరా చేసే వైర్లు ఉంటాయి కనుక వర్షం పడుతున్నప్పుడు ఇనుప పైపులు మండపాలకు ఉంటే కరెంట్ షాక్ కొట్టే అవకాశం ఉన్నందున ముందుగానే చెక్ చేసుకుని జాగ్రత్తలు తీసుకుంటూ మండపలను మెయింటైన్ చేయాలని చెప్పారు అదేవిధంగా మండపాలకు వచ్చే స్త్రీలు యువతులు చిన్నపిల్లలు ఇబ్బందులు పడకుండా భక్తిశ్రద్ధలతో వినాయకుడికి పూజలు సమర్పించే వాతావరణాన్ని కల్పించాలని తెలిపారు నిమజ్జనం సమయంలో విగ్రహాలను ఊరే ఊరేగింపుగా తీసుకెళ్లే సమయంలో దారి మధ్యలో విద్యుత్ వైర్లకు తగిలే ప్రమాదం ఉన్నంతన తగిన జాగ్రత్తలు పాటించాలి మరియు కాలువలు చెరువుల వద్ద నిమజ్జనం చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటిస్తూ చేయాలని ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు ఈ కార్యక్రమం లో చొప్పదండి ఎస్ ఐ అనుష పోలీస్ సిబ్బంది,వినాయక మండపాలు నిర్వాహకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# రజాకార్లను తరిమికొట్టిన వీరవణిత ఐలమ్మ

**ప్రజా పోరాటాలకు స్ఫూర్తిదాయకం**

**పాపన్నపేటలో ఐలమ్మకు ఘన నివాళులు**

**అక్షరవిజేత,పాపన్నపేట**మెరిసే విప్లవ ధృవతార... దొరల పెత్తనాన్ని ఎదిరించిన ధీశాలి,, రజాకార్లను తరిమికొట్టిన వీర వనిత చాకలి ఐలమ్మ అని, ప్రజాపోరాటాలకు స్ఫూర్తిదాయకమని, పాపన్నపేట ఎస్ఐ సార శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్, మాజీ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్, పలువురు నేతలు చేసిన ఉద్యమపోరాటాలను గుర్తు చేస్తూ,సేవలను శ్లాఘించారు. ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మండలం కేంద్రమైన పాపన్నపేటలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటానికి దారి చూపిన వీరమాత అన్నారు. సాయిధ పోరాటానికి భూ సమస్య ప్రధాన వేదిక కాగ, తొలి భూ పోరాటానికి నాంది పలికిందన్నారు. ఇతరులు ఆక్రమించిన భూమిపై ప్రతి ప్రతిఘటించి విజయం సాధించిందని పేర్కొన్నారు. ఆమె ధీర చరిత్ర ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీకొండ రాములు, శ్రీనివాస్ రెడ్డి,నరేందర్ గౌడ్,ప్రవీణ్,ప్రసాద్, అబేద్,రజక సంఘం నాయకులు వెంకటేశం,శ్రీకాంత్,కడారి ప్రభు, ఎం. వెంకటేశం,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# శివాజీ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**అక్షర విజేత, మోర్తాడ్ :** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత నాలుగు సంవత్సరాల నుంచి శివాజీ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి వీరికి దాతలు, గ్రామ ప్రజలు అండగా నిలుస్తూ శివాజీ యూత్ సభ్యులను ప్రోత్సహిస్తూ వారికి కావలసిన సాయ సహకారాలను అందిస్తున్నారు. అందుకే వీరు గణేష్ ఉత్సవాలను పది రోజుల పాటు ప్రతిరోజు సాయంత్రం నిత్య పూజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. శివాజీ యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా మాకు అండగా నిలిచి సాయ సహకారాలను అందించిన దాతలకు, గ్రామ ప్రజలకు అందరికీ పేరుపేరునా శివాజీ యూత్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ సభ్యులు లక్కారం శ్రావణ్, గోజూరు హర్షవర్ధన్, లక్కారం అభిరామ్, కొండ వరుణ్, ఆకుల అజయ్, గోజురు రవి, మల్యాల తేజ, ఆకుల మని, లక్కారం బన్నీ, తూర్పు రాహుల్, చిట్యాల సజయ్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ పోరాట అస్తిత్వం చాకలి ఐలమ్మ..



**శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్**

**అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్** బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిపారు అనంతరం చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు.వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలుపీడిత వర్గాల ప్రతీక,అన్యాయాన్ని ఎదురించిన వీరవనిత అని కొనియాడారు,భూ స్వాములు, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయురాలు,కేసీఆర్ హయాంలో నాటి తెలంగాణ ప్రభుత్వం మహనీయులను గుర్తించింది, జయంతులను, వర్ధంతులను అధికారికంగా నిర్వహించిందాని తెలిపారు,మన అస్తిత్వానికి మనం ఇచ్చే సముచిత గౌరవం అంటే ఐలమ్మ విగ్రహాలను ప్రతిష్టించడం,కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమానికి, ఉద్యమ చరిత్ర విశ్వ వ్యాప్తం అయిందన్నారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సోదా కిరణ్, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ గా ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

**అక్షరవిజేత కోదాడ** ,తెలంగాణ రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ గా నియమితులైన కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి కి కోదాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావెళ్ల కృష్ణారావు పూల బొకేతో శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనునిత్యం కోదాడ నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తు లక్షల కోట్ల రూపాయలు నిధులతో కోదాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ నీతి నిజాయితీగా మచ్చలేని నాయకురాలుగా నియోజకవర్గ ప్రజలను కాపాడుతున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో వేమూరి విద్యాసాగర్ తదితరులు ఉన్నారు



# యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**

కాగజ్ నగర్ లోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజాహిత బ్రహ్మకుమారి ఈశ్వరియ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నషా ముక్త అభియాన్ ర్యాలీ నిర్వహించారు. సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. యువత వ్యసనాలకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. బ్రహ్మకుమారి సభ్యులు, తదితరులు ఉన్నారు.



అక్షర విజేత

# పార్టీ బలోపేతం కోసమే సభ్యత్వ నమోదు

–కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** పోలింగ్ బూత్ నుంచి పార్టీని మరింత బలోపేతం కోసమే సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం బిజెపి నిజామాబాద్ జిల్లా సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవం బిజెపి జిల్లా అధ్యక్షులు అధ్యక్షతన నిఖిల్ సాయి హోటల్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగాగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, అతిథులుగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి దేశంలో సిద్ధాంతాలు, నైతిక విలువలున్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని, బిజెపి పార్టీలో అతి సామాన్య కార్యకర్త కూడా దేశంకోసం చిత్తశుద్ధితో కృషిచేస్తే ఏ స్థాయికి వెళతారో అటల్ జీ, మోదీజీ అందుకు పెద్ద ఉదాహరణ అన్నారు. ఎటువంటి సిద్ధాంతం లేని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ఇక్కడున్నటువంటి కమ్యూనిస్టు పార్టీలు చైనాలో ఉన్నటువంటి కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలను అవలంబిస్తుందని వీరికంటూ ఎటువంటి సిద్ధాంతాలు లేవని విమర్శించారు. ప్రాంతీయ పార్టీలో అయితే ఏటువంటి సిద్ధాంతం లేకుండా ఒక కుటుంబ పార్టీ లాగా చలామణి అవుతున్నాయన్నారు. బిజెపి సిద్ధాంతం సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అని, ప్రస్తుతం మోదీ నాయకత్వంలో దేశం ఎంతో అభివృద్ధి చెందుతోందన్నారు. మన జిల్లా నుంచి మోదీకి మద్దతు తెలపాల్సిన అవసరం ఉందని, స్వచ్ఛందంగా ఇప్పటివరకు 30వేల మంది ముందుకొచ్చి సభ్యత్వం తీసుకోవడం హర్షణీయమఅన్నారు. నిజామాబాద్ లో ఉన్న డాక్టర్లు, అడ్వకేట్లు, విద్యావేత్తలు అనేకమంది సభ్యత్వం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లోక భూపతి రెడ్డి, పుప్పల శివరాజ్ కుమార్, పోతన్ కార్ లక్ష్మీనారాయణ, గోపిడి స్రవంతి రెడ్డి, బిఆర్ శివ ప్రసాద్, కంచెట్టి గంగాధర్, జిల్లా పదాధికారులు, అసెంబ్లీ కన్వీనర్లు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:**–ఘనంగా చాకలి ఐలమ్మ వేడుకలను రెబ్బెన మండలం తాసిల్దార్ కార్యాలయంలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం తహసిల్దార్ రామ్మోహన్ రావు మాట్లాడుతూ భూమి ,కోసం భుక్తి ,కోసం ఎన్నో పోరాటాలు చేసిన విర వనిత అని అన్నారు తెలంగాణ సాయుధ పోరాటంలో రజాకార్లను ఎదిరించి నిలబడ్డ వీర మహిళ ఎన్నో గొప్ప త్యాగాలను తెలంగాణ కు అందించింది అని అన్నారు ఆమె పోరాట స్ఫూర్తిని లక్ష్యంగా చేసుకుంటూ ముందుకు పోవాలని దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కడతల మల్లయ్య, తక్కలపల్లి మాజీ ఎంపిటిసి సంఘం శ్రీనివాస్, రజక మండల నాయకులు రామడుగుల శంకర్ డిప్యూటీ తాసిల్దార్ వరలక్ష్మి, మండల రెవెన్యూ ఆఫీసర్ ప్రేమ్ కిరణ్, రోళ్ళపాడుమాజీ ఉప సర్పంచ్ కొడిపే వెంకటేష్ రెబ్బెన మాజీ ఉపసర్పంచ్ శ్రీధర్ బీఆర్ఎస్ మండల నాయకులు జుముడి ఆనంద్ వార్డ్ మెంబర్ గోగర్ల రాజేష్ ఏర్గటి రామన్న లవద్య ప్రేమ్ కుమార్ మహేష్ మరియు తహసిల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బీసీలు ఉద్యమాలకు సిద్ధం కావాలి



**అక్షర విజేత, ఆర్మూర్ :** ఉద్యమాలకు బీసీలు సిద్ధం కావాలని రాజ్యసభ సభ్యుడు బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని ఎంఆర్ గార్డెన్ లో మంగళవారం చలో ఆర్మూర్ బీసీ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యమాలతోనే రాజ్యాధికారం సాధ్యమవుతుందన్నారు. బీసీలంతా సంఘటితం కావాలన్నారు. బిసి కులగన నిర్వహించిన స్థానిక స్థలాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, బిసి జనసభ నేత ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నేత రాజారామ్ యాదవ్, టిడిపి జిల్లా అధ్యక్షుడు దేగం యాద గౌడ్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు కొండవీటి శ్యాంప్రసాద్, మోతే రామా గౌడ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక అన్నదానం

**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** భైంసా పట్టణం ఎపి నగర్ కాలోని లో జై హనుమాన్ యూత్ గణేష్ మండలి వద్ద అన్నదానం భండర కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చింత కుంట గ్రామానికి చెందిన బాబా(ముస్లిం) గణేష్ ఉత్సవాల్లో భాగంగా తన సొంత డబ్బులతో అన్నదానం చేశారు.మండలి నిర్వాహకులు సభ్యులు అతనికి శాలువాతో సన్మానం చేసి,అభినందించారు.కుల మత లకు అతీతంగా ఆయన చేసిన పనికి అందరికీ ఆదర్శం కావాలని ప్రతి ఒక్కరు సోదర భావంతో మెలగాలని భావించారు.ఇలాంటి అన్నదాన కార్యక్రమాలు గతంలో కూడా ఆయన చేయడం జరిగిందనీ గణేష్ మండప నిర్వాహకులు తెలిపారు.

# ఆర్టిఐ పి సి కార్యకర్తలను బెదిరింపులకు గురి చేస్తే ఊరుకునేదే లేదు

సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ఉపాధ్యక్షులు బిఏటి ఆంజనేయులు

**అక్షర విజేత చెన్నారావుపేట**చెన్నారావుపేట మండలంలోని కొంతమంది ప్రభుత్వ అధికారులు తమ ఆఫీసు పైన సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ సమాచారం కొరకు దరఖాస్తు చేస్తే ఆ అధికారి తప్పుడు సమాచారం ఇవ్వడం వలన పై అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది తప్పులు చేసే అధికారులు ఎవరైనా సరే లంచం తీసుకునే అధికారులు ఎవరైనా సరే వారిని చట్టం పరిధిలోనే శిక్షించే పనిలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఉంటుందని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు అన్నారు అవినీతి లేని సమాజ నిర్మాణం కోసం అహర్నిశలు కష్టపడే ఏకైక సంస్థ సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ అని అన్నారు ఏ అధికారి అయిన తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ కార్యకర్తలను బెదిరింపులకు ప్రలోభాలకు గురి చేసినట్లయితే కచ్చితంగా వారి పట్ల చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతూ ప్రభుత్వానికి అవినీతి అధికారుల చిట్టాను సేకరించి వారిని ఉద్యోగాల నుంచి తొలగించే వరకు కార్యాచరణ ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు కాట కుమారస్వామి ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షులు మల్లాడి వీర రెడ్డి జిల్లా కన్వీనర్ జిల్లా కన్వీనర్ మధ్యబోయిన రమేష్ నియోజకవర్గాల ఇంచార్జ్ జాటోతు యాకూబ్ చెన్నారావుపేట అధ్యక్షులు గోపి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షులు గూడపు అమరేందర్ ఉపాధ్యక్షులు మనుబోతుల శివకుమార్ మండల ప్రధాన కార్యదర్శినామిండ్ల రమేష్ యూత్ ప్రధాన కార్యదర్శి చేలకలపల్లి రాజు ఈరోజు ములుగు కలెక్టర్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం ద్వారా చిలకలపల్లి నరసింహా స్వామి పై సమాచార హక్కు చట్టం ద్వారా తన ఉద్యోగరీత్యా కేసులు ఏసీబీ దాడులు అని ప్రమోషన్లు జైలు జీవితం గడిపినప్పుడు అతనికి జీతం వచ్చిన రాలేదన్న విషయంపై చట్టం వేసి సమాచారాన్ని తీసుకునే కార్యచరణలు చేపట్టినారు

# బీసీ సంక్షేమ సంఘం అధ్వర్యంలో చాకలి ఐలమ్మ కు ఘన నివాళి



**అక్షర విజేత:చిగురుమామిడి :** బీసీ సంక్షేమ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో చిగురుమామిడి మండల కేంద్రములో తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని నిర్వహిస్తూ ఘన నివాలర్పించారు. చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాలర్పించారు.ఈ సందర్భంగా స్థానిక మాజీ జడ్పీటీసీ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర పుటల్లో మొక్కవోని ధైర్యానికి, సాహసానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని, ఆ వీర నారి ఆశయ సాధనకు తెలంగాణ సమాజం నడుం బిగించాలన్నారు. భూమి కోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం కొనసాగిన రణములో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని రగిల్చిన అగ్ని కణమని, ఎంతో మంది నారిమణులకు వీరత్వపు గోరుముద్దలు తినిపించిన విప్లవ నారిగా కీర్తించారు. దేశ్ ముఖుల, దొరల అఘాయిత్యాన్నీ, ఆరాచకత్వాన్ని, అత్యాచారాలను దునుమాడిన ధీర వనితయని అన్నారు.భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా బాంచెన్, నీ కాల్మొక్కుతా అనే బడుగు బలహీనులతో బందూకులు చేతబూని రజాకార్ల కోటలను కొల్లగొట్టి,దొరల ఘడీలను కూలగొట్టి నాగళ్లతో దున్నిన విప్లవ వనిత చాకలి ఐలమ్మ యని కొనియాడారు.భూ పోరాటానికి, సాయుధ పోరాటానికి ఊపిరిలూది, తన కుటుంబాన్ని, జీవితాన్ని ఫణంగా పెట్టిన చాకలి ఐలమ్మ ఎందరో వీర వణితలకు స్ఫూర్తిదాయకమన్నారు. చరిత్ర పుటల్లో మసకబారిన, ముసుగేసిన, మరుగున పడిన మరెందరో తెలంగాణ వీరులందరిని స్మరించుకుంటూ పౌరుషంతో, తెగువతో తెలంగాణ సమాజం ముందుకు సాగలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ నాయకులు చిట్టిమల్ల రవీందర్, సింగిల్ విండో డైరెక్టర్ ముద్రకోల రాజయ్య, నిలిగొండ దశరథం, కోనేటి రాములు,పూదరి వేణు, గూడెం కుమార్, అనువోజు బాలకృష్ణమాచారి, మూసాపూరి కనకయ్య, కత్తుల సమ్మయ్య, హుస్సేన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే:

**అక్షర విజేత,మానకొండూరు:**తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను మంగళవారం కేడీసీసీ బ్యాంకు చైర్మన్ కొండూరు రవీందర్ రావు తో కలిపి మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. అనంతరం రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ సంఘంలో నిర్వహిస్తున్న బ్యాంకు ను రైతులందరూ సద్వినియోగం చేసుకొని సంఘ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న రాణా ప్రతాప్ రెడ్డి

అక్షర విజేత నర్సంపేట నర్సంపేట పట్టణం వల్లబ్ నగర్ 3వ డివిజన్ లో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న లిభారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎఎ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మన దేశ అభివృద్ధి దిశగా వెళు తుంది అంటే అది మన దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ వల్లనే,అలాంటి నాయకునికి మద్దతుగా నిలిచి సభ్యత్వం పొంది, ప్రతి బూత్ లో బూత్ అధ్యక్షులు సభ్యత్వ కార్యక్రమాలు చేపట్టాలనీ అన్నారు మరియు నర్సంపేట నియోజకవర్గ ప్రతి కార్యకర్త భాధ్యతయుతంగా సభ్యత్వ నమోదులు చెయ్యాలని కోరారు,గత 10 సంవత్సరాల నుండి నరేంద్ర మోడీ పాలన చూసి ప్రజలందరూ సభ్యత్వం తీసుకోవాలన్నారు..ఈ కార్యక్రమంలో కాంటేస్టేడ్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు , నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహ రాములు , జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ , అజ్మీరా శ్రీను ఓబిసి మోర్చ రాష్ట్ర



అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు గారు, వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ గుప్తా పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి నర్సంపేట పట్టణ బిజెపి నాయకులు మరియు సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు,

# చాకలి ఐలమ్మ ఆశయాల సాధనకు కృషి చేయాలి

అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేనిదని గుర్తు చేశారు. నాటి కాలంలోనే దొరలు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసి తెలంగాణా పోరాటాల చరిత్రలో ఒక గొప్ప అధ్యయనాన్ని లిఖించిందని తెలిపారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలని అకాంక్షించారు. చాకలి ఐలమ్మ లాంటి వీర వనితల చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించాల్సిన భాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. పీఎం విశ్వకర్మ యోజన పథకంలో భాగంగా జిల్లాలో రజకులకు శిక్షణ కేంద్రాల ద్వారా భృతితో కూడిన శిక్షణను అందించి, గుర్తింపు పత్రాలను అందజేయడం జరుగుతుందని



తెలిపారు. అర్హులైన రజకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్, పరిశ్రమల శాఖ అధికారి నరసింహ రెడ్డి, కుల సంఘాల నాయకులు, సోంకేట పోశెట్టి. అధికారులు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై కారు దిగి హస్తం గూటికి చేరిన ఆకుల మైలారం నేతలు

**సీఎం రేవంత్ రెడ్డి పాలనపై తెలంగాణ ప్రజానీకానికి పూర్తి విశ్వాసం కేఎల్ఆర్**

అక్షర విజేత మహేశ్వరంసీఎం రేవంత్ రెడ్డి పాలన, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరుతున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ కందుకూరు మండలం ఆకులమైలారం గ్రామం నుంచి అనేక మంది యువకులు కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడు అండేకార్ సురేందర్ ఆధ్వర్యంలో తుక్కుగూడ మున్సిపాలిటీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... పాత, కొత్త వారికి సముచిత స్థానం ఇచ్చి గౌరవిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్ కాంగ్రెస్ తోనే ఉంటుందని... కారు షెడ్ కు, కమలం ఆకులు ఊడిపోవటం ఖాయమని జోస్యం చెప్పారు. ఫార్మా, మెట్రో, విద్య, వైద్య సదుపాయాలను కల్పించి నాల్గో నగరాన్ని తీర్చి దిద్దుతామని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గొరిగె రాజు రామ్ రెడ్డి, రావుల జంగయ్య, రావుల సురేష్, అర్చన రాజు, అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ యూనివర్సిటీ కి వెంటనే విసీనీ నియమించాలి

అక్షర విజేత, ఆర్మూర్ : తెలంగాణ విశ్వవిద్యాలయానికి నూతన వీసీ ని వెంటనే నియమించాలని యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కోర్సులను ప్రవేశపెట్టాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి కు క్యాంప్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ఏడాదిన్నర నుండి యూనివర్సిటీలో





రెగ్యులర్ విసి లేకపోవడం వలన విద్యార్థుల అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, మైగ్రేషన్ కాన్వకేషన్, మెమోలు అప్లై చేసుకున్న నెలలు గడిచిన ఇవ్వడం లేదని, దీనివలన విద్యార్థులు పై చదువులను, ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారని, బాలికలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి నూతనంగా మరో హాస్టల్ ను తొందరగా నిర్మించాలని, రెగ్యులర్ పోస్టులు భర్తీ చేయకపోవడం వలన యూనివర్సిటీలో బోధన కుంటుబడిపోయిందని, ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, హెల్త్ సెంటర్లో ఇద్దరు ఏఎన్ఎంలతోనే కొనసాగిస్తున్నారని రోగమస్తే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తుందని ఇందులో సిబ్బందిని వెంటనే భర్తీ చేయాలని, తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కోర్సులను ప్రవేశపెడితే జిల్లా విద్యార్థులకు, పక్కన ఉన్న జిల్లా విద్యార్థులకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ నాయకులు ప్రిన్స్, దేవిక, వంశీ, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఎలేటి మల్లికార్జున్ రెడ్డి జన్మదిన సందర్భంగా పండ్లు పంపిణీ



అక్షర విజేత, ఆర్మూర్ : బాల్కొండ నియోజకవర్గం భీంగల్ లో మంగళవారం భీంగల్ బీజేపీ పట్టణ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి జన్మదిన సందర్బంగా గుడిలో పూజలు నిర్వహించి పలు హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణీ చేసి, కేకు కట్టేసి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఇందులో పట్టణ అధ్యక్షులు యోగేశ్వర నర్సయ్య, బీజేవైఎం బాల్కొండ నియోజకవర్గం కన్వీనర్ కనికరం మధు, మూలగే మైపాల్, అరె రవీందర్, వెంకటేష్, నీలం, గంగాధర్, సంధ్య, రాజు, దయ, తోట గంగాధర్, ప్రవీణ్, లక్ష్మీనారాయణ, గణేష్ బండి, నరసయ్య నీలం, రమేష్ చారి, కిషన్, ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మక్క చేనులను ధ్వంసం చేసిన కోతులు



అక్షరవిజేత,గాంధారి:అరుకలం శ్రమించి పండించిన మక్క పంట చేనులను కోతులు ధ్వంసం చేస్తున్నాయని అడవి పందులు తో చాలా ఇబ్బంది పడుతున్నామని గుడిమెట్ గ్రామానికి చెందిన ఆర్ల శివాజీ అనే రైతు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు , ప్రజాప్రతినిధులు కోతుల నివారణ చర్యలు తీసుకోనీ , కోతుల బెడద నుండి పంట పొలాలను కాపాడాలని కోరారు.

# శివ సాయి గణేష్ మండలి వద్ద కుంకుమ పూజలు....

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-
ఆసిఫాబాద్ పట్టణంలోని సాయినివాడ లో ఏర్పాటు చేసిన శివ సాయి గణేష్ మండలి వద్ద మంగళవారం రోజున కుంకుమ పూజలు నిర్వహించారు అలాగే మండలి ఆధ్వర్యంలో గణేశునికి ప్రత్యేక పూజలు చేశారు నిర్వాహకులు మండపాన్ని అందంగా అలంకరించి గణేశున్ని లక్ష వస్త్రంతో అలంకరించారు అర్చకుడు మహేష్ ఆధ్వర్యంలో గణనాథునికి అభిషేకాలు నిర్వహించారు అనంతరం మండపంలో చేపట్టిన కుంకుమ పూజలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక

## మృతుని కుటుంబనికి ఆర్థికసాయం



**అక్షర విజేత గజ్వేల్ :** గజ్వేల్ నియోజకవర్గం లోని జైదాపూర్ మండలం పలుగుగడ్డ గ్రామములో వారం రోజుల క్రితం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చెక్కల పెద్ద రాజయ్య (55) అనారోగ్యంతో మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న బి ఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల అంజయ్య, కార్యకర్తలు కలిసి మృతుని కుటుంబాన్ని పరామర్శించి వారి ఖర్చుల నిమిత్తం 5000 రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ శ్రీపతి రాజేశ్వరి రవి, గ్రామ బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు లింగాల కనకయ్య, గ్రామ తాజా మాజీ వార్డు సభ్యులు, కనకయ్య, కో – ఆప్షన్ సభ్యులు నర్రా కనకయ్య, గువ్వ రమేష్, చెక్కల నర్సింలు, పిట్టల లక్ష్మన్,అరుముళ్ళ మైసయ్య, చెక్కల పెద్దులు, చెక్కల రమేష్, లోకుల స్వామి తన్నీరు నర్సింలు, లోకుల ప్రశాంత్, అరుముల్ల నరేష్, లోకుల సాయిరాం, నర్రా వెంకటేష్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఎలేటి మల్లికార్జున్ రెడ్డి జన్మదిన వేడుకలు



**అక్షర విజేత, మోర్తాడ్ :** భీంగల్ బీజేపీ పట్టణ ఆధ్వర్యంలో మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి జన్మదిన సందర్భంగా గుడిలో పూజలు నిర్వహించి, పలు హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణీ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు యోగేశ్వర నర్సయ్య, బీజేవైఎం బాల్కొండ నియోజకవర్గం కన్వీనర్ కనికరం మధు, మూలగే మైపాల్, అరె రవీందర్, వెంకటేష్, నీలం గంగాధర్, సంధ్య, రాజు, దయ, తోటగంగాధర్, ప్రవీణ్, లక్ష్మీనారాయణ, గణేష్, బండి నరసయ్య, నీలం రమేష్ చారి, కిషన్ ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఒప్పంద ప్రాతిపదికన వైద్యాధికారుల పోస్టుల భర్తీ.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం.

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:**-జాతీయ ఆరోగ్య పథకం నందు ఒప్పంద ప్రాతిపదికన మంజూరైన ప్రధానమంత్రి జన్ మన్ ఎం. ఎం. యు. యూనిట్ కొరకు ఖాళీగా ఉన్న వైద్యాధికారుల పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ ఆరోగ్య పథకం కింద 8 వైద్య అధికారుల పోస్టులను భర్తీ చేసేందుకు ఈ నెల 12వ తేదీన ముఖాముఖి పద్ధతిన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, అభ్యర్థులు ఎం. బి. బి. ఎస్. పూర్తి చేసి రాష్ట్ర వైద్య పరిషత్ లో రిజిస్టర్ చేయబడిన 6 నెలల సోనోలాజి కోర్సు పూర్తి చేసి ఉండాలని తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తుతో పాటు తమ నిజ ధృవపత్రాలు, గెజిటెడ్ అధికారితో సంతకం చేయబడిన ధ్రువపత్రాల నకలు ప్రతులతో ఈనెల 12వ తేదీన ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల లోపు జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని ఎఫ్.1 బ్లాక్ మొదటి అంతస్తులో రూమ్ నం.25 లో హాజరు కావాలని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

# విద్యార్థుల నైపుణ్యతకే పోటీలు

-బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ విద్యార్థుల నైపుణ్యతకే పోటీలేననీ మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం అంతర్ పాఠశాలల క్రీడా పోటీలు బాల్కొండలో ప్రారంభించారు. ఈ పోటీలలో బాల్కొండ మండలంలోని 32 పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. బాల్కొండలో విద్యను అభ్యసించి స్వయంకృషితో ఎదిగిన పారిశ్రామిక వేత్త ఏనుగు దయానంద్ రెడ్డి ఆర్థిక సహాయంతో ఈ పోటీలు నిర్వహించడం విశేషమని అలాగే నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో కోట్లాది రూపాయలతో క్రీడా పరికరాలతో పాటు ప్రతి పాఠశాలకు సైన్స్ పరికరాలు అందజేసిన దయానంద్ రెడ్డి సేవలను అభినందించారు. క్రీడా పోటీల ఆర్గనైజింగ్ కార్యదర్శి రాజ్ కుమార్ పోటీలు గురువారం రోజు వరకు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

అల్ల కొండ చరిత్ర చాలా గొప్పది...

అల్లకొండ ఊరు ఉద్భవం – అయిదు ఆలయాల ప్రసిద్ధి అనే పుస్తకాన్ని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి క్రీడా పోటీల సందర్భంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సృష్టిలో కవులు రచయితలు ఉన్నంత కాలం కవులు కళాకారులు రచించిన చరిత్రలే భావితరాలకు గుర్తుండిపోయే విధంగా నిలిచిపోతాయని, అల్లకొండ చరిత్ర భావి తరాలకు ఉపయోగపడే విజ్ఞానమని వివరించారు. ఒకనాటి అల్ల కొండ నేటి బాల్కొండ చరిత్రను పుస్తక రూపంలో రచించి నందుకు నా చిన్నప్పటి స్నేహితుడైన పుస్తక రచయిత నర్సింగ్ రావును ప్రముఖ పారిశ్రామిక వేత్త ఏనుగు దయానంద్ రెడ్డి అభినందించారు. పూర్వం అల్లకొండలో నిర్మించిన ఇంజనీరింగ్ విధానం గొప్పదని ఖిల్లా లోపల, బయట నిర్మాణాలన్ని "డ%శీ%గు సున్నంతో" నిర్మితమైనవే. పూర్వ కాలంలో ఇళ్ళల్లో కోడి గుడ్లు "అట్టేసర" "ఏసర" గంజి "గానుగల్లో " పోసి కోడి గుడ్లు వేసి దున్నపోతుతో లేదా ఎద్దులతో కట్టి తిప్పేవారనీ ఆ దంగు సున్నతో ఖిల్లాలో నిర్మితమై ఉన్నాయని అన్నారు. అప్పట్లోనే ఇప్పుడు ఉన్న సిమెంటు అనే కంటే 100 రేట్లు బలిష్టమై%శీ%ధని ఆనాటి కట్టడాలు ఇప్పటికీ మనకు కనిపిస్తూనే ఉన్నాయనీ దయానంద్ రెడ్డి వివరించారు.

# మహనీయుల సేవలు చిరస్మరణీయం...

జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:**-మానీయుల సేవలు చిరస్మరణీయమని వారి పోరాటాల స్ఫూర్తిని భావితరాలకు అందిద్దామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ దాసరి వేణు ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాల శాసనసభ్యులు కోవ లక్ష్మి, పాల్వాయి హరీష్ బాబు, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి, భూమికోసం, భుక్తి కోసం పోరాటం చేసిన ధైర్యశాలి వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. స్వాతంత్ర ఉద్యమం, తెలంగాణ సాయుధ తొలి దశ పోరాటంలో ఎందరో మహనీయుల కృషి ఉందని వారి పోరాట పటిమను ఆదర్శంగా తీసుకొని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి, జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, జిల్లాలో మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ జాగీర్దారులు, భూస్వాముల అణిచివేతను ఎదిరించి అణగారిన వర్గాల సంక్షేమం కోసం పోరాడిన చాకలి ఐలమ్మ అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. మహనీయులు ఆచరించి చూపిన మార్గాలను ఆచరించి వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని అన్నారు

ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సజీవన్, ఫ్యాక్స్ అధ్యక్షులు అలీబిన్ అహ్మద్ జిల్లా రజక సంఘం అధ్యక్షుడు కడతల మల్లయ్య, జ్యోతిబాపూలే సంఘం అధ్యక్షుడు శంకర్ రజక, వెనకబడిన తరగతుల సంఘాల నాయకులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## అధికారులంతా సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎటువంటి సమస్యలు లేకుండా అన్ని చర్యలు చేపట్టాలి

**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** కడెం మండలం కొత్త మద్దిపడగ గ్రామంలో పునరావాసితులైన మైసంపేట్, రాంపూర్ గ్రామాల ప్రజలకు అన్ని రకాల మౌళిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పునరావాస గ్రామాల ప్రజలకు కల్పిస్తున్న వసతులపై గ్రామస్తులు, అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పునరావాసం పొందిన ప్రజలకు కేటాయించిన వ్యవసాయ భూములను సాగుకు యోగ్యంగా చదునుగా మార్చాలని ఆదేశించారు. పనులకు సంబందించిన సమాచారాన్ని శాఖల వారీగా సమీక్షించారు. గ్రామంలో హై మస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్లు, డ్రైనేజీ వంటి అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఇక్కడ చేస్తున్న అన్ని పనులను అత్యంత నాణ్యవంతంగా చేపట్టాలన్నారు. ఈ వారంలో గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉపాధిహామీ పథకాన్ని గ్రామస్తులంతా వినియోగించుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరికీ బ్యాంకు ఖాతా సౌకర్యం కల్పించాలని తెలిపారు. అర్హులైన వారికి పంట రుణాలు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. త్వరలోనే అర్హులైన లబ్దిదారులకు ప్యాకేజీ 1 కింద 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందిస్తామని తెలిపారు. గ్రామస్థుల పంట భూములకు సంబంధించి రెవెన్యూ పట్టాల కోసం ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. మిగిలిన పనులన్ని వెంటనే పూర్తిచేయాలని అన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎటువంటి సమస్యలు లేకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఆర్డీవో రత్నాకల్యాని, డీఆర్డీవో విజయలక్ష్మి, జెడ్పీ సీఈవో గోవింద్, ఇంజనీరింగ్, అటవీ శాఖ అధికారులు, పునరవాసిత గ్రామాల ప్రజలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



అక్షర విజేత

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎర్రజెండా లు ఏకం కావాలి



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**మనువాదానికి ఎర్రజెండా ల ఐక్యతే ఏకైక ప్రత్యామ్నాయంతెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ ప్రారంభ సభ లోయంసిపిఐ (యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మది కాయల అశోక్ ఓంకార్ పిలుపుయంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ ప్రారంభ సభ ఓంకార్ భవన్ బి యన్ హాల్ బాగ్ లింగం పల్లి లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ వస్కుల మట్టయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన యంసిపిఐ (యు) అఖిలభారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ మాట్లాడుతూ నేడు ఎన్నో త్యాగాలు పోరాటాలు చేసి దొరలు, జాగీర్దాల నుంచి, నైజాం ముష్కర రాబందు ల నుంచి విముక్తి సాదించిన గడ్డ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట గడ్డ ఈ గడ్డ కు ప్రపంచంలో నలు దిశల పేరు ప్రఖ్యాతులు రావటానికి ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కారణం అని, అశేష త్యాగాల చరిత్ర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర అని నాడు బాషా వివక్ష కు వ్యతిరేకంగా, దొరలు, జాగీరు దారులు సాగించే వెట్టిచాకిరి, లేవి గల్లాలకు వ్యతిరేకంగా, మహిళలపై సాగుతున్న అత్యాచారానికి వ్యతిరేకంగా, భూమి భుక్తి విముక్తి కోసం సాగిన మహత్తర పోరాటం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అని ఈ పోరాటం పై భూస్వామ్య పెత్తందారీ వ్యవస్థ ఎంత నిర్బంధం సాగించారో వీరికి అండ దండలు గా ఉన్న రజాకార్లు, పటేల్ యూనియన్ సైన్యం తో తెలంగాణ సాయుధ పోరాటం పై విచక్షణ రహితంగా సాగించిన నరమేధం లో 4000 మంది తెలంగాణ బిడ్డలు నాడు వీరమరణం చెందారని, పలితంగా మూడు వేల గ్రామాల్లో గ్రామ రాజ్యాలను ఏర్పాటు చేసి, పది లక్షల ఎకరాల భూములు పంచిన చరిత్ర ఈ సాయుధ తెలంగాణ పోరాట చరిత్ర ది అని ఈ పోరాటం లో నాడు బీంరెడ్డి నరసింహారెడ్డి, దేవుల పల్లి వెంకటేశ్వరరావు, రావి నారాయణరెడ్డి, మద్ది కాయల ఓంకార్, నల్ల నరసింహులు,దర్మ బిక్షం, ముగ్దుం మైనోద్దీన్, మద్ది కాయల లక్ష్మిక్క , మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి, రామచంద్ర రెడ్డి, ఇలా ఎందరో యోధులు కలిసి సాగించిన ఈ పోరాట స్ఫూర్తితో నేడు చీలిన ఎర్రజెండా కమ్యూనిస్టు పార్టీ లు అన్ని కూడా వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో నేడు ఏకం కావడమే మనువాదానికి నిజమైన ప్రత్యామ్నాయం అని అన్నారు.

కమ్యూనిస్టు పార్టీ లు చీలిక వలన తెలంగాణ సాయుధ పోరాటానికి సంబంధం లేని బిజెపి వారు,ఈ మహత్తర తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ, ముస్లీం కొట్లాట గా చిత్రీకరణ చేస్తున్న తీరు కమ్యూనిస్టు ఉద్యమం చీలిక యే కారణం అని వీళ్ళకి సరైన బుద్ది చెప్పాలంటే ఎర్రజెండా లు అన్ని ఈ సాయుధ పోరాట వార్షికోత్సవ స్ఫూర్తితో ఏకం కావాలి అని పిలుపునిచ్చారు.

ఇంకా ఈ సభలో యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లేపు ఉపేందర్ రెడ్డి,వనం సుధాకర్, వరికుప్పల వెంకన్న,కుంభం సుకన్య, గోనె కుమారస్వామి, పెద్దారపు రమేష్,యన్ రెడ్డి హంసా రెడ్డి, యస్ కే నజీర్,వి తుకారాం నాయక్, రాష్ట్ర కమిటీ సభ్యులు నాగెల్లి కొమురయ్య, గుండె బోయినా చంద్రయ్య, మైదంశెట్టి రమేష్, తుడుం అనిల్ కుమార్, గాదె మల్లేష్,పి.భాగ్యమ్మ, తాండ్ర కళావతి, వస్కుల సైదమ్మ, వంగల రాగసుధా, మాస్ సావిత్రి, జబ్బర్ నాయక్, గడ్డం నాగార్జున, పోతుకంటి కాశీ, పల్లె మురళి తదితరులు పాల్గొన్నారు.

# భూమికోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం , పోరాటం చేసిన వీర వనిత చాకలి

**జన్ను రమేష్**



అక్షర విజేత చెన్నారావుపేటచెన్నారావుపేట మండల కేంద్రంలో నీ జాగృతి విద్యానికేత న్ స్కూల్లో ఎం సి పి ఐ యు పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి నిర్వహించడం జరిగింది అనంతరం ఎం సిపిఐ యూ పార్టీ చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ తత్వానికి పటేల్ పట్వారి పాలనలో ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తూ వెట్టి చాకిరి చేపిస్తున్న క్రమంలో. విసునూరు దొర కౌలు రైతులపై చేస్తున్న అన్యాయాలపై ఎదురు తిరిగిన వీర వనిత చాకలి ఐలమ్మ , దున్నేవాడిదే భూమి అంటూ ప్రజలను వెట్టి చాకిరి విముక్తి నుండి కాపాడిన పోరాట యోధురాలు. చాకలి ఐలమ్మ ఇలాంటి మహనీయులు నీ నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని ఐలమ్మల అన్యాయాలను అక్రమాలను చేసే వారిని ఎదిరించాలని ఐలమ్మల ధైర్యంగా ఎదురిం డీ పోరాడాలని ప్రశ్నించే గొంతుకగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం దేవి , టీచర్స్ శిరీష , గీత. కవిత రాధిక సృజన విద్యార్థులు పాల్గొన్నారు

# నక్షబాట కబ్జా, ఫామ్ ల్యాండ్ పేరుతో ప్రహరీ గోడ నిర్మాణం



**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం నేదునూరు గ్రామంలో నక్షబాటను రైతులు వెళ్లకుండా నక్షబాటను కబ్జా చేస్తున్న వెంచర్ యాజమాన్యాల పై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అని రైతులు గ్రామస్తులు అధికారులను సూటిగా ప్రశ్నిస్తున్న వైనం,వందేండ్ల నుంచి ఉన్న నక్షబాట హద్దులు చెరిపి, రైతులు వెళ్లే రోడ్డు కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కందుకూరు ఆర్డీవోకి, తహసీల్దార్ కి అదేవిధంగా కలెక్టర్ కి నేదునూరు రైతులు వినతిపత్రం అందజేసిన పట్టించుకోని అధికారులు.నేదునూరు రెవెన్యూ సర్వే నెంబర్లు 646, 47,48,51, 52, 655లలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజినీర్స్మెటు, అల్లి ఐడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ పేరు పై 72 ఎకరాల భూమి కొనుగోలు చేశారని గ్రామస్తులు అన్నారు.వందేండ్ల నుంచి నేదునూరు గ్రామం నుండి రైతుల పొలాల కు నక్షబాటతో పాటు, రెండు వైపులా వాగులు ఉన్నాయని వెల్లడించారు. వర్షాకాలంలో వర్షపు నీరు నక్షబాట ఇరువైపులా వాగుల నుంచి కొత్త చెరువులోనికి ప్రవహిస్తుండే తద్వారా రైతుల పొలాల బోరులలో నీరు నిల్వ ఉండి రైతులకు మేలు జరుగుతుందని ఈలాంటి ప్రాధాన్యత అయినటువంటి నక్షబాట ఒక సైడు వాగును మట్టితో పూడ్చివేసి నక్షబాట హద్దులు చెరిపి వేసి, రైతులు తమ పంట పొలాలకు వెళ్లకుండా కబ్జా చేస్తున్నారని గతంలో అధికారులకు వివరించిన పట్టించుకోలేదు. బాట ఎలాగా ఉందో, అదేవిధంగా ఉండాలని కోరారు. అదేవిధంగా ఫామ్ల్యాండ్ పేరుతో సిమెంటుతో ప్రహరీ, కరెంటు స్తంభాలు, ఫామ్ ల్యాండ్లో రోడ్లు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. రైతులు వెళ్లకుండా రోడ్డు కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.



# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



**అక్షర విజేత గజ్వేల్ :**సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి కార్యక్రమాన్ని పాపోల్ల రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ జీవితం తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిదాయకమని,భూమి కోసం భుక్తి కోసం వ్యట్టి చాకిరి విముక్తి కోసం నిజాం గడ్డమీద జరుగుతున్న పోరాట సమయంలో సాకలి ఐలమ్మ చూపినటువంటి చొరవ, తెగింపు తెలంగాణ సమాజానికి ఎంతో స్ఫూర్తినిచ్చిందన్నారు. నిజం నిరంకుశ విధానాలను ఎప్పటికప్పుడు ప్రతిఘటిస్తూ తాను పండించిన పంట తనకే సొంతమని వెలుగెత్తి చాటిన వీరవనిత అని ,ఆమె చేసినటువంటి పోరాటపటిమ తెలంగాణ సమాజానికి ఎప్పుడు స్ఫూర్తిని నింపుతూనే ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో మార్కుక్ రజక సంఘం అధ్యక్షులు కర్రోళ్ల కరుణాకర్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బబ్బురి మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి,లింగ సత్యనారాయణ, కర్రోళ్ల నవీన్,నర్సింలు, మల్లేశం,బాలరాజు,బాబు,చింటు,వంశీ బాబు,యువన్, రజక సంఘం సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మొండి వాగులో పడి మృతి చెందిన వ్యవసాయ కూలి గాయచోడి సురేష్ కుటుంబానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తరపున 5 లక్షల ఆర్థిక సహాయం అందజేసారు. ఈ తక్షణ సహాయానికి సహకరించిన బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యల సునీల్ రెడ్డి, మోర్తాడ్ రెవిన్యూ సిబ్బంది, మోర్తాడ్ మండల్ పరిషత్ అధికారులకు, పోలీస్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, ఆర్థిక సహాయానికి సహకరించిన ప్రతి ఒక్క అధికార ప్రతినిధులకు, మోర్తాడ్ ప్రజల తరుపున గిర్మాజీ గోపి జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

# మల్యాలలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**మల్యాల మండల కేంద్రం లో బ్లాక్ చౌరస్తా వద్ద చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి ని మంగళవారం మల్యాల రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి,ఆమె పోరాట స్ఫూర్తిని గుర్తు చేస్తూ నివాళులు అర్పించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి రాజమల్లయ్య,శైలేష్, కనగర్తి నర్సయ్య,మంద రమేష్,కోరేపు భూమేశ్వర్, జగిత్యాల లక్ష్మినారాయణ,రవి,అంజయ్య,పోచంపల్లి లక్ష్మినారాయణ,కనగర్తి నర్సయ్య,మల్లయ్య,రాజు, పోచంపల్లి శ్రీధర్,రాయకొండ నగేష్,కోరెపు తిరుపతి, కనగర్తి లక్ష్మినారాయణ,వెంకటేష్,వరుణ్ కుమార్, శ్రీకాంత్ లు పాల్గొన్నారు.



అక్షర విజేత

# అధికారంలో ఉన్నా లేకున్నా కార్యకర్తలకు బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటది

క్లస్టర్ ఇంచార్జి మోటూరి రవి



అక్షర విజేత నర్సంపేట గుంటూరు పల్లి గ్రామంలో అకాల మరణం చెందిన "మస్తాన్ బీ" కుటుంబ సభ్యులను ఓదార్చి రూ,5000/- ఆర్థిక సహాయం అందించి,కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించిన బీఆర్ఎస్ గ్రామ కమిటీఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గుగులోతు శ్రీను,బండారి రమేష్,క్లస్టర్ ఇంచార్జి మోటురి రవి,మాజీ ఉప సర్పంచ్ ఎర్రం లింగయ్య,మాజీ ఎంపీటీసీ గద్దం కొమురయ్య,మండల ఉప అధ్యక్షుడు అల్లి రవి,చుండు ప్రశాంత్,కొంగరి సుబ్బారావు,పత్రి కుమారస్వామి,చుండు లక్ష్మయ్య,బిక్కి వెంకటేశ్వర్లు,చుండు నవీన్,పెండ్యాల శ్రీను,కోర్ర వాగ్య,బానోతు స్వామి,బానోతు పంతులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉస్తవ్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన ం

అక్షర విజేత, పెద్ద శంకరంపేట:పెద్ద శంకరంపేట్ మండల



కేంద్రంలోని శ్రీ మార్కండేయ మందిరం వీధుల్లో శ్రీ గణేష్ ఉస్తవ్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఉదయం నుండి నవరాత్రుల్లో ఉత్సవాలలో భాగంగా గణనాథునికి ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. మహిళలు పాల్గొని సామూహిక కుంకుమార్చన వేద బ్రాహ్మణులు చే మంత్రోత్సవాలతో పూజలు జరిపారు .అన్నదాత ఆర్యన్ సంతోష్ కుమార్ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం మాట్లాడుతూ వినాయక చవితి భారతీయులకు అతి ముఖ్యమైన పండుగలో ఇది ఒక పెద్ద పండగ అని అన్నారు. పార్వతి పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరోజునే వినాయక చవితి పండగ జరుపుకుంటారన్నారు. గణనాథుని అనుగ్రహంతో సుభిక్షంగా ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్నారు. తర్వాత తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చందు బట్ల లింగం, నరేష్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సామూహిక కుంకుమార్చనలు.

అక్షర విజేత, పెద్ద శంకరంపేట: పెద్ద శంకరంపేట్. పెద్ద శంకరంపేట పట్టణంలోని తిరుమలాపూర్ లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం మహిళలు సామూహిక కుంకుమార్చనలు వైభవంగా నిర్వహించారు. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణలతో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని పీటలు ఏర్పాటు చేసుకొని పసుపు కుంకుమలతో సామూహిక కుంకుమార్చనలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల మహిళ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాగం అర్చన చకిలం విశాల. మాజీ వైస్ ఎంపీపీ కన్నయ్య గారి లక్ష్మి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, గొప్ప వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి

అక్షర విజేత మహేశ్వరంతెలంగాణ సాయుధ పోరాటంలో అలుపెరగని పోరాటం చేసిన గొప్ప వీర వనిత చాకలి ఐలమ్మ మహేశ్వరం నియోజకవర్గంలోని చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని రజక సంఘం అధ్యక్షుడు గోల్కొండ శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్ధంతి వేడుకల్లో . చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు.అనంతరం వివిధ నాయకులు మాట్లాడుతూ భూమి కొరకు, భుక్తి కొరకు, వెట్టిచాకిరీ విముక్తి కొరకు జరిగిన సాయుధ పోరాటంలో దొరలు, రజాకార్ల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీర వనిత ఐలమ్మ అని కొనియాడారు. కొంగు నడుముకు చుట్టి, కొడవలి చేపట్టి నైజాం సర్కార్‌తో పాటు విస్నూర్ దొరల ఆగడాలను ఎదిరించిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చాకలి ఐలమ్మ వర్ధంతిని, జయంతి వేడుకలను ఘనంగా జరిగాయి గ్రామంలో బి ఆర్ఎస్ సీనియర్ నాయకుడు కర్రల్లో చంద్రయ్య ముదిరాజ్ , మాట్లాడుతూ వచ్చే



సంవత్సరం చాకలి ఐలమ్మ వర్ధంతి వరకు ఆమె విగ్రహాన్ని తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తానని రజక సంఘం నాయకులకు హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కుమార్ .గ్రామ పెద్దలు చంద్రయ్య . ఆనందం . దర్శన్ . నవీన్ . కాశి ఈశ్వర్. మాజీ ఎంపీటీసీ దర్శన్. శ్రావణ్ . గడగూటి జంగయ్య . శ్రీహరి . రమేష్ కడమోని ప్రభాకర్ . దత్తు నాయక్ . రాజేష్ . హాజం . ఆదిల్ . గ్రామ పెద్దలు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# చోరీ జరిగిన 24 గంటల్లోనే దొంగ అరెస్టు.

నిందితురాలు వద్ద నుండి సుమారు 6 లక్షల రూపాయలు విలువైన 9.4 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం.

నల్లగొండ వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి వెల్లడి.

అక్షర విజేత, నల్లగొండ బ్యూరో : చోరీ జరిగిన 24 గంటల్లోనే కేసును ఛేదించి నేరస్తురాలుని నల్లగొండ పోలీసులు చాకచక్యంగా అరెస్టు చేశారు. మంగళవారం నల్లగొండ వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 8 వ తేదీన నల్లగొండ పట్టణంలోని శాంతినగర్ కాలనీ బాలాజీ ఫంక్షన్ హాల్ దగ్గర నివాసం ఉంటున్న మాలాన్ బి అలియాస్ నజ్మా ఉదయం కుటుంబ సమేతంగా ఆమె చెల్లి ఫంక్షన్ కి వెళ్లి తిరిగి ఇంటికి అదే రోజు రాత్రి 8 గంటలకు వచ్చారు. ఇంట్లోకి వెళ్లిన ఆమె ఇంటి బీరువాలో పెట్టిన 9.4 తులాల బంగారం ఆభరణాలు మూడు తులాల చైన్, ఒక జత బంగారు గాజులు, మూడు తులాల బంగారు చెవి బుట్టలు (11.5 గ్రాములు) మరియు ఒక బంగారు ఉంగరం (2.5. గ్రాములు) చోరీకి గురయ్యాయని గుర్తించి వెంటనే నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు లో భాగంగా ఎస్సైలు సందీప్ రెడ్డి, శంకర్ లను రెండు బృందాలుగా విభజించి కేసు దర్యాప్తును వేగవంతం చేశారు. అందులో భాగంగా క్రైమ్ పార్టీ సిబ్బందితో క్షుణ్ణంగా సమీప సీసీ టీవీ కెమెరాల ను పరిశీలించి, ప్రియదర్శిని కాలనీలో ఉంటున్న కొత్త పెళ్లి ధనలక్ష్మి ని నేరస్తులుగా గుర్తించడం జరిగింది. ఈ క్రమంలో పోలీసులు ఉదయం ఆమె కిరాయికి ఉంటున్న ఇంటి వద్ద ఆమెను పట్టుబడి చేసి, ఆమె వద్ద నుండి దొంగిలించిన సొత్తుని స్వాధీనం చేసుకుని, రిమాండ్ చేయడం జరిగింది. కాగా ఈ కేసును 24 గంటల్లో ఛేదించిన నల్లగొండ వన్ టౌన్ ఇన్ స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఎస్సైలు సందీప్, శంకర్, క్రైమ్ సిబ్బంది షకీల్, శ్రీకాంత్ లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

# అధికారులు, సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు.

జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి హెచ్చరిక.

అక్షర విజేత, నల్లగొండ బ్యూరో : గ్రామ పాలన నూటికి నూరు శాతం ప్రభుత్వ పాలసీ ప్రకారం జరగాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ప్రజలు ఇబ్బంది పడరాదని, ఇందుకుగాను గ్రామస్థాయి లోని అన్ని సంస్థలు సక్రమంగా పనిచేయాలని, ఒకవేళ ఈ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహించినా, తప్పు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మంగళవారం అయన కలెక్టర్ కార్యాలయం నుండి మండలాల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులు, జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా గణేష్ నిమజ్జనం జరిగే అన్ని ప్రదేశాలలో కలిసి ఏర్పాట్లు చేయాలని, గ్రామ, మండలాలలో ఎంపీడీవో నోడల్ అధికారిగా, మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ నోడల్ అధికారిగా వ్యవహరించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఎలాంటి ప్రాణనష్టం లేకుండా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని శాఖలు ఎంపీడీవో లకు, మున్సిపల్ కమిషనర్లకు సహకరించాలని, శానిటేషన్, లైటింగ్ ,బ్యారికేడింగ్, తాగునీరు, క్రేన్లు, స్విమ్మర్ల ఏర్పాటు వంటివి తప్పనిసరిగా చేయాలని, ఈ విషయంలో ఆర్డీవోలు, డిఎస్పీలు సంబంధిత అధికారులు, సిబ్బందితో మరోసారి సమావేశం ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. నిమజ్జనం చేసేందుకు ప్రత్యేకించి గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ తరుపున సిబ్బందిని ఏర్పాటు చేయాలని, మండపాల వద్ద శానిటేషన్ సరైన విధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఊరేగింపు బయలుదేరే రూట్ తో పాటు, నిమజ్జనం చేసే చోట పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రంగా ఉంచాలని, ఎలాంటి అవాంచనీయ సంఘటన లేని నిమజ్జనమే ధ్యేయంగా పనిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ఆర్డీవోలు, డిఎస్పీ లు, పోలీసు అధికారులు మరోసారి గణేష్ నిమజ్జనం జరిగే ప్రాంతాలను సందర్శించి అన్ని ఏర్పాట్లను పరిశీలించాలని, తాగునీటి వనరుల వద్ద నిమజ్జనం జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఆయా మండలాల వారిగా మండల ప్రత్యేక అధికారులతో మంగళవారం గ్రామాలలో వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. కాగా ఒక గ్రామంలో



పంచాయతీ కార్యదర్శి లేకపోవడం, ఎంపీఓ లేకపోవడం, పాఠశాలలో టీచర్ల మధ్య సఖ్యత లేకపోవడం, వన మహోత్సవం కింద నాటిన బ్రతికిన మొక్కల శాతం తక్కువగా ఉండటం వంటి అంశాలను ప్రత్యేక అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ శానిటేషన్ విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని, అలాగే గ్రామ స్థాయి సిబ్బంది మొదలుకొని జిల్లా స్థాయి వరకు అధికారులు, సిబ్బంది విధుల సమయంలో కచ్చితంగా విధులలో ఉండాలని, నూటికి నూరు శాతం మొక్కలు బతకాలని, ఈ విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించినా వచ్చేవారం నుండి సస్పెన్షన్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. రహదారులకు ఇరువైపులా, అలాగే సంస్థలలో తప్పనిసరిగా మొక్కలు కనబడాలని, లేనట్లయితే ఆడిటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. గ్రామాలలో సెగ్రిగేషన్ షెడ్లు తప్పనిసరిగా ఉపయోగంలో ఉండాలని అన్నారు. వచ్చేవారం పరిస్థితులలో మార్పు రాకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని, ఇందుకుగాను ఎంపీడీవో, ఎంపీవో, ఏపీవో, ఏపీఎం లు మరోసారి సమావేశం ఏర్పాటు చేసుకొని గ్రామ పరిపాలనలో పూర్తిస్థాయిలో మార్పు వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. అంతే కాకుండా చిట్యాలలో పాఠశాల ఉపాధ్యాయుల మధ్య సమన్వయం లేకపోవడంతో సంబంధిత హెడ్మాస్టర్ కు మెమో జారీ చేయాలని ఆదేశించారు. చందంపేట మండలం పోలేపల్లి లో పంచాయతీ సెక్రటరీ అందుబాటులో లేకపోవడంతో సస్పెండ్ చేయాలని ఆదేశించారు. అలాగే ఎంపీడీవోలు, ఎంపీవోలు పర్యవేక్షణ సరిగా లేకపోవడంపై ఎంపిడిఓ కు మెమో జారీ చేయాలని ఆదేశించారు. గుర్రంపోడు ఎంపీడీవో కంపోస్ట్ నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు గాను ఎంపీడీవో కు మెమో జారీ చేయాలని జెడ్పీ సీఈఓ ను ఆదేశించారు. అవెన్యూ ప్లాంటేషన్ సరిగా లేకపోవడం, ఇన్స్టిట్యూషనల్ ప్లాంటేషన్ సైతం సరిగా లేనందుకు గాను వేములపల్లి ఎంపీడీవో కు ,ఎంపీ ఓ కు మెమోలు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ. పూర్ణ చంద్ర, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# పాత పెన్షన్ అమలు హామీని నెరవేర్చాలి:

**తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్**




**అక్షర విజేత,పెద్ద శంకరం పేట్ :**పెద్ద శంకరం పేట్ లో తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చిన సిపిఎస్ విధానం రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తానన్న హామీ నిలబెట్టుకోవాలని, జీవో 317 ద్వారా అన్యాయం గురైన బాధితులకు వెంటనే న్యాయం చేయాలని, కేజీబీవీ ఉద్యోగులకు మినిమం పే స్కేల్ అమలు చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద జీతాలు ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న డి ఏ లను, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని,2017 టిఆర్టి ఉపాధ్యాయులకు గత పిఆర్సి లో జరిగిన నష్టాన్ని కొత్త పిఆర్సిలో పూరించాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర బాద్యులు సునార్ రమేష్,అల్లదుర్గ్, పెద్ద శంకరం పేట్ మండలల అధ్యక్షులు గురు చరణ్, రవి,దేవా నందు సంతోష్,సాయిలు,విఠల్,జగదీశ్,అనిత, ప్రవీణ్ కుమార్, ఆశ రాణి తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల ఓ ఎస్ డి కి ఆత్మీయ సన్మానం"ఓ గంగాధర నీ శకం... అమోఘం"







**అక్షరవిజేత,అదిలాబాద్ టౌన్:**ఆదిలాబాద్ కేంద్రంలోని గిరిజన గురుకుల కళాశాలలో ఎంతో ఉన్నతమైనటువంటి సేవల్ని అదిలాబాద్ జిల్లాకు అందించి గురుకుల హెడ్ ఆఫీస్ నందు ఓఎస్ డి గా పదోన్నతి పొందిన అభినవ గంగాధరుడు గిరిజన గురుకుల వి. గంగాధర్.. (రీజినల్ కోఆర్డినేటర్ ) మర్యాద పూర్వకంగా ప్రిన్సిపల్ అనిల్ కండే, స్టార్ 50 కోఆర్డినేటర్ మారుతి శర్మ, ఆధ్వర్యంలో మరియు గురుకుల బోధన , బోధ నేతర సిబ్బంది వారిని సవినయంగా ఎంతో అభిమానులతో సన్మానించడం జరిగింది. ఆయన కు వృత్తి పట్ల ఉన్న అంకిత భావం క్రమశిక్షణ ఈ రెండు లక్షణాలే.. ఆయనికి ప్రత్యేక గుర్తింపు ను తెచ్చాయి. విద్యార్థుల మనసుల్లోనే కాదు ఉపాధ్యాయుల సహోద్యోగులకు కూడా ఆయన ఆదర్శం అని చెప్పడం లో అతిషయోక్తి లేదు. ఇంతటి ఘనమైనటువంటి అభినందన సభకు విచ్చేసిన జిల్లా గురుకుల బంధువులు కి ఇదే మా ఆత్మీయ ఆశీస్సులు, నా యొక్క సపోర్టు సంస్థ యొక్క సపోర్టు ఎల్లప్పుడూ మీకు కలిగి ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు అని ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో వివిధ లెజెండరీ ప్రిన్సిపాల్ లు వివిధ కళాశాల నుంచి పాఠశాల నుంచి వచ్చిన ఉపాధ్యాయ ఉద్యోగ వాహిని నీ.. అభిలాషిస్తూ ఎల్లప్పుడూ మీకు కృతజ్ఞుణ్ణి అయి ఉంటాను. ఇట్టి కార్యక్రమంలో ఇంచార్జి ఆర్ సి ఓ అనిల్ కండే, ప్రిన్సిపాల్ గోవర్ధన్ స్టార్ ఫిఫ్టీ కోఆర్డినేటర్ మారుతి శర్మ, లెజెండరీ ప్రిన్సిపాల్ లు లక్ష్మీ కాంతారావు, నరసింగరావు, ఇమా మొద్దీన్, మూర్తుజాఖాన్ ,హరి రామ్, రోజా రాణి, శ్రీ ప్రియ, రాజేంద్రప్రసాద్, ఫణిందర్ గౌడ్ సురేష్, వెంకటేష్ ,సతీష్, జాహిద్, మురళి, బోధ నేతర సిబ్బంది, సత్యనారాయణ, రాజు, జమున ,సురేఖ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హైటెక్ వ్యభిచార ముఠా గుట్టు రట్టు- ఇద్దరు అరెస్ట్.

**అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్** నమ్మదగిన సమాచారం మేరకు శివసాయి కాలనీ, గోపాలపురం హనుమకొండలో ఒక ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న మహిళను విటుడును టాస్క్ ఫోర్స్, కేయుసీ పోలీసులు సంయుక్తంగా రైడ్ నిర్వహించి అరెస్టు చేశారు. వివరాల లోకి వెళ్ళగా హనుమకొండ జిల్లా శివ సాయి కాలనీ, గోపాలపురం చెందిన ఒక మహిళ ఇల్లు కిరాయికి తీసుకొని ఇతర రాష్ట్రాల నుండి మహిళలను రప్పిచ్చి గత సంవత్సరం నుండి అత్యంత రహస్యంగా ఎవరికి అనుమానం రాకుండా సులభంగా డబ్బులు సంపాదిచలని వ్యభిచారం చేయిస్తుంది. ఈ క్రమంలో మంగళవారం రోజున కందికొండ గ్రామం, మహబూబాబాద్ జిల్లాకి చెందిన చెందిన విటుడు1.వంగనూరి పవన్ పర్శరాములు వయస్సు 26 %ఎతీం% కులం మాదిగ వృత్తి ప్రైవేట్ ఉద్యోగి అనే అతను మహిళతో ఒప్పందము కుదిర్చి వ్యభిచారం చేస్తుండగా టాస్క్ ఫోర్స్ కేయూసి పోలీసులు రైడ్ చేసి బాధిత మహిళను కాపాడి,నిర్వాహకురాలు అయిన . తిమ్మాపురం లలిత భర్తపేరు లింగమూర్తి వయస్సు 40 సం.లు కులం వడ్రంగి వృత్తి షోడశపల్లి గ్రామం వేలేరు హనమకొండ ను తదుపరి విచారణ నిమిత్తం కేయుసి పోలీసులకు ఆపగించ ిడమైనదాని ప్రకటనలోతెలిపారు,అనంతరం ఏ.మధుసూదన్, ఎసిపి, టాస్క్ ఫోర్స్ ఆఫ్ పోలీస్, వరంగల్ మాట్లాడుతూ ఎవరైనా ఆర్గనైజ్డ్ గా ఏర్పడి మహిళలతో వ్యభిచారం చేయించినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడునని, ఇదే వృత్తిగా చేసుకొని రూములు తీసుకొని వ్యభిచారం చేస్తూ పదే పదే దొరికిన నిర్వాహకులపై చట్టము అమలు చేయబడునని హెచ్చరి ంచినారు.హైటెక్ వ్యభిచార ముఠా గుట్టు రట్టు చేసినందుకు సార్ల రాజు, ఇన్స్పెక్టర్, భాను ప్రకాష్, ఏసిపి అభినందించారు.

# అలేఖ్య రెసిడెన్సీ లో ఘనంగా గణేష్ ఉత్సవాలు

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : గణేష్ ఉత్సవాలలో భాగంగా మంగళవారం గణేశునికి ప్రత్యేక రోజు కావడం తో అలేఖ్య రెసిడెన్సీ లో మహిళలు మంగళ హారతులు తో ఘనంగా పూజలు నిర్వ హించారు. ప్రతీ సంవత్సరం గణేష్ ఉత్సవాలు 11 రోజులు భక్తీ శ్రద్ధలతో నిర్విస్తున్నారు. గరిక, వివిధ రకాల పుష్పాలు, తమలపు ఆకుల దండలు, రూపాయలతో దండలు చేసి స్వామి వారికి పూజలు చేశారు. ఇట్టి కార్యక్రమములో ప్రతి రోజూ 2 జంటలు పాల్గొంటున్నారు. సత్యనారాయణ సాధన, సురేందర్ రెడ్డి శ్రీలత దంపతులు పూజ లు చేశారు. పూజ కార్యక్రమములో హారతులు, రంగు రంగుల ముగ్గులు ప్రత్యేక ఆకర్షణ,మహిళా సభ్యులు శ్రీవల్లి,రత్న,సరిత, సమతా,అరుణ ,స్వప్న,గంగమని,శ్వేత,శైలజ, పుష్ప, సరలదేవి,ఉదయ,సంధ్య, సుమతి, సవిత, దామజ, పుష్ప కమిటీ సభ్యులు, సుదర్శన్ రెడ్డి, దిలీప్ రెడ్డి, రామక్రిష్ణ రెడ్డి, సాయిరెడ్డి, ప్రసాదరావు, సందీప్ రెడ్డి రమణారెడ్డి,ప్రవీణ్ గౌడ్, చంద్రకాంత్ రెడ్డి రూపేష్, కృష్ణారెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధ ఆశ్రమానికి ఇందూర్ కళాశాల విద్యార్థుల విరాళం




**అక్షర విజేత సిద్దిపేట**సిద్దిపేట ఇందూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ ఇన్స్టిట్యూట్ కాలేజ్ లోని ఎంబీఏ 23to25 బ్యాచ్ స్టూడెంట్స్ శ్రీ నిలయం వృద్ధ ఆశ్రమానికి ఆహారం పండ్లు బిస్కెట్లు పుస్తకాలు ఇండోర్ గేమ్స్ వస్తువులు డొనేషన్ చేయడానికి విద్యార్థులు ముందుకు రావడం జరిగింది విద్యార్థులు కూడా ఇకముందు ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేయాలని ఆకాంక్షించారు

# ఆత్మహత్య ల పై అవగాహన కార్యక్రమం




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రపంచ ఆత్మహత్యల దినోత్సవం పురస్కరించుకొని నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్య కళాశాలలో ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైకియాట్రి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజేందర్ నూరివీడు, డాక్టర్ రవితేజ జిల్లా సైకియాట్రిస్ట్ ఆత్మహత్య సంకేతాలను ఎలా గుర్తించాలి? నివారణ, అందుబాటులో ఉన్న చికిత్సలపై సవివరంగా వివరించారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శివప్రసాద్ మాట్లాడుతూ మన యువతను చంపే అతిపెద్ద హంతకులలో ఆత్మహత్య ఒకటని పేర్కొన్నారు. ఈ కలంకాన్ని తగ్గించడంలో దాని గురించి చర్చించడం ముఖ్యమని అన్నారు. నార్కోటిక్స్ బ్యూరో డిఎస్పి సోమనాథం మాట్లాడుతూ ఆత్మహత్యల్లో డ్రగ్స్ పాత్ర గురించి విద్యార్థులకు మాదకద్రవ్యాల దుర్వినియోగానికి సంబంధించిన న్యాయపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య విద్యార్థులు నర్సింగ్ విద్యార్థులు, అధ్యాపకులు అందరూ ఉత్సాహంగా పాల్గొని అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**అక్షర విజేత గజ్వేల్ :**సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి కార్యక్రమాన్ని పాపోళ్ల రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ జీవితం తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిదాయకమని,భూమి కోసం భుక్తి కోసం వ్యట్టి చాకిరి విముక్తి కోసం నిజాం గడ్డమీద జరుగుతున్న పోరాట సమయంలో సాకలి ఐలమ్మ చూపినటువంటి చొరవ, తెగింపు తెలంగాణ సమాజానికి ఎంతో స్ఫూర్తినిచ్చిందన్నారు.నిజం నిరంకుశ విధానాలను ఎప్పటికప్పుడు ప్రతిఘటిస్తూ తాను పండించిన పంట తనకే సొంతమని వెలుగత్తి చాటిన వీరవనిత అని ,ఆమె చేసినటువంటి పోరాటపటిమ తెలంగాణ సమాజానికి ఎప్పుడు స్ఫూర్తిని నింపుతూనే ఉంటుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో మార్కుక్ రజక సంఘం అధ్యక్షులు కర్రోళ్ల కరుణాకర్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బబ్బురి మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి,లింగ సత్యనారాయణ, కర్రోళ్ల నవీన్,నర్సింలు, మల్లేశం,బాలరాజు,బాబు,చింటు,వంశీ బాబు,యువన్, రజక సంఘం సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివి.

మడేలేయ దేవాలయ కమిటీ చైర్మన్ భూతరాజు దశరథ.

అక్షర విజేత, చండూరు : తెలంగాణ సాయుధ పోరాట



యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివని మడేలేయ దేవాలయ కమిటీ చైర్మన్ భూతరాజు దశరథ అన్నారు. మంగళవారం ఆమె 39 వ వర్ధంతి సందర్భంగా చండూరు చాకలి ఐలమ్మ సంఘం ఆధ్వర్యంలో చండూరు మున్సిపల్ పట్టణం లోని స్థానిక సాయి దుర్గ కాంప్లెక్స్ లో చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన తెగువ తరతరాలకు స్ఫూర్తి దాయకమని కొనియాడారు. ఆ రోజుల్లోనే దొరల పెత్తనాన్ని ధిక్కరించిన బహుజన ధీర వనితగా ఐలమ్మ అనేక ప్రజా పోరాటాలకు స్ఫూర్తినిచ్చారని గుర్తుచేశారు. చాకలి ఐలమ్మ ఆదర్శాలను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో భూతరాజు దేవయ్య, సంగెపు మల్లేష్, భూతరాజు వెంకన్న, అయితరాజు మల్లేష్, శంకర్, భూతరాజు సత్తయ్య, నాగిళ్ల బిక్షం, సంగెపు వెంకటేష్, భూతరాజు నరేష్, భూతరాజు అంజయ్య పాల్గొన్నారు.

## ఎంపీ డీకే అరుణని కలిసిన పీసరి కృష్ణారెడ్డి



అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :- బీజేపీ జిల్లా ఇంచార్జి బీజేపీ అధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బీజేపీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి కమ్యూనిటీ హాల్లో సభ్యత్వం కార్యక్రమ ప్రారంభోత్సవనికి ముఖ్య అతిధిగా విచ్చేసిన బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ని మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ జిల్లా కోశాధికారి పీసరి కృష్ణారెడ్డి, డీ ప్రభాకర్ రెడ్డి, గోనె మల్లారెడ్డి, కొమ్ము ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## అస్తవ్యస్తంగా రోడ్లు



అక్షర విజేత నందిపేట్ : మండలంలో గల కాలనీ రోడ్లు నరకపాయంగా మారింది. నందిపేట్ మండలంలో గల రాజ్ నగర్ దుబ్బాలొని రోడ్డు పరిస్థితి ఇది రావడానికి పోవడానికి చాలా ఇబందులు పడుతున్న పట్టించుకునే నాథుడే లేడు అని ప్రజలు వాపోతున్నారు. ఇంతకు ముందు వున్నా ప్రజా ప్రతినిధులు దృష్టికి ఎన్నో సార్లు తీసుకెళ్లిన పట్టించుకునే నాథుడే లేడు అని చెప్పారు. వర్షాల కారణంగా స్కూల్ వెళ్లే పిల్లలకు ఎంతో ఇబ్బందిగా వుంది, రోగాల బారిన కూడా పడుతున్నారు. ఇంకా ఇదే రోడ్డులో స్మశాన వాటికను కూడ ఎక్కడికైనా దూరంగా మారుస్తే బాగుంటుందని, దహనం చేసేటపుడు వాటి దుర్వసన వాళ్ళ చాలా మంది ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# తొర్రూర్ మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్ ఎక్కడ.....?

గతంలో అచ్చు తండాకు పట్టణ వ్యర్ధాల తరలింపు అడ్డుపడిన తండావాసులు......

గత ఎనిమిది నెలల నుండి అచ్యుతండ ప్రక్కన ఉన్న డంపింగ్ యార్డ్ కు రాని పట్టణ వ్యర్ధాలు

ఇష్ట రాజ్యాంగ వివరిస్తున్న తొర్రూర్ మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్

గత అడిషనల్ కలెక్టర్ చే తొలగించబడిన వ్యక్తి యధావిధిగా విధులు నిర్వహిస్తున్న వైనం...

అచ్చు తండకు వస్తున్న పట్టణ వ్యర్ధాలను అడ్డుకున్న తండావాసులు

అచ్చు తండా వాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్న పోలీస్ అధికారులు మున్సిపల్ అధికారులు

గతంలో కలెక్టర్, ఆర్డీవో మున్సిపల్ అధికారులకు వినతీలు అందించిన అచ్చు తండా ప్రజలు



అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధిడంపింగ్ యార్డ్ కు వెళ్లే చెత్త బండ్లను అడ్డుకున్న తండావాసులు రోజు వారిగా పరిశు ద్ధ కార్మికులు చెత్తను ట్రాక్టర్ లోడ్ చేసుకొని ఎక్కడ పోయాలో తెలియక చెత్త నింపిపెట్టి ట్రాక్టర్లను గుట్టు చప్పుడు కాకుండా పశు వుల సంతల పక్కన పశు సంవర్ధక దవఖాన ఆవరణలో పెట్టిన మున్సిపాలిటీ అధికారులు. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా తోరూరు మున్సిపాలిటీలో 25 వేల జనాభా గల తొర్రూర్ పట్టణం మున్సిపాలిటీగా మారి సుమారుగా 8 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి పనులు కూడా జరగకపోవడం శోషనీయం తొర్రూరు మున్సిపాలిటీ అయినప్పటినుండి దినదిన అభివృద్ధి చెందడంలో, అనుకూలమైన వసతులు కూడా నోచుకోని తొర్రూరు పట్టణంలో రోజువారి చెత్త వేయడానికి డంపింగ్ యార్డ్ హచ్చుతండ సమీపంలో కొన్ని సంవత్సరాలుగా వాడుకుంటున్నారు కానీ తండావాసులు డంపింగ్ యార్డ్ నుండి అనేకమైన కళేబరాల వాసన చెత్త కాలబెట్టిన పొగ దుర్వాసన కాలుష్యం తండావాసులను అనారోగ్య సమస్యలతో ఇబ్బందులకు గురిచేస్తుంది అని డంపింగ్ చేయ వేయకుండా పండ్లను ఆపి రోడ్డు బైఠాయించి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాకు న్యాయం చేయాలని పత్రికాముఖంగా తెలియపరిచిన తండావాసులు అనేక పత్రికలలో టీవీ ఛానల్ లో ప్రచురితం కావడంతో హడావిడిగా మున్సిపల్ అధికారులు సర్వసభ్య



సమావేశం అని ఏర్పాటు చేసి అచ్చుతండలో ఉన్నటువంటి డంపింగ్ యార్డ్ కు హై లెవెల్ కాంపౌండ్ వాళ్ళు నిర్మాణం కోసం 20 లక్షల రూపాయలు సాంక్షన్ అయినాయని అందరిని నమ్మించి అప్పటికప్పుడు నోరు మూయించారని ఆ తర్వాత ఇప్పటివరకు కూడా ఎలాంటి నిర్మాణ పనులు గాని లేకుండా మళ్లీ చెత్తను తీసుకురావడం ఏంటని ప్రశ్నించిన తండావాసులు. మున్సిపాలిటీ అధికారులకు మరియు కలెక్టర్కు సంబంధిత అధికారులు అందరికీ మొరపెట్టుకున్నా కూడా పట్టించుకోవడంలేదని వారు మున్సిపాలిటీలో పనిచేసే శానిటైజర్ ఇన్స్పెక్టర్ దేవేందర్ తో అనేకసార్లు మీరు చెత్తని పోయనీయకపోతే మీ ఇల్లు లేకుండా చేస్తాను అని బెదిరించడం కూడా జరిగిందని ఈ విషయమై అనేక సందర్భాలలో రోడ్డు బైఠాయించి చెత్తను తీసుకురావద్దని ఆపడం జరిగిందని వాపోయారు. ఆపిన తర్వాత 8 నెల వరకు డంపింగ్ యార్డ్ కు చెత్తను తీసుకు రాలేదని తెలిపారు పలుమార్లు సంబంధిత అధికారులకు గాని జిల్లా అధికారులకు గాని మొరపెట్టుకున్నా కూడా పట్టించుకోని అధికారులు ఈరోజు మళ్లీ 8 నెలల తర్వాత చెత్త తీసుకువచ్చిన మున్సిపల్ అధికారులు. వచ్చిన వాహనాలను నిలిపివేసిన తండావాసులను మున్సిపాలిటీ అధికారులు పోలీసు అధికారులచే బెదిరించడం చాలా విడ్డూరంగా ఉందని విలేకరులతో చెపుతున్నారు. ఈ విషయమై జిల్లా అధికారులు కలెక్టర్ చొరవ తీసుకొని మాకు తగు న్యాయం జరిపించగలరని పత్రికాముఖంగా తెలియజేసుకోవడం జరుగుతుంది.

శానిటైజర్ ఇన్స్పెక్టర్ దేవేందర్ ఆగడాలకు అడ్డులేదు తండావాసులు

మున్సిపాలిటీ ఆఫీసులో పనిచేసే దేవేందర్ సారు మా దగ్గరికి వచ్చి మీరు ఎలా చెత్తను మీ సంగతి చూస్తా ఇక్కడ మీ ఇల్లు లేకుండా చేస్తా మీరు ఎవరితో చెప్పుకుంటారో చెప్పుకోండి మీరు తమాషాలు చేస్తున్నారు అని పలుమార్లు తండావాసులను బెదిరించడం జరిగిందని తండావాసులు వాపోయారు ఇలాంటివారు మున్సిపాలిటీలో ఉండడం మాలాంటి వారికి శాపంగా మారుతుందని వాపోయారు గిరిజనులని చూసి మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్న శానిటైజర్ ఇన్స్పెక్టర్ దేవేందర్ ను వెంటనే విధుల నుండి తొలగించి ఇలాంటి సంఘటనలు కాకుండా చూడాలని పై అధికారులను పత్రికా ముఖంగా వేడుకుంటున్నారు. ఎలాగైనా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని తోరూర్ మండలం అయిన హచ్చుతండా గ్రామాన్ని అనారోగ్యాల పాలు కాకుండా కాపాడాలని వేడుకుంటున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తండావాసులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నైపుణ్యతకే పోటీలు

-బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ విద్యార్థుల నైపుణ్యతకే పోటీలేననీ మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం అంతర్ పాఠశాలల క్రీడా పోటీలు బాల్కొండలో ప్రారంభించారు. ఈ పోటీలలో బాల్కొండ మండలంలోని 32 పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. బాల్కొండలో విద్యను అభ్యసించి స్వయంకృషితో ఎదిగిన పారిశ్రామిక వేత్త ఏనుగు దయానంద్ రెడ్డి ఆర్థిక సహాయంతో ఈ పోటీలు నిర్వహించడం విశేషమని అలాగే నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో కోట్లాది రూపాయలతో క్రీడా పరికరాలతో పాటు ప్రతి పాఠశాలకు సైన్స్ పరికరాలు అందజేసిన దయానంద్ రెడ్డి సేవలను అభినందించారు. క్రీడా పోటీల ఆర్గనైజింగ్ కార్యదర్శి రాజ్ కుమార్ పోటీలు గురువారం రోజు వరకు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

అల్ల కొండ చరిత్ర చాలా గొప్పది...

అల్లకొండ ఊరు ఉద్భవం - అయిదు ఆలయాల ప్రసిద్ధి అనే పుస్తకాన్ని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి క్రీడా పోటీల సందర్భంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సృష్టిలో కవులు రచయితలు ఉన్నంత కాలం కవులు కళాకారులు రచించిన చరిత్రలే భావితరాలకు గుర్తుండిపోయే విధంగా నిలిచిపోతాయని, అల్లకొండ చరిత్ర భావి తరాలకు ఉపయోగపడే విజ్ఞానమని వివరించారు. ఒకనాటి అల్ల కొండ నేటి బాల్కొండ చరిత్రను పుస్తక రూపంలో రచించి



నందుకు నా చిన్నప్పటి స్నేహితుడైన పుస్తక రచయిత నర్సింగ్ రావును ప్రముఖ పారిశ్రామిక వేత్త ఏనుగు దయానంద్ రెడ్డి అభినందించారు. పూర్వం అల్లకొండలో నిర్మించిన ఇంజనీరింగ్ విధానం గొప్పదని ఖిల్లా లోపల, బయట నిర్మాణాలన్ని "డ%శీ%గు సున్నంతో" నిర్మితమైనవే. పూర్వ కాలంలో ఇళ్ళల్లో కోడి గుడ్లు "అట్టేసర" "ఏసర" గంజి "గానుగల్లో " పోసి కోడి గుడ్లు వేసి దున్నపోతుతో లేదా ఎద్దులతో కట్టి తిప్పేవారనీ ఆ డంగు సున్నతో ఖిల్లాలో నిర్మితమై ఉన్నాయని అన్నారు. అప్పట్లోనే ఇప్పుడు ఉన్న సిమెంటు అనే కంటే 100 రేట్లు బలిష్టమై%శీ%ధని ఆనాటి కట్టడాలు ఇప్పటికీ మనకు కనిపిస్తూనే ఉన్నాయనీ దయానంద్ రెడ్డి వివరించారు.